www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శుక్రవారం

# వెలుతురు

రంగారెడ్డి। 19, ఏప్రిల్ 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 5 సంచిక: 330, పేజీలు: 12, వెల: రూ.5/-

## ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి

- ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దు
- ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలి
- ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్18 (వెలుతురు): దేశ వ్యాప్తంగా తొలి దశ ఎన్నికల పోలింగ్ ప్రారంభం అవుతున్న వేళ దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలని, దీనిలో ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దని సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. మిగతా..2లో





## ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ల దాఖలు

- బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి లెక్కలు చూపాలి
- తాజాగా రెండు ఫోటోలను ఫారమ్‌కు జతచేయాలి
- ఎన్నికల అధికారి వికాస్ రాజు కీలక సూచనలు

హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు): లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఆన్‌లైన్‌లో కూడా అందించొచ్చని సీఈసీ వికాస్ రాజ్ చెప్పారు . నామినేషన్ పత్రాల్లో తప్పనిసరిగా తాజా ఫోటోలు పెట్టాలని తెలిపారు. లేదంటే నామినేషన్ పత్రాలను తిరస్కరిస్తామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్‌లు జాగ్రత్తగా నింపాలని తెలిపారు. ఫా-ఏ, ఫాం-బీపై ఒరిజినల్ సంతకాలు ఉండాలని చెప్పారు. మిగతా..2లో



## రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

# రాసిపెట్టుకోండి..

- జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయం
- కేరళలో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి



వాయనాడ్,ఏప్రిల్18(వెలుతురు): రాసిపెట్టుకోండి.. జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేరళలోని వాయనాడ్ లో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేరళ ప్రజలు కష్టపడే మనస్తత్వం కలిగిన వారు..తెలివైన వారన్నారు. కేరళ ప్రజల శ్రమ వల్ల దుబాయ్ లాంటి దేశాలు అభివృద్ధి చెందాయి.. కానీ కేరళ అభివృద్ధి కాలేదన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబ సభ్యులు అవినీతిలో మిగతా..2లో

## నేటి నుండి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

- నేడు మహబూబ్ నగర్‌లో పర్యటన

హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు): నేడు మహబూబ్ నగర్‌లో అభ్యర్థి వంశీ నామినేషన్ ర్యాలీ పాల్గొని, కార్నర్ మీటింగ్‌లో మాట్లాడనున్నారు. సాయంత్రం మహబూబా బాద్‌లో సభకి సీఎం బయలుదేరనున్నారు. ఇక నేటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఉదయం మహబూబ్ నగర్ లో పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రేపు సాయంత్రం మహబూబాబాద్‌లో మిగతా..2లో

## కార్పోరేట్ల కొమ్ముకాస్తున్న మోడీ

- ఆదానీ అత్యంత పేదవాడు అంటూ సెటైర్లు
- కేరళ పాలక్కాడ్‌లో రాహుల్ ప్రచారం

తిరువనంతపురం,ఏప్రిల్18(వెలుతురు): ప్రధాని మోడీ కార్పోరేట్ల కొమ్ము కాస్తున్నారని మరోమారు రాహుల్ మండిపడ్డారు. దేశంలో అత్యంత పేదవాడు ఆదానీ అంటూ ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ దిగ్గజ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ తరుణంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కేరళలోని పాలక్కాడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ గురువారం కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. 'రెండు భారతదేశాలు' ఉన్నాయన్నారు. ఒకటి బిలియనీర్లకు మాత్రమే సంబంధించింది. ఇక్కడ వారు కలలను నెరవేర్చుకోగలరు. మరొకదానిలో పెద్ద సంఖ్యలో ప్రజలు నివసిస్తున్నారు అని అన్నారు. మన దేశంలో 70 కోట్ల కంటే ఎక్కువ సంపద ఉన్నవారు 22 శాతం మంది మాత్రమే ఉన్నారు. అలాగే రోజుకు రూ.100 కంటే తక్కువ సంపాదించే వారు 70 కోట్ల మంది ఉన్నట్లు రాహుల్ గాంధీ చెప్పారు. తన ప్రసంగంలో పేద, మధ్యతరగతి ప్రజలు చెల్లించే పన్నులను గురించి వ్యాఖ్యానించారు. భారతదేశంలో అత్యంత పేద వ్యక్తి గౌతమ్ అదానీ అని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 మంది




భారతీయుల 16 లక్షల కోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. భారతదేశంలో అస్థిరతను సృష్టించడం, ఒక భారతీయుడు మరొక భారతీయుడితో పోరాడేలా చేయడమే బీజేపీ ఆలోచన అని అన్నారు. చివరికి, వారు చేసేదల్లా ప్రధాన మంత్రికి సన్నిహితంగా ఉన్న కొంతమందికి భారతదేశ సంపదను ఇవ్వడమే అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ తన కంచుకోట అయిన కేరళలోని వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. తన నామినేషన్ దాఖలు చేసిన తర్వాత, వయనాడ్ సమస్యలను దేశం, ప్రపంచం దృష్టికి తీసుకురావడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఇక్కడి సమస్యలపై పోరాడతానని.. ప్రజలకు అండగా ఉంటానని ఆయన అన్నారు.



## వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

- ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్

భద్రాచలం,ఏప్రిల్18(వెలుతురు): శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవ వేడుకతో గురువారం భద్రాద్రి దివ్యక్షేత్రం పులకించిపోయింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య సింహాసనాన్ని అధిష్టించిన రామయ్య భక్తకోటికి నేనున్నానంటూ కొండంత అభయమిచ్చాడు. కల్యాణమూర్తులు శోభాయాత్రగా మిథిలా ప్రాంగణానికి చేరుకోగానే, ఆ ప్రాంతమంతా శ్రీరామ నామస్మరణతో మార్మోగిపోయింది. గోదావరి నుంచి తీసుకొచ్చిన పుణ్య జలాలను భక్తులపై చల్లి ఆశీస్సులు అందిం చారు. సీతమ్మతో కలిసి స్వామివారు రాజాధిరాజుగా దర్శనమిచ్చారు. ఖడ్గం చేతబట్టి కిరీటాన్ని ధరించిన రాములవారిని చూసి భక్తజనం మురిసిపోయింది. శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ హాజరయ్యారు. మిగతా..2లో



## బీఆర్ఎస్‌తో టచ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు..!

- అయినా కాంగ్రెస్‌ను పడగొట్టే ఉద్దేశ్యం లేదు
- మేం ఊరుకున్నా..రేపు మోడీ ఊరుకుంటాడా
- మమ్ములనే ఆగంపట్టించే ప్రయత్నం చేశారు
- కక్షతోనే కవితపై లిక్కర్ కేసు పెట్టారు
- లోక్‌సభ ఎన్నికల తరవాత రాజకీయ గందరగోళం
- బిఆర్ఎస్ ఖచ్చితంగా 11 సీట్లు గెలవబోతోంది
- తెలంగాణలో పరిస్థితి మనకే అనుకూలంగా ఉంది
- 22 నుంచి బస్సు యాత్రలు చేపడతాం
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు): తనతో ఇరవై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అసవరం తమకు లేదన్నారు. కానీ మోదీ ఈ ప్రభుత్వాన్ని పడగొట్టకుండా ఉంటారా అని ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం మిగతా..2లో




## పొన్నం ప్రభాకర్‌కు పిచ్చి పట్టినట్లుంది

- వెంటనే ట్రీట్ మెంట్ చేయించండి
- సుప్రీంకోర్టునే అవమానించేలా పొన్నం మాట్లాడతారా?
- ఎలక్టోరల్ బాండ్స్‌కు, బెయిల్ కు సంబంధమేంది?
- పొన్నం వ్యాఖ్యలను న్యాయస్థానం సుమోటోగా తీసుకోవాలి
- పొన్నంను జైలుకు పంపాలి
- బండి సంజయ్ 4 లక్షలకుపైగా బంపర్ మెజారిటీతో గెలవడం ఖాయమైంది
- ఆ భయంతోనే పొన్నం బీజేపీపై మతి తప్పి మాట్లాడుతున్నట్లున్నారు
- బండి సంజయ్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్ తో కుమ్మక్కైన పొన్నం
- కాంగ్రెస్ నుండి డమ్మీ అభ్యర్థిని బరిలోకి దింపుతుండటం అందులో భాగమే
- మంత్రి పొన్నంపై బీజేపీ నేతలు ఎస్.కుమార్, సంగప్ప, గుగ్గిళ్ల ఫైర్


కరీంనగర్ జిల్లా వెలుతురు ఏప్రిల్ 18: లిక్కర్ స్కాం నిందితుడు వ్యాపారవేత్త శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇవ్వగానే బెయిల్ వచ్చిందంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. ఎలక్ట్రోరల్ బాండ్స్‌కు, బెయిల్‌కు సంబంధమేందని ప్రశ్నించింది. పొన్నం వ్యాఖ్యలు న్యాయ స్థానాన్నే అవమానించేలా ఉన్నాయని మండిపడింది. పొన్నం తీరును చూస్తుంటే ఆయనకు పిచ్చి పట్టినట్లుందని అనుమానం వ్యక్తం చేసింది. తక్షణమే ట్రీట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. గౌరవ న్యాయ స్థానం సైతం పొన్నం వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఎవరెన్ని కుట్రలు చేసినా బండి సంజయ్ కుమార్ 4 నుండి 5 లక్షల బంపర్ మెజారిటీతో ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించబోతున్నారని ధీమా వ్యక్తం చేసింది.. మిగతా..2లో

## రహస్యంగా డ్రాగన్ అంతరిక్ష ప్రాజెక్టులు

- గగనతలంలో చైనా మిలటరీ ప్రాజెక్టులు
- అంతరిక్ష కార్యకలాపాలను రహస్యంగా ఉంచుతోన్న చైనా
- చైనా అంతరిక్ష రంగంలో ఎంతో ప్రగతిని సాధించింది
- కానీ డ్రాగన్ ప్రగతిని అంతా ఎంతో రహస్యంగా దాస్తుంది
- నాసా అధిపతి బిల్ నెల్సన్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఏప్రిల్18(వెలుతురు): చైనా అంతరిక్ష కార్యకలాపాలపై నాసా అధిపతి బిల్ నెల్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతకొన్నేళ్లు చైనా తాము చేపడుతున్న అంతరిక్ష కార్యకలాపాలను రహస్యంగా ఉంచుతోందని ఆయన ఆరోపించారు. అక్కడ తమ సైన్యం చేస్తున్న ఆపరేషన్లు బయటకు వెల్లడించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.దశాబ్దాలకాలం నుంచి చైనా అంతరిక్ష రంగంలో ఎంతో ప్రగతిని సాధించిందని నాసా చీఫ్ బిల్ నెల్సన్ తెలిపారు. మిగతా..2లో



## దేవుడి పేరుతో బండి సంజయ్ రాజకీయాలు

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..
- వచ్చే వర్షాకాల పంటలకు 500 రూపాయల బొనస్
- మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు): కరీంనగర్ జిల్లా జిల్లాలోని ఆలుగునూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పార్లమెంట్ సన్నాహక ఎన్నికల సమావేశంలో మిగతా..2లో

## 12 ఎంపి స్థానాలు గెల్చుకుంటున్నాం...

- బిజెపికి రాష్ట్రంలో తిరుగులేదు
- మల్కాజిగిలో ఈటెల భారీ మెజార్టీతో గెలుపు
- సికింద్రాబాద్‌లో నా గెలుపును ఎవరూ ఆపలేరు
- ఈటెల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్18 (వెలుతురు): ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక స్థానాల్లో భాజపా విజయం సాధించబోతోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని చెప్పారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో 12కు పైగా



స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా ఈటల అనేక ఉద్యమాలు చేశారని.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని మిగతా..2లో

# నిప్పుల కొలిమిలా తెలంగాణ

◆ మండుటెండలతో భీతిల్లుతున్న ప్రజలు

ఆదిలాబాద్, ఏప్రిల్18(వెలుతురు): మండుటెండలతో తెలంగాణ జిల్లాలు నిప్పుల కొలిమిగా తయారయ్యాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఏప్రిల్‌లోనే ఎండలు అధికంగా ఉండడంతో వచ్చే నెలలో పరిస్థితిని ఊహించుకుని జనం భీతిల్లుతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు గరిష్ఠం 42 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. దీంతో ప్రధాన రహదారులు, వీధులన్నీ బోసిపోయి కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఉపాధిహామీ, ఇతరత్రా పనులకు వెళ్లే కూలీలు ఎండ వేడిమికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర ఎండలకు తోడు వేడిగాలులు వీస్తుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. రోజురోజుకు అధికమవుతున్న ఉష్ణోగ్రతలతో నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మధ్యాహ్నం 11 గంటల తర్వాత జనం బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఎండతీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. రోడ్లపై చిరువ్యాపారులు సైతం సూర్యుడి ధాటికి బయటకు రావడం లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు జనం శీతలపానీయాలు సేవిస్తున్నారు. దీంతో జ్యూస్‌పాయింట్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ఉానుడి



భగభగలకు జనం ఇంటికే పరిమితమవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిపోయింది. కొందరు పాత వాటిని బయటకు తీసి వాడుతుండగా, లేనివారు షాపులకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. తద్వారా జిల్లాల్లో విద్యుత్ వాడకం పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. ఇక మధ్యాహ్నం పరిస్థితి ఊహికందడం లేదు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నెత్తిమాడు పగిలిపోతుందా అన్నట్లుగా ఎండ తీవ్రత ఉంటోంది. సూర్యుడి ప్రతాపానికి తోడు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు బయట ఎక్కువ సేపు ఉండలేక పోతు న్నారు. నగరంలో మధ్యాహ్నం రోడ్లు బోసిపోతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాలనుకునే జనం గొడుగులు, టోపీలు, స్కార్ఫ్‌ ధరిస్తున్నారు. అయినా పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఎండ తీవ్రత ధాటికి ప్రజలు చల్లటి పానీయాల కోసం పరుగులు తీస్తున్నారు. చెరుకు, నిమ్మకాయ, బత్తాయి, కొబ్బరి బొండాలు, ఇతరత్రా పండ్ల రసాలు అధికంగా సేవిస్తున్నారు. వడగాలులు వీస్తుండడంతో డయేరియా, డీహైడ్రేషన్ లాంటి రోగాల బారిన పడే అవకాశముందని వైద్యులు హెచ్చరి స్తున్నారు. ఎక్కువసేపు ఎండలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉందని అంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగనుంది.

# పొన్నం ప్రభాకర్‌కు పిచ్చి పట్టినట్లుంది

మొదటిపేజీ తరువాయి..

గురువారం రోజున కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో ఎస్.కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, కుమ్మరి శంకర్, మధుకర్, రమణారెడ్డి తదితరులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తౌలుత ఎస్ కుమార్ మాట్లాడుతూ "కాంగ్రెస్ రాష్ట్ర నేతలు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. చివరకు సుప్రీంకోర్టుపై కూడా మాట్లాడే పరిస్థితి వచ్చింది. మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయ వ్యవస్థపై కూడా అభాండాలు మోపుతున్నారు.. తన స్థాయికి మించి బీజేపీ నేతలపై మాట్లాడుతున్నారు. బూతులు మాట్లాడితే, తిడితే పేరొస్తుందనుకుంటే పొరపాటు. బీఆర్ఎస్ నేతలు కూడా గతంలో ఇట్లనే మాట్లాడితే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ నేతలది కూడా బీఆర్ఎస్ యూనివర్శిటీలోనే చదువుకున్నట్లున్నారు.. లిక్కర్ స్కాంలో నిందితుడు శరత్ చంద్రారెడ్డి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇచ్చినందుకు ప్రతిఫలంగానే బెయిల్ వచ్చిందని పొన్నం మాట్లాడటం సిగ్గు చేటు. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధమేంది? పొన్నం వ్యాఖ్యలను న్యాయ వ్యవస్థ సీరియస్‌గా తీసుకోవాలి కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బండి సంజయ్ 4 నుండి 5 లక్షల మెజారిటీతో గెలవబోతున్నారని తేలడంతో పొన్నంకు భయం పట్టుకుంది. కాంగ్రెస్ నుండి అభ్యర్థే కరువయ్యారు. ఈ ఆందోళనతోనే పొన్నం ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నరుదేశంలో ఏ సర్వే చూసినా నరేంద్రమోదీ ప్రభుత్వానికి 400 సీట్లు వస్తాయని తేలడంతో కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నరు."అని వ్యాఖ్యానించారు.

అనంతరం సంగప్ప మాట్లాడుతూ.. "ఎవరైనా మంత్రి అయితే వారి గౌరవం పెరిగేలా వ్యవహరిస్తారు.. కానీ పొన్నం ప్రభాకర్ మాత్రం మంత్రి కాగానే తన స్థాయిని తానే తగ్గించుకునేలా మాట్లాడుతున్నరు. బీజేపీపైన, మోదీపైన, ఎంపీపైన అడ్డగోలుగా మాట్లాడుతున్నరు.. పొన్నం ప్రభాకర్ నీ స్థాయి ఏమిటో కరీంనగర్ ప్రజలను అడిగితే తెలుస్తుంది. కరీంనగర్ లో నీకు రాజకీయ భవిష్యత్తు లేదని తెలిసి.. హుస్నాబాద్ పారిపోయినవ్. నువ్వా ప్రధాని గురించి మాట్లాడేది.

దేశ సేవ కోసం కుటుంబాన్ని పక్కన పెట్టిన మహానేత. ఆయనపై అవినీతి ఆరోపణలు చేస్తావా? ఎలక్ట్రోరల్ బాండ్స్ కాంగ్రెస్ సహా అన్ని పార్టీలకు వచ్చినయ్. రాజకీయాల్లో నల్లధనం ఉండకూడదనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం దేశ చరిత్రలోనే సంచలనమైన ఎలక్ట్రోరల్ బాండ్స్ విధానాన్ని తీసుకొచ్చారు.. నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ విధానం తీసుకొస్తే నల్లధనంపై ఆధారపడ్డ కాంగ్రెస్ అల్లాడిపోయింది. డీజిల్ కు కూడా పైసల్లేవని గగ్గోలు పెడుతోంది సుప్రీంకోర్టు ద్వారా శరత్ చంద్రారెడ్డికి బెయిల్ వచ్చింది.. కానీ పొన్నం వ్యాఖ్యలు సుప్రీంకోర్టునే అవమానించినట్లున్నాయి. వెంటనే గౌరవ సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి. సుమోటోగా తీసుకుని పొన్నంపై చర్యలు తీసుకోవాలి.

జైల్లో వేయాలి. బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత పొన్నం లేదు. నిజాయితీ రాజకీయాలకు, ప్రజాసేవకు నిదర్శనం బండి సంజయ్. మోదీ, బండి సంజయ్ లను విమర్శించ దమంటే ఆకాశంపై ఉమ్మేసినట్లే ఉంటుందని గుర్తుంచుకుని మాట్లాడాలిఎలక్ట్రోరల్ బాండ్స్ ఇస్తే బెయిల్ ఎట్లా వస్తది? మీ ఇంట్లో లాయర్లు ఉన్నరు కదా వెంటనే వెళ్లి తెలుసుకో నాకు తెలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ కు మెంటల్ బ్యాలెన్స్ తప్పినట్లుంది. పిచ్చి పట్టినట్లు వ్యవహరి స్తున్నరు. దయచేసి ట్రీట్ మెంట్ ఇవ్వాలని కోరుతున్నా"అని పేర్కొన్నారు.

గుగ్గిళ్ల రమేశ్ మాట్లాడుతూ "బండి సంజయ్ చేసిన పోరాటాలవల్లే ఈరోజు కేసీఆర్ సర్కార్‌ను ప్రజలు గద్దె దింపారు. గుడ్డిలో మెల్లగా పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చారు.. అంతే తప్ప గత ఐదేళ్లలో ఏనాడూ కాంగ్రెస్ కానీ, పొన్నం కానీ పోరాటాలు చేయలేదు పైగా పొన్నం బీఆర్ఎస్‌తో కుమ్మక్కై చీకటి ఒప్పందాలు చేసుకుని పనిచేస్తున్నారు.. కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కాంగ్రెస్ నుండి డమ్మీ అభ్యర్థిని నిలబెడుతున్నారు.. ఎవరెన్ని కుట్రలు చేసినా బండి సంజయ్ 4 లక్షల బంపర్ మెజారిటీతో గెలవడం తథ్యం"అని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌తో టచ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు..!

మొదటిపేజీ తరువాయి..

ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు 111 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి నేతలు ప్రయత్నించారన్నారు. తాము దొరకబట్టుకున్నామని అందుకే మోదీ కక్ష కట్టారని కేసీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసేందుకు పోలీసుల్ని పంపామని .. అందుకే అమిత్ షా, మోదీ కక్ష కట్టి.. కవితను అరెస్టు చేయించార న్నారు. లిక్కర్ కేసు ఉత్తదేనని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళంలో పడుతుందని జోస్యం చెప్పారు. భవిష్యత్ మనదేనని పార్టీ నేతలకు కేసీఆర్ భరోసా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. బస్సు యాత్రం చేద్దాం.. జనం నుంచి మంచి




స్పందన వస్తోందని కేసీఆర్ తెలిపారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్‌దే.. రాబోయే ఎన్నికల్లో గెలుపు కూడా మనదే అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ తెలిపారు. గట్టిగా పోరాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు. అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే ఇక్కడంతా బీజేపీ కథ నడుస్తోందని ఓ నాయకుడు తనతో వాపోయాడు. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

# 12 ఎంపి స్థానాలు గెల్చుకుంటున్నాం...

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. మల్కాజిగిరిలో ఆయన్ను గెలిపిద్దామన్నారు. ఐకమత్యంతో పనిచేయాలని కార్యకర్తలు, నేతలకు పిలుపునిచ్చారు. నామినేషన్ వేసిన తర్వాత డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్ఠానం సూచించిందని.. కేడర్ అంతా ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా కీలకమని.. అక్కడ పార్టీ అభ్యర్థి వంశ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని.. ఈ విషయంలో తనకు పూర్తి విశ్వాసముందన్నారు. కాంగ్రెస్ ఏం చేసినా తమ గెలుపును ఆపలేదని చెప్పారు. ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీలో భాజపా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈటల తన నివాసం నుంచి పార్టీ ముఖ్యనేతలతో కలిసి ఊరేగింపుగా బయల్దేరారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఈటల రాజేందర్‌తో పాటు మరో నలుగురు నేతలను మాత్రమే లోపలికి అనుమతించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా లోక్‌సభ ఎన్నికల్లో తన గెలుపును ఎవరూ ఆపలేరని కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రజానివేదికలో భాగంగా కార్యకర్తలతో సమావేశం అయ్యారు. లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... తాను పని చేశానని అనిపిస్తేనే ఓటు వేయాలని కోరారు. తనకు ఓటు వేసిన ప్రజలు తలదించుకునే పని ఇంతవరకు చేయలేదన్నారు. తాను ఒక్క రోజు కూడా సమయం వృథా చేయకుండా ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. తన నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఎవరో కూడా తనకు తెలియదన్నారు. తాను పనులు ఇచ్చిన కాంట్రాక్టర్ మొహం కూడా ఇప్పటి వరకు చూడలేదని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేశానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, గత మంత్రులు కూడా తనను అసభ్యంగా ధూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తాను పని చేశానని భావిస్తేనే ఓటేయండి.. పనిచేయలేదు అనుకుంటే ఓటు వేయొద్దన్నారు. తన పార్టీ సహకారం, కార్యకర్తలు, ప్రజల కృషితోనే తాను గెలిచానని అన్నారు. మరోసారి సికింద్రబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. మరోసారి తనను ఆశీర్వదించి సికింద్రాబాద్ ఎంపీగా గెలిపించాలని కిషన్‌రెడ్డి కోరారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం... రాసిపెట్టుకోండి..

మొదటిపేజీ తరువాయి..

మునిగిపోయారన్నారు. బంగారం స్మగ్లింగ్ లో సీఎం విజయన్ కుటుంబ సభ్యుల పాత్ర ఉండటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. సీఎం విజయన్ పై ఈడీ, ఆదాయపన్ను కేసులున్నా.. ఆయనపై మోదీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రధాని మోడీతో కేరళ సీఎం విజయన్ రహస్య ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రాల ప్రయోజనాలు, నిధుల కోసం కేంద్రంతో పోరాటం చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక, జార?ండ్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కేంద్రంతో నిధుల కోసం పోరాడుతున్నాయన్నారు. కేరళ సీఎం విజయన్ మాత్రం కేంద్రంతో ఎలాంటి పోరాటం చేయడం లేదన్నారు. పైకి సీపీఎం ముఖ్యమంత్రిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కనిపిస్తున్న విజయన్ ౧౦౦% కమ్యూనిస్టు కాదు.. కమ్యూనలిస్టు అన్నారు. మతతత్వ బీజేపీతో కలిసి విజయన్ పని చేస్తున్నాడని తెలిపారు. వాయనాడ్ లో బీజేపీ అభ్యర్థి సురేంద్రన్ కి కేరళ ముఖ్యమంత్రి విజయన్ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సొంత పార్టీ సీపీఎంతో పాటు కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని అన్నారు. ఈడీ, ఆదాయపన్ను కేసులున్ననని రోజులు సీపీఎం పార్టీ కోసం విజయన్ పనిచేయరన్నారు. మణిపూర్ లో వందలాది మంది క్రిస్టియన్లు బీజేపీ గుండాల చేతిలో చనిపోయారని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్ షా మణిపూర్ లో పర్యటించలేదు.. కాని రాహుల్ గాంధీ అక్కడి బాధితులను కలిశారన్నారు.

రాసిపెట్టుకోండి జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. దేశంలో రెండు పరివార్ ల మధ్య పోరాటం జరుగుతోందన్నారు. మోడీ పరివార్ లో ఈడీ, ఈవీఎంలు, సీబీఐ, ఇన్కంట్యాక్స్, అదానీ, అంబానీ ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా పరివార్ లో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ , వాయనాడ్ కుటుంబ సభ్యులున్నారని తెలిపారు. ఇందిరా, రాజీవ్ లు దేశం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారన్నారు. వాయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీ వైపు ఉన్నారు..నేను ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. రాహుల్ గాంధీ పై వాయనాడ్ ప్రజల అభిమానాన్ని చూద్దామనే నేను తెలంగాణ నుంచి వచ్చా అని తెలిపారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని మేం రాహుల్ గాంధీని కోరామన్నారు. కానీ.. వాయనాడ్ వైపే ఆయన మొగ్గు చూపారన్నారు. గత ఎన్నికల్లో వాయనాడ్ లో 65 శాతం ఓట్లు వచ్చాయి..

ఈ సారి 75 శాతం ఓట్లు రావాలన్నారు. మోడీకి వ్యతిరేకంగా మనం పోరాటం చేస్తున్నామన్నారు. వారణాసి వర్సెస్ వయనాడ్ మధ్య ఇప్పుడు పోరాటం జరుగుతోందన్నారు. వయనాడ్ ప్రజలు ఓటు వేయబోయేది కేవలం ఎంపీ అభ్యర్థికి మాత్రమే కాదు... దేశానికి కాబోయే ప్రధానికి అన్నారు.

# ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ల దాఖలు

మొదటిపేజీ తరువాయి..

నామినేషన్ పేపర్లు దాఖలు సమయంలో ఒకసారి ఆర్వో ఆఫీస్ కు ఎంటరైతే బయటకు వెళ్ళడానికి వీలు లేదన్నారు వికాస్ రాజ్. నామినేషన్ పత్రాలు, అఫిడవిట్ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయమని ఆర్వోలను ఆదేశించామని తెలిపారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చెయ్యాలని చెప్పారు. నామినేషన్ వేసే ప్రతి అభ్యర్థి ముందు రోజు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి ఎన్నికల ఖర్చు అకౌంట్ లో చూపించాలని.. గతంలో ఓపెన్ చేసిన బ్యాంక్ అకౌంట్ ఉపయోగించవద్దని తెలిపారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల దాఖలుకు గడువుంది. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం ఇచ్చింది ఈసీ. మే 13న ఎన్నికలు జరగనుండగా.. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. 19, 23,24వ తేదీల్లో మంచి ముహూర్తం ఉండటంతో ఆ రోజుల్లో ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే ఛాన్స్ కనిపిస్తున్నాయి. 21వ తేదీన మంచి రోజు ఉన్నా.. ఆదివారం కావడంతో నామినేషన్లకు ఛాన్స్ లేకుండా పోయింది. ఓవరాల్ గా ఈనెల 19వ తేదీన ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు నామినేషన్ల పక్రియ ప్రశాంతంగా ముగిసింది. తొలి రోజు వివిధ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్లు తీసుకున్నారు అధికారులు. ఒక్కో అభ్యర్థి 2 సెట్లు, 3 సెట్లు వేశారు.లోక్‌సభ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెట్ ఉప ఎన్నిక నామినేషన్లపై ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ మీడియాకు పలు కీలక విషయాలను వెల్లడించారు. గురువారం నుంచి నామినేషన్లు ప్రారంభం అయ్యాయని.. ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చని తెలిపారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్‌లో అన్ని వివరాలను పూర్తి చేయాలని సూచించారు.ఒక్క అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థి డిపాజిట్ ఫీజు రూ.25 వేలు చెల్లిచాలన్నారు. షెడ్యూల్డ్ తరగతుల వారికి ఫీజులో 15శాతం తగ్గింపు ఉంటుందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఫామ్ సీఈఓ ఆఫీస్, ఆర్వో ఆఫీస్‌లో ఇవ్వాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి రీసెంట్ ఫొటోలు ఇవ్వాలని సూచించారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చేయాలని ఆదేశించారు. గురువారం 48 నామినేషన్లు రాగా... 42 మంది అభ్యర్థులు దాఖలు చేశారని తెలిపారు. ఈవీఎంలు, వీవీప్యాట్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. 19 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఒక నోడల్ అధికారి ఈసీఐ నియమించిందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఎంపీ స్థానాల పరిధిల్లోని 51 అసెంబ్లీ స్థానాల్లో భారీగా నగదు ఖర్చు అయినట్లుగా గుర్తించామని అన్నారు. ఎన్నికల సిబ్బంది పార్లమెంట్ ఎన్నికలపై గట్టి నిఘా ఉంచిందని చెప్పారు. ఎన్నికల విధులకు 204 అంతర్రాష్ట్ర 444 ఫ్లయింగ్ స్క్వాడ్, 160 కేంద్ర సంస్థల బలగాలు.. ఇప్పటికే 60 కంపెనీల బలగాలు తెలంగాణలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతీ జిల్లాలో 16మంది నోడల్ అధికారులు ఉన్నారని...2లక్షల 94వేల మంది పోలింగ్ స్టాఫ్ ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు తమకు పలువురు అభ్యర్థులపై 2వేల ఫిర్యాదులు వచ్చాయని.. ఎంసీసీ వైయిలైజేషన్‌లో 4వేల ఈఎఫ్ఐ లు నమోదయ్యాయని చెప్పారు. సమ్మర్ కావడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. మెడికల్ టీమ్స్ కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. తెలంగాణలో మొత్తం 3కోట్ల 31లక్షల ఓటర్లు ఉండగా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ ఎంపీ ఎన్నికలకు మహిళా ఓట్లు మరింత పెరిగాయని వివరించారు. 18 నుంచి19 ఏళ్ల మధ్య వయసు కలిగిన వారు దాదాపు 10 లక్షల మంది ఉన్నారని సీఈఓ వికాస్‌రాజ్ తెలిపారు.

# వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో రమాదేవి గవర్నర్‌కు స్వాగతం పలికారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఆ తర్వాత గవర్నర్ మిథిలా ప్రాంగణానికి చేరుకుని మహా పట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టువస్త్రాలు గవర్నర్ సమర్పించారు. ఇలా వరుసగా రెండోరోజూ భద్రాద్రిలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. భద్రాచల పుణ్యక్షేత్రంలో బుధవారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. కాగా బుధవారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. కల్యాణ వేదికపై వధూవరులుగా జానకిరాములు ఆసీనులయ్యారు.

# రహస్యంగా డ్రాగన్ అంతరిక్ష ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి..

కానీ డ్రాగన్ తాము సాధించిన ప్రగతిని అంతా ఎంతో రహస్యంగా దాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటవీల కాలంలో చైనా పౌర కార్యక్రమాల పేరిట.. గగనతలంలో మిలటరీ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.ప్రస్తుతం చైనా బడ్జెట్ కేటాయింపుల్లో భారీగా ఈ రంగానికి కేటాయిస్తుందని అమెరికా చట్టసభ్యులను ఆయన వెల్లడించారు. ఈ విషయంలో చంద్రుడిపైకి వెళ్లడం అమెరికాపై ఉన్న బాధ్యత అని గుర్తు చేశారు. అయితే అమెరికాకంటే చైనా ముందుగా అక్కడికి వెళ్తే.. ఇది మా ప్రదేశం అంటూ.. వేరే వాళ్లకి స్థానం లేదనే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్నింటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.2025 ఏడాదికి గాను నాసా బడ్జెట్ కేటాయింపుల అంశంలో భాగంగా అమెరికా ప్రతినిధుల సభకు ఆయన హాజరై.. చైనా చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఇటీవలే నాసా చంద్రుడిపై శాశ్వత నివాసం ఏర్పాటు కొరకు ఆర్టెమిస్ ప్రాజెక్టును చేపట్టింది. రానున్న రోజుల్లో కూడా మరిన్ని ప్రాజెక్ట్ లను నాసా చేపట్టనుంది.

# దేవుడి పేరుతో బండి సంజయ్ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

భాగంగా మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న 316 బూత్ లలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ తీసుకురావాలని తెలిపారు. బండి సంజయ్ గెలిచిన అప్పటి నుంచి ఒక్క మండలానికి, గ్రామానికి వెళ్ళలేదు.. ప్రజల ఇబ్బందులు తెలుసుకోలేదు అని ఆరోపించారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో అన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.. వచ్చే వర్షాకాల పంటలకు 500 రూపాయల బొనస్ తో ధాన్యం కొనుగోలు చేసి తీరుతామన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఫ్రీ జర్నీ చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ తెలిపారు.దేవుడి పేరుతో బండి సంజయ్ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని పొన్నం ప్రభాకర్ చెప్పారు. సీట్లు ఓట్ల కోసం తల్లిని కూడా బండి సంజయ్ అవమానించాడు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రసాదం స్కీమ్ ను వేములవాడ, కొండగట్టు, ధర్మపురి ఆలయాలకి బండి సంజయ్ ఒక్క రూపాయి తీసుకు రాలేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ డకౌట్ అయిపోయింది.. కాంగ్రెస్ పార్టీ పోటీపడేది బీజేపీ పార్టీతోనే అన్నారు. అవినీతి డబ్బును ప్రధాని మోడీ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వచ్చిన చెందాలుగా తీసుకుంటే తప్పేంటి అని అనడం నాకు అయితే సిగ్గుగా అనిపిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

# ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి ఆరా తీసింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ పవిత్రంగా ఉండాలని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఆశించినది జరగడం లేదని ఎవరూ భయపడవద్దు అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పేర్కొంది.పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఇటీవల కేరళలో జరిగిన మాక్ పోల్ గురించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కాసర్‌గోడ్‌లో మాక్ ఓటింగ్ జరిగిందని.. అక్కడ నాలుగు ఈవీఎంలను వీవీప్యాట్లతో సరిపోలిస్తే బీజేపీకి అదనంగా ఓట్లు వచ్చాయని తెలిపారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.ఎన్నికల ప్రక్రియలో పవిత్రత అవసరం అని.. అనుకున్న విధంగా జరగడం లేదని ఎవరూ ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పారదర్శక ఓటింగ్ నిర్వహణ కోసం ఎలాంటి విధానాలను పాటిస్తున్నారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. దీంతో ఎన్నికల సంఘం తమ ప్రక్రియను న్యాయస్థానానికి వివరించింది.

# నేటి నుండి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

మొదటిపేజీ తరువాయి..

జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. 20 న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 20న సాయంత్రం కర్ణాటక లో ప్రచారంలో పాల్గొని, 21న భువనగిరిలో పార్టీ అభ్యర్థి చామల కిరణ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 22న ఉదయం ఆదిలాబాద్ లో నిర్వహించే సభలో పాల్గొంటారు. 23న నాగర్ కర్నూల్ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. 24న ఉదయం జహిరాబాద్, సాయంత్రం వరంగల్ లో నిర్వహించే సభల్లో సీఎం రేవంత్ పాల్గొననున్నారు. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే ఇరవై ఏళ్లు రాహుల్ గాంధీ భారత ప్రధానిగా ఉంటారని అన్నారు. గత పదేళ్లుగా వారణాసి ఎంపీ దేశానికి ప్రధానమంత్రిగా పనిచేశారని, వచ్చే 20 ఏళ్లు వాయనాడ్ ఎంపీలే ప్రధానమంత్రిగా ఉంటారని ఆయన వాయనాడ్ ప్రజలకు హామీ ఇచ్చారు.





## నాణ్యమైన ఎరువులను తయారుచేయండి

**ఖమ్మం వెలుతురు న్యూస్ ఏప్రిల్ 18:**
మచిలీపట్నంలోని ఎరువుల ఫ్యాక్టరీని పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా ఎరువులను తయారుచేయాలని అలాగే నాసిరకం మరియు మరింత రసాయనాలు కలపకుండా తయారుచేయాలని దీనివల్ల భూమి తన సారాన్ని కొల్పోతుందనీ దానివల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురి అవ్వాల్సి వస్తుందని తెలిపారు సరియిన మోతాదులో తగు మాత్రపు రసాయనాలు వాడి భూమి యొక్క సారాన్ని కాపాడుకుంటూ తినే ఆహారం కూడా కలుషితం కాకుండా చూసుకోవాలని సూచించారు. మన దేశం మొత్తం వ్యవసాయం మీద ఆధారపడుతుంది కాబట్టి నాణ్యమైన ఎరువులు అందించే విధంగా తయారు చేయాలని అదేవిధంగా మార్కెట్ లో ఎన్నో రకాల నకిలీ ఎరువులు కూడా సరఫరా చేయడం జరుగుతుందని వాటి మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడారు.

## రెస్టారెంట్‌ని ప్రారంభించిన
# డాక్టర్ తుమ్మల యుగంధర్

**ఖమ్మం వెలుతురు న్యూస్ ఏప్రిల్ 18:**
ఖమ్మం టౌన్ లోని రామకృష్ణాపురం శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన శశి రెస్టారెంట్ ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ మరియు తుంబురి దయాకర్ రెడ్డి మరియు కమర్తపు



మురళీ మరియు పాల్గొన్న తుపాకుల శ్రీను కూరపాటి ఉదయ్ చిలుకూరి ఉపేందర్ శరత్ బొజ్జగని రామకృష్ణ బంటు చరణ్ చల్లా కృష్ణా రెడ్డి మరియు పాల్గొన్న ముఖ్యనాయకులు .

# ఓట్ ఫర్ బిజెపి అరుణమ్మ

**పాలమూరు వెలుతురు ఏప్రిల్ 18:**
పాలమూరు పార్లమెంట్ డీకే అరుణ నామినేషన్ సందర్భంగా బయలుదేరుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు, భారీ మెజారిటీతో



అరుణమ్మ గారిని గెలిపించవలసిందిగా ప్రార్థన ప్రతి ఒక్కరు పనిచేసి బిజెపి సత్తా పాలమూరు పార్లమెంటులో చూపిద్దాం.... ఓట్ ఫర్ బిజెపి అరుణమ్మ గారి నాయకత్వం వర్ధిల్లాలి.

## సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి పూర్తి కమిటీని ప్రకటించిన అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఏప్రిల్ 18:**
సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి పూర్తి కమిటీని అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ప్రకటించారు. బిజెపి మండల ఉపాధ్యక్షురాలుగా కట్కూరి లక్ష్మి వెంకటేష్ గౌడ్ (సర్వేలు), బిజెపి మండల కోశాధికారిగా ఊడుగు నాగరాజు గౌడ్ (గుడిమల్కాపురం). ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా సుర్వి వెంకటేష్ గౌడ్, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా కోడూరి బీరయ్య కురుమ తండ్రి నరసింహా (కొత్తగూడెం), దళిత మోర్చా మండల కన్వీనర్ గుండెపంగ బిక్షపతి (వావిళ్లపల్లి), గీతా సెల్ మండల కన్వీనర్ గా వీరమల్ల వెంకటేష్ గౌడ్ (సర్వేల్), చేనేత సెల్ మండల కన్వీనర్ గా ఏలే నరసింహా (నారాయణపురం), కో-కన్వీనర్ ఆనందపు నాగరాజు (పుట్టపాక), బిజెపి మండల కార్యవర్గ సభ్యులుగా ముక్కెర్ల లింగస్వామి యాదవ్, కుక్కల వెంకన్న ముదిరాజ్, చిరగోని వెంకన్న ముదిరాజ్, వల్లపు నగేష్ యాదవ్,గూడెల్లి బాలరాజు, చెరుకు నరసింహా గౌడ్, గంగాదేవి సైదులు ముదిరాజ్, జాజుల రాజు గౌడ్, కట్కూరి లక్ష్మణ్ గౌడ్, ఓర్సు విజయ్ కుమార్.




## పంద్రాగస్టులోపు రూ.2 లక్షల
# రుణమాఫీ పెద్ద బోగస్

**వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వలేనోడు, తాలు, తరుగు లేకుండా వడ్లు కొనలేనోడుశా.**
**రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?**
**కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నడైనా చూశారా?**
**ఏనాడైనా ప్రజల కోసం ఒక్క పోరాటమైనా చేశారా?**
**ఆ రెండు పార్టీలది రెండో స్థానం కోసం ఆరాటమే**
**బీజేపీ బంపర్ మెజారిటీతో గెలుపు ఖాయం**
**6 గ్యారంటీల మోసాలపై చర్చ జరుగుకుండా దారి మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర**
**ఆ రెండు పార్టీలకు శ్రీరాముడి పేరు వింటేనే వణుకు పుడుతోంది**
**మేం శ్రీరాముడి భక్తులం.. వాళ్లకు దమ్ముంటే బాబర్ పేరుతో జనంలోకి వెళ్లాలి**
**కొడిమ్యాలలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ హాట్ కామెంట్స్**
**సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన వివిధ పార్టీల నాయకులు**

**చొప్పదండి నియోజకవర్గం, వెలుతురు ఏప్రిల్ 18:**
"వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఎన్నికలు రావడంతో 'ఇప్పుడు ఓటేయండి. ఆగస్టు 15లోపు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం పెద్ద బోగస్" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అని మండిపడ్డారు. "రైతులు ఆరుగాలం పండించిన



వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇవ్వలేనోడు... తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొనలేనోడు.. ఏకంగా రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?"అంటూ మండిపడ్డారు.. ఇండ్లు లేని పేదలకు ఇండ్ల జాగాతోపాటు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, మహిళలకు నెలనెలా రూ.2,500లు అకౌంట్లో జమ చేస్తామని, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇస్తామని, వృద్ధులు, వికలాంగులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని నమ్మించి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలపై నిలదీయాల్సిన బీఆర్ఎస్ పార్టీ నేతలు తాము చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ తో కుమ్మక్కయారని విమర్శించారు. అందులో భాగంగానే 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనకు టచ్ లో ఉన్నారని కేసీఆర్ చెబుతుంటే 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని సీఎం చెబుతూ 6 గ్యారంటీలపై ప్రజల్లో జరుగుతున్న చర్చను దారి మళ్లించే కుట్రకు తెరదీశారని మండిపడ్డారు..

గురువారం రోజున సాయంత్రం చొప్పదండి నియోజక వర్గం కొడిమ్యాలకు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ సమక్షంలో గౌరపూర్, దమ్మయ్యపేట, కొడిమ్యాల, నాచుపల్లి, హిమ్మత్ నగర్ లకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు ముఖ్యాంశాలు...

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీ బంపర్ మెజారిటీతో గెలవబోతోంది. రాజకీయాలతో సంబంధం లేని యువత సైతం ఇదే చెబుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు కూడా బీజేపీకి ఓటేయాలని భావిస్తున్నారు. మోదీ పాలనలోనే దేశం సురక్షితంగా ఉంటుందని దేశమంతా నమ్ముతోంది.

కరీంనగర్ లో రూ.12 వేల కోట్లతో అభివృద్ధి చేసిన. అయినా కొంతమంది అడ్డగోలుగా మొరుగుతున్నరు. వాళ్ల తీరును చూసి ప్రజలు చీదరించుకుంటున్నారనే విషయాన్ని గుర్తించకపోవడం వాళ్ల మూర?త్వం.

కాంగ్రెస్ అభ్యర్థిని మీరెప్పుడైనా చూశారా? మీకెప్పుడైనా కలిశారా? బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నడైనా మిమ్ముల్ని కలిశారా?... తనకు తాను స్వయం ప్రకటిత మేధావిగా చెప్పుకుంటారు.. ఆయనను సొంత పార్టీ కార్యకర్తలే పట్టించకోవడం లేదు కార్యకర్తలు, నాయకులను కూడా గుర్తు పట్టలేని మేధావి ఆయన.

ఈ రెండు పార్టీల నేతలు ఒక్కటయ్యారు. వ్యాపారాలు చేసుకుంటారు. ఎన్నికలప్పుడే మీ వద్దకు వస్తారు. పైసలు ఖర్చు పెట్టి గెలవాలనుకుంటారే తప్ప ఏనాడైనా దళితులు, బీసీలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన పోరాడారా? ఎన్నడైనా లాఠీ దెబ్బలు తిన్నారా? ప్రజా సమస్యలపై కొట్లాడి జైలుకు పోయారా? ఏనాడైనా పాదయాత్ర, ప్రజాహిత యాత్ర చేసి కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్నారా?

డబ్బు సంపాదించడమే పనిగా పెట్టుకుని ఆస్తులు సంపాదించుకోవడం, ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టి ప్రజల దృష్టిని మళ్లించుకోవడం తప్ప వీళ్లు చేసిందేమిటి?

నేను ప్రజల కోసం అలుపెరగని పోరాటాలు చేసిన. నాపై వందకుపైగా కేసులున్నా జనం కోసం పోరాడూతనే ఉన్నా మరి వాళ్లేం చేశారు..



కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి మోసం చేశారు ఇప్పుడు ఎన్నికలు రావడంతో ఇప్పుడు ఓటేయండి. ఆగస్టు 15లోపు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ మరో మోసానికి తెగబడ్డారు వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇవ్వలేనోడు తాలు, తరుగు లేకుండా వడ్లు కొనలేనోడు.. ఏకంగా రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?

ఇండ్లు లేని పేదలకు ఇండ్ల జాగాతోపాటు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్.

ఈ దేశం బాగుపడాలంటే పేదల బతుకులు మారాలంటే, దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలంటే నరేంద్రమోదీ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండో స్థానం కోసమే పోటీ పడుతున్నయ్. ప్రభుత్వ, ప్రైవేటు, మీడియా సంస్థలు సహా ఏ సర్వే చూసినా బీజేపీ బంపర్ మెజారిటీతో గెలవబోతోందని చెబుతున్నయ్. బీజేపీకి ఆ రెండు పార్టీలు దరిదాపుల్లో కూడా లేవు...

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు శ్రీరాముడి పేరు చెబితే భయం పట్టుకుంది. కేటీఆర్ ఏకంగా రాముడిని మొక్కే బీజేపీని తొక్కాలని అంటున్నరు అంటే రాముడి భక్తులను తొక్కుతానంటే చూస్తూ ఊరుకుందామా? కాంగ్రెసోళ్లు కూడా రాముడి పేరు వింటే వణికిపోతున్నరు బీజేపీ బరాబర్ రాముడి పేరుతో ప్రజల్లోకి వెళతాం.. కాంగ్రెస్ కు చేతనైతే బాబర్ పేరుతో జనంలోకి వెళ్లాలి.




## పటాన్‌చెరు నియోజకవర్గంలో
# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**
**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, అసెంబ్లీ కోఆర్డినేటర్ శ్యామ్ గౌడ్**
**ఎంపీ అభ్యర్థి నీలం మధు గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి : కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు వెలుతురు ఏప్రిల్ 18:**
మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో పాటి X-రోడ్ ఎస్.వి.ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతరావు గారు, ఎంపీ అభ్యర్థి నీలం మధు, పటాన్ చెరు అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి శ్యామ్ గౌడ్ గార్లు హాజరయ్యారు. కార్యక్రమంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన విధంగానే జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ కూడా పనిచేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచారం సర్పంచ్ జగన్, బొల్లారం కౌన్సిలర్ సునీత మహేందర్, ముత్తంగి గ్రామ గౌతం, వెలిమెల గ్రామ సత్యనారాయణ వారి బృందాలతో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గార్ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.


# సంపాదకీయం..

## వివేకంతో ఓటేసే సమయమిది!

దేశంలో శుక్రవారం తొలిదశ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరుగబోతున్నది. మరో ఐదేళ్ల పాటు మనమంతా ఎవరి పాలనలో ఉండాలో..ఎవరైతే ప్రజలకు, దేశానికి అవసరమో గుర్తించి ఓటేయడం అలవాటు చేసుకోవాలి. ఓటును అమ్ముకోవడమా లేక నమ్ముకోవడమా అన్నది భారతీయులు గుర్తించాలి. ఉన్నంతలో ఎవరు మంచో ..ఎవరు చెడో బేరీజు వేయాలి. ఆయా రాంగాలను తీసుకుని చర్చ చేయాలి. లేదా తెలిసిన వారితో చర్చించాలి. ఏడుదశల్లో జరిగే ఎన్నికల్లో అన్ని పార్టీల రంగు,రుచి ప్రజలకు తెలుసు. ప్రాంతీయ పార్టీలతో పాటు, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల పాలన కూడా చూశాం. ఇందులో ఎవరు ప్రజలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారో అన్నది చూడాలి. ఎందుకంటే గత పదేళ్ల మోడీ పాలనను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. అలాగే అంతుకుముందు పదేళ్ల యూపిఎ పాలనను కూడా బేరీజు వేసుకో వాలి. మోడీ పదేళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగిందే తప్ప తగ్గలేదు. నిరుద్యోగం రూపుమాపే చర్యలు తీసుకోలేదు. ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయి ఉద్యమం చేసేంతగా సమస్యలు ఏర్పడ్డాయి. విపక్షాలను కూడా ప్రజలు నమ్మడం లేదు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తున్నారా..అంటే అదీలేదు. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలు నమ్మడం లేదు. ఎందుకంటే రాష్ట్రాల్లో ఇష్టం వచ్చినట్లుగా పాలన చేస్తూ...అప్పుల ఊబిలోకి నెడుతూ.. డబ్బుల పందేరాన్ని సంక్షేమం, అభివృద్ధిగా చూపస్తున్న పాలకులు తీరును గుర్తించాలి. దేశంలో వివిధ సమస్యలపై ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసి పోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం ద్వారా పాలకుల దుర్నీతిని ఎండగట్టాలి. ఇప్పుడు ఓటుకాలం కనుక మనం ఆలోచించి ఓటేయాల్సి ఉంది. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి చూస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో రేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు వస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై లెఫ్ట్ అనుబంధ సంస్థలు ముందునుంచీ ఉద్యమిస్తున్నా ఫలితం కానరావడం లేదు. ప్రజలు ఈ సమస్యలపై ఎవరికి వారు అంచనా వేసుకోవాలి. ఎవరికి ఓటు వేస్తే మన జీవితాలు, దేశం పదిలంగా ఉంటుందో ఆలోచన చేయాలి. గతంలో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమిం చేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వచ్చిన ఆఫలితం దక్కలేదు. ఈ సమస్యలన్నీ పోటీ చేస్తున్న అభ్యర్థుల ముందుంచాలి. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితి దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. 2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ ప్రగ్భాలు పలుకుతున్నాడని, కానీ మరోపక్క గత ఏడాదిన్నరలో గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం తగ్గిందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని విపక్షాలు గుర్తుచేశారు. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. దేశంలో రైతుల వద్ద భూములను బలవంతంగా లాక్కొంటున్నారు. నరేగా కేటాయింపులను 50శాతం తగ్గించారని, ఫలితంగా 20 రోజుల మాత్రమే పని ఉంటుందని అన్నారు. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారని, బిజెపి వారిపై దాడి చేస్తోందని విమర్శిస్తున్నారు. రైతులు, కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని, మోడీ పాలన అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శలు పెరిగాయి. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోందని, ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారు. దేశం మొత్తంగా తిరోగమనంలో వుందని, అన్ని రంగాలను ధ్వంసం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నిరుద్యోగం పెరిగిందని, ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ చూశారు. కార్పొరేట్ శక్తులను ప్రభుత్వ పాలనలోకి తీసుకొచ్చేందుకు మోడీ తహతహలాడుతున్నారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయని మండిపడుతున్నారు. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి ఆందోళనకరంగా ఉంది. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. ఈక్రమంలో ప్రజలు ఈ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి. ఎవరు గెలిస్తే మాకేంటన్న ధోరణి నుంచి బయటపడాలి. ఆలోచన చేయాలి. వివేకంతో ఓటేయాలి.

## ఎపిలో వేడెక్కిన రాజకీయం

ఎన్నికల సందడి మొదలయ్యింది. ఇప్పటికే ప్రధాన పార్టీల నేతలు ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి. నామినేషన్లు వేసేందుకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ క్రమంలో ఎపిలో చంద్రబాబు, జగన్ పాలనను బేరీజు వేసుకుని ప్రజలు తమ ఓటు హక్కును ఎవరికి వేయాలని ఇప్పటి నుంచే చర్చించాలి. ఇందులో ఇరు పార్టీలకు పరోక్షంగా బిజెపి మద్దతు ఉండనే ఉంది. ఇప్పుడు బిజెపి టిడిపితో కూడా కలసి రాజకీయం చేస్తోంది. అందుకే రాజకీయ పార్టీల నేతలు చెప్పే మాటలు గుడ్డిగా నమ్మరాదు. ఎందుకంటే సాక్షాత్తు ప్రధానమంత్రి ప్రారంభించిన రాజధాని అమరావతి



నిర్మాణం గందరగోళంలో పడింది. ఐదేళ్లుగా రాజధాని లేకున్నా.. దాన్ని నిర్మించకున్నా బిజెపి కిమ్మనలేదు. ఇక్కడి స్థానిక నేతలు విమర్శలు చేసినా కేంద్రంలోని పెద్దలు మాత్రం నోరు మెదపలేదు. కారణం జగన్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారమే కారణం. అందుకే కేంద్రం నోరు విప్పలేదు. పోలవరంలో
ముంపునకు గురైన లక్షలాది ఆదివాసులకు సరైన పరిహారం అందక కన్నీళ్లు పెట్టుకున్నా కూడా జాతీయ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్న బిజెపి నడిచేయలేదు. వరదలు వచ్చినప్పుడు నిర్వాసితుల నానా కష్టాలు పడ్డా కేంద్ర రాస్ట్రాలు చోద్యం చూశాయి. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీ కరణ చేస్తున్నా జగన్ నోరు మెదపలేదు. కనీసం ఉక్కును కాపాడుకునేందుకు పోరాడలేదు. రాయలసీమ జిల్లా కర్నూలులో హైకోర్టు కల నెరవేరలేదు. వెనుకబడ్డ ప్రాంతాలు ఉత్తరాంధ్ర రాయలసీమల కు ప్రత్యేక ప్యాకేజీ అందనే లేదు. కృష్ణపట్నం ఓడరేవు చౌకగా అమ్మేశారు. తీర ప్రాంతమంతా కాలుష్య కారక ఫార్మా కంపెనీలు, ఇతరత్రా పరిశ్రమలతో మత్స్యకారులు, తీర ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నా పట్టింపు లేకుండా పోయింది. వీటికి తోడు అణువిద్యుత్ ప్రాజెక్టులు ఆంధ్ర ప్రజల నెత్తిన పెనుభూతంగా వేలాడు తున్నాయి. కులం ప్రాతిపదికన గ్రామాల్లో ఓట్లు చీల్చేస్తున్నారు. కులాలు, ప్రాంతాలుగా ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్నారు.అలాగే డబ్బులకు, మందు సీసాలకు ప్రజలు అమ్ముడు పోవడంతో ఓట్లను రాబట్టుకోవచ్చన్న దురాలోచనలో నేతలు ఉన్నారు. ఈ దుస్థితి నుంచి బయటపేడందుకు ప్రజలు ఆలోచన చేయాలి. తమ ఓటు విలువైందని గుర్తించాలి. తప్పకుండా ఓటు వేయడంతో పాటు సమర్థులా కాదా అన్న వివేచనతో ఓటు చేయాలి.

# శ్రామికులకు అండగా పోరాటాలు

సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం.

అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చురిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం. అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి.

కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పాయ్ ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖర రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీ నిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడ మేగాక అవినీతిని పెంచి పోషిస్తు న్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సి



పాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల ద్వారానే సాధ్యం.

# కేంద్ర నిర్ణయాలతో ప్రజల్లో ఆందోళన

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు ప్రజలను బతకలేకుండా చేస్తున్నాయి. దీంతో ప్రజల్లో ఆయా ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేక స్పష్టంగా కనిపిస్తోది. ఈ క్రమంలో దేశ రాజకీయాల్లో ఇప్పుడు బిజెపిని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఈ ఎన్నికల్లో కసలివచ్చే పార్టీలతో ఇండియా కూటమి పోటీ చేస్తోంది. తాజాగా వ్యవసాయ విధానంపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. సమాఖ్య స్ఫూర్తికి బిజెపి విఘాతం కలిగిస్తుందని విపక్ష పార్టీలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. సాగునీటి విధానాల్లో కేంద్రంలోని ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఉమ్మడి ఎపి నేతలు మండిపడుతున్నారు. 2,21,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉన్నా.. 1,80,000 మెగావాట్లను మాత్రమే దేశం వినియోగిం చుకుంటోందని, సగం దేశం చీకట్లో మగ్గుతోందని ఆరోపిస్తు న్నారు.. మిగులు విద్యుత్‌ను కూడా వినియోగించుకోలేని దౌర్భాగ్యంలో ఉన్నామని అంటున్నారు. దేశంలో 70వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నాయని, కానీ, సాగునీటిని పూర్తిగా వినియోగించుకోవడం లేదని మండిపడుతున్నారు. జాతీయ ప్రత్యామ్నాయం కోసం ఇదే సరైన సమయమని దేశంలోని అనేక పార్టీలు యోచిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఇందుకు వ్యూహం పన్నుతోంది. విద్యుత్ మీటర్ల బిగింపును ఇప్పటికే వ్యతిరేకి స్తున్నారు. టిఆర్ఎస్..దీనిపై ఘాటుగానే కేంద్రాన్ని తూర్పారబట్టింది. ఎపిలో మాత్రం విద్యుత్ మీటర్ల బిగింపును ప్రభుత్వమే ముందుకు తీసుకుని వెళుతోంది.



వ్యవసాయం రాష్ట్రాల సబ్జెక్టు అయినా వాటిని సంప్రదించకుండా ఆర్డినెన్స్‌లు తేవడం సమాఖ్య వ్యవస్థకు విఘాతం అని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నాయి. రైతులను కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు బానిసలుగా మార్చేలా కేంద్రం కుట్రలుచేస్తోందని మండిపడుతున్నారు. రైతులకు ఇప్పుడు దక్కుతున్న కనీస మద్దతు ధర దక్కదు. ఆహార భద్రతకు ముప్పు తెస్తాయి. వ్యవసాయ రంగానికి, రైతులకు, ప్రజలకు నష్టం చేసే విధానాల వెనుక కార్పొరేట్ల ఆశ్రితపక్షపాతం కనిపిస్తోందని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నా కేంద్రం మెడలు వంచలేక పోతున్నాయి. తమది రైతు ప్రభుత్వమని చెబుతున్న వైసిపి... కేంద్రంలో బిజెపితో అంటకాగేందుకు, రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టేందుకు వెనుకాడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు అధ్యక్ష పాలనకు బిజెపి పావులు కదుపుతోందన్న వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం జాతీయ పార్టీలే పోటీ చేసే అవకాశం ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలకే ప్రాంతీయ పార్టీలు పరిమితం కావాల్సి ఉంటుంది. జాతీయ పార్టీలుగా పాలన చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజల అవసరాలు గుర్తించడంలో విఫలమయ్యాయని ఇతర పార్టీలు పదేపదే విమర్శిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వంపై అందరికీ వ్యతిరేకత ఉన్నా గంట కట్టేదెవరన్న పద్దతిలో రాజకీయాలు నడుస్తున్నాయి.

# కార్పొరేట్ ఆస్పత్రులు విసిరే కాసుల వలలో

**మనిషికి ప్రాణం పోసేవాడు దేవుడేనని భావిస్తే, ఆ మనిషి అనారోగ్యం బారిన పడినప్పుడు వైద్యం చేసి, పునర్జీవితం ప్రసాదించేవాడు వైద్యుడు. అందుకనే వైద్యుడు దేవుడితో సమానమని చెబుతూ 'వైద్యో నారాయణో హరిః' అన్నారు. సేవాభావం ప్రస్ఫుటించే అరుదైన రంగాలలో వైద్యం కూడా ఒకటి. ఆత్మతృప్తినిచ్చే వైద్యవృత్తికి అంకితమై మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఆచరించినవారు ఎందరో ఉన్నారు. రానురాను ఇతర రంగాల మాదిరిగానే వైద్యరంగం కూడా అవినీతి, ధనార్జన వంటి చీడపీడలతో కుంగి కృశిస్తోంది. సేవాతత్పరత తగ్గి, మితిమీరిన ధనాశతో కొందరు వైద్యులు తమ వృత్తికే కళంకం తెస్తున్నారు.**

అవసరమైనా, కాకపోయినా ఎడాపెడా మందులు రాస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నట్లు భారతీయ వైద్య మండలి (ఐసిఎంఆర్) తాజా పరిశోధనలో వెలుగు చూడటం ఆందోళన కలిగించే అంశం. ప్రతిష్ఠాత్మకమైన ఎయిమ్స్ వంటి ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు ప్రైవేటు ఆస్పత్రులలోనూ డాక్టర్లు రాస్తున్న ప్రిస్క్రిప్షన్లలో నిబంధనల అతిక్రమణ జరుగుతోందంటూ ఐసిఎంఆర్ అనుబంధ పత్రిక ఐజెఎంఆర్ లో ప్రచురితమైన ఈ నివేదిక– ముందూవెనకా చూడకుండా డాక్టర్లు ఏ రీతిన మందులు రాస్తున్నారో సవివరంగా కళ్లకు కట్టింది. వైద్యులు మందులు రాస్తున్న పద్ధతిలో ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో చూసేందుకు ఐసిఎంఆర్ ఏకంగా 4,838 ప్రిస్క్రిప్షన్లపై అధ్యయనం చేస్తే, వీటిలో 55 శాతం మటుకే నిబంధనల మేరకు ఉన్నాయట. జనరల్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్.. ఇలా ఒకటేమిటి వైద్య వృత్తికి సంబంధించిన అన్ని విభాగాలలోనూ డాక్టర్లు ఎడాపెడా మందులు రాస్తున్నట్లు వెల్లడైంది.

ఇలా అయినదానికీ, కానిదానికీ మందులు రాసి పారేసే డాక్టర్లను చూసే కాబోలు 'నీ చేతి మాత్ర వైకుంఠ యాత్ర' అనే ఛలోక్తి పుట్టింది. పేదలకు ఔషధాలు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనరిక్ మందులను కూడా కొందరు డాక్టర్లు భ్రష్టు పట్టిస్తున్నారు. స్వయంగా ప్రధానమంత్రి జన ఔషధి పథకం ద్వారా దేశవ్యాప్తంగా వేలాది దుకాణాల ద్వారా ఈ మందులను అందుబాటులోకి తెచ్చినా, వాటిని కొనేవారి సంఖ్య అంతగా లేకపోవడానికి కారణం– బ్రాండెడ్ ఔషధాలను విక్రయించడానికే చాలా మంది డాక్టర్లు మొగ్గు చూపడమని నిస్సందేహంగా చెప్పవచ్చు. జనరిక్ మందులు నాసిరకమైనవని చెబుతూ, రోగులకు ఖరీదైన బ్రాండెడ్ మందులను అంటగడుతున్నారు. సదరు మందులను రాసినందుకు ఆయా కంపెనీలు ఇచ్చే తాయిలాలకు లొంగిపోయిన అనేక మంది డాక్టర్లు జనరిక్ మందులు రాయడానికి ఇచ్ఛగించరు. దీనివల్ల నష్టపోయేది రోగులు మాత్రమే.

ఇందులో మరో కోణం ఏమిటంటే– ప్రతి ప్రైవేటు ఆస్పత్రిలోనూ ఓ మందుల దుకాణం ఉంటోంది. ఆ



దుకాణంలో లభ్యమయ్యే ఖరీదైన మందులను మాత్రమే రాయాలంటూ ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్లకు ఆదేశాలు ఇస్తుంది. ఫలితంగా ఆ మందుల దుకాణానికి గిరాకీ పెరుగుతుందన్నమాట. మరోవైపు, ధన సంపాదనలో పడిన అనేక మంది డాక్టర్లు వైద్య రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులపై దృష్టి పెట్టడం లేదు. ఆయా ఓషధుల గురించి తమ వద్దకు వచ్చే మెడికల్ రిప్రజెం టేటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్‌ల ద్వారా మాత్రమే తెలుసుకుని, వాటినే రోగులకు ప్రిస్క్రైబ్ చేస్తున్న డాక్టర్లు లేకపోలేదు. కాగా, ప్రపంచవ్యాప్తంగా నిషేధించిన కొన్ని రకాల మందులు మన దేశం లో ఇప్పటికీ చెలామణిలోనే ఉండటం ఆందోళన కలిగించే పరిణామం. ఉదాహరణకు ప్రాక్టోలాల్, మెటామిజోల్ వంటి మందుల పై నిషేధం ఉన్నా, వాటిని మన దేశంలో ప్రిస్క్రైబ్ చేస్తూనే ఉన్నారు.

పన్నెండేళ్లలోపు పిల్లలకు వాడే నిమ్సులైడ్ అనే ఔషధాన్ని భారతదేశం 2011లోనే నిషేధించినా, ఆ మందును ప్రిస్క్రైబ్ చేసే డాక్టర్లు ఇంకా ఉన్నారంటే ఏమనాలి? భారత డ్రగ్ టెక్నికల్ అడ్వయిజరీ బోర్డు నిషేధించిన మందుల గురించి క్షేత్రస్థాయిలో డాక్టర్లకు అవగాహన లోపించడం ఇందుకు కారణంగా కనబడుతున్నది. కేంద్ర ప్రభుత్వం నిషేధించిన 344 మందుల జాబితా గురించి గ్రామాల్లో వైద్యసేవలు అందించే డాక్టర్లకు సైతం తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించవలసిన బాధ్యత పాలకులపై ఉంది. ఐసిఎంఆర్ రూపొందించిన ప్రామాణిక చికిత్స మార్గదర్శకాలు వైద్యులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి.

విద్యాధికులైన వైద్యులకు ఒకరు చెప్పవలసిన పని లేదు. కార్పొరేట్ ఆస్పత్రులు విసిరే కాసుల వలలో పడకుండా ప్రభుత్వ ఆస్పత్రులకే అంకితమైన పనిచేస్తున్న డాక్టర్లు అనేక మంది ఉన్నారు. సేవాభావమే ఊపిరిగా, ఆత్మతృప్తే పరమావధిగా వారు వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. వారి అడుగు జాడల్లో నడుస్తూ, ప్రజా శ్రేయస్సును కాంక్షించే డాక్టర్ల సంఖ్య పెరగాలి. ఎవరిదైనా ప్రాణమేననే ఇంగితజ్ఞానంతో వ్యవహరిస్తే వైద్య వృత్తికి వన్నెతెచ్చినవారవుతారు.



## ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్సే..

- వి.జగదీశ్వర్ గౌడ్..

**శేర్లింగంపల్లి వెలుతురు:** ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీయేనని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామంలో ముందుగా దర్గాలో ప్రార్ధనలు నిర్వహించి ఆయన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి రంజిత్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ముక్తకంఠంతో ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింగ్ రావు, నరందేర్ రెడ్డి, కార్డినెటర్ రఘునందన్ రెడ్డి, రాములు గౌడ్, డివిజన్ అధ్యక్షులు భారత్ గౌడ్, పల్లపు సురేందర్, అభిషేక్ గౌడ్, నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు, మహిళల అధ్యక్షులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం...

హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్..

**శేర్లింగంపల్లి, వెలుతురు:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అని హాఫీజ్పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ హాఫీజ్ పెట్ డివిజన్ ఓల్డ్ హాఫీజ్ పెట్ గ్రామంలో గురువారం ఆమె



స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తూ..ఓటు వేసి గెలిపిస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు స్పష్టం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

## భారీ మెజారిటీకి నామినేషన్ ర్యాలీయే సాక్ష్యం: వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

**కూకట్‌పల్లి, వెలుతురు:** మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని దానికి సాక్ష్యం గురువారం జరిగిన నామినేషన్ ర్యాలీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. గురువారం శామీర్ పేట్ కలెక్టరేట్ లో ఈటెల రాజేందర్ నామినేషన్ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం నుండి ఆయన భారీ బైక్ మరియు కార్ ర్యాలీగా వెళ్లారు. ఈ ర్యాలీ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి శామీర్ పేట్ కలెక్టరేట్



వరకు కొనసాగింది. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఈటెల రాజేందర్ తోనే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి... బండి రమేష్..



**కూకట్‌పల్లి, వెలుతురు:** బూత్ కమిటీ సభ్యుల నుంచి ఎం పి స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఈనెల 19న జరిగనున్న విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా బుధవారం కెపిహెచ్బి కాలనీ 1వ రోడ్ లోనీ సితార హొటల్లో ముఖ్య నాయకులతో కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో వీలైనంత త్వరగా కమిటీలు నియమించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి రెండు డివిజన్లకు కలిపి త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ మతపరంగా జనాభాను విడదీయడం అవసరం లేదని అది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కాదన్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు ప్రతి ప్రయోజనాల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయంమే లక్ష్యంగా పోరాడాలని సూచించారు. ఈ సమావేశంలో టీపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, ఆయా డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.





# టీచర్స్ కాలనీలో బోరుబావి ప్రారంభోత్సవం...

## సొంత నిధులతో బోరు వేయించిన గున్నాల కృష్ణారెడ్డి - స్విచ్ ఆన్ చేసిన అరుణోదయ క్లబ్ ప్రెసిడెంట్ పాండురంగా రెడ్డి

**శంకర్‌పల్లి ఎప్రిల్ 18 (వెలుతురు):** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో నూతన బోరుబావి ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ బోర్ బావిని కాలనీ వాసుల సౌకర్యార్థం గున్నాల క్రిష్ణారెడ్డి తన సొంత నిధులతో వేయించారు.

ఈ బోరుబావికి మోటారును సంకేపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ఎం నర్సింలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బోరు బావిని బుధవారం రోజున శంకర్ పల్లి అరుణోదయ క్లబ్ ప్రెసిడెంట్ జూలకంటి పాండురంగా రెడ్డి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంకర్ పల్లి మాజి ఉప సర్పంచ్ సాత ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ చంద్రమౌళి మరియు టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ రామచందర్ హాజరయ్యారు.

### కాలనీవాసుల సౌకర్యార్థం బోరు వేయించడం అభినందనీయం : పాండురంగారెడ్డి

టీచర్స్ కాలనీ వాసుల సౌకర్యార్థం తన సొంత నిధులతో గున్నాల క్రిష్ణారెడ్డి బోరు వేయించడం అభినందించదగ్గ విషయమని శంకర్ పల్లి అరుణోదయ క్లబ్ ప్రెసిడెంట్ జూలకంటి పాండురంగా రెడ్డి పేర్కొన్నారు. తోటి కాలనీవాసుల, నీటి సమస్యను గుర్తించి, ఆ నీటి సమస్య రాకుండా ఉండేందుకు తన సొంత నిధులతో బోరు వేయించిన గున్నాల క్రిష్ణా రెడ్డికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. వేసవికాలంలోనే కాదు, ఏ కాలంలోనూ నీటిని వృధా చేయరాదని, భవిష్యత్ తరాలకు నీరును అందించాలంటే ఇప్పటి నుంచే మనమందరం నీటిని పొదుపుగా వాడి, వృధా కాకుండా చూడాలని పాండురంగా రెడ్డి సూచించారు. బోరుబావికి మోటారును ఏర్పాటు చేసిన న్యాయవాది నర్సిములును కూడా పాండురంగా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ జనరల్ సెక్రెటరీ సంజీవ రావు, లక్ష్మయ్య తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

- అప్పం శ్రావణ్ కుమార్

**జహీరాబాద్, 18 ఏప్రిల్, వెలుతురు :** లోక్ సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జహీరాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అప్పం శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు. ఈ మేరకు పట్టణంలోని పదో వార్డులో ఇంటింటి ప్రచారాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం నిర్వహించారు. జహీరాబాద్ లోక్ సభ స్థానంలో బీజేపీని గెలిపించడం అంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడమేనని శ్రావణ్ అన్నారు. గత పదేళ్ళలో జహీరాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, రహదారుల అభివృద్ధి, పట్టణ, పల్లె అభివృద్ధి కార్యక్రమాలకు మోడీ ప్రభుత్వం వందల కోట్ల నిధులు ఇచ్చింది గుర్తు చేశారు. దీపం పథకం, ప్రధాన మంత్రి భీమా పథకాల ద్వారా చాలా మంది పేదలు లబ్ధిపొందిన విషయాన్ని తెలియజేశారు. దేశాన్ని ప్రగతి పథంలో నడపడం కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ - ఎన్డీయే ప్రభుత్వానికి సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. కాబట్టి వికసిత భారత్ ఆకాంక్షను సాకారం చేయడానికి, ప్రజా సంక్షేమం సాధ్యం చేసేందుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలని కోరారు. అబ్ కీ బార్ 400 పార్ నినాదంతో మనమంతా ముందుకు సాగుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి పాళింకార్ సంతోష్, అర్చన సారడ, కె.శోభారాణి, రాజు యాదవ్, రిషబ్ రాజ్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, బర్ల వీరన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








# ప్రజలకు నేను అండగా ఉంటానంటున్న గుర్రం మచ్చలు

**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 18 :** సంగారెడ్డి జిల్లా :- నిజాంపేట్ మండలంలోని నాగర్ గ్రామం నేను అలా కాకుండా అడ్డుకోవడానికి నేను పార్లమెంటుకి వెళ్లి ప్రతి బిల్లు పైన మాట్లాడాలని ఆశతోనే నేను ఎంపీగా పోటీ చేస్తున్నాను మీకు తెలుసు మన ఎంపీల గురించి ఇదివరకు మీరు గమనిస్తే సురేష్ గాని ఇద్దరు 15 ఇలాంటి సమస్యల పైన కూడా వాళ్ళు మాట్లాడలేకపోయారు పార్లమెంట్లో ఏనాడు మన ప్రాంత సమస్యల మీద గాని దేశ సమస్యల మీద గాని ఎలాంటి అవగాహన లేరు ఎప్పుడు మాట్లాడడానికి సాహసం చేయడం లేదు వైద్యసైకిల్ స్వలాభం కోసమే వందల కోట్లు ఇక్కడ ఎన్నో రకాల పనులు చేయడం జరుగుతుంది.

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఇక్కడ ఎన్నో రకాల పంటలు కాకుండా కొన్ని కొన్ని ప్రాంతాలలో అల్లం వండుతుంది ఇంకా రకరకాల వాణిజ్య పంటలు కూడా పండుతాయి ఇవన్నీ పంటలకు సంబంధించిన అనుబంధ పరిశ్రమలను మన ప్రాంతంలో నెలకొల్పి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ అవకాశాలు కలుగజేయడం జరుగుతుంది.

అంతేకాకుండా పరిశ్రమలను కూడా నేను గ్రామ గ్రామాన నెలకొల్పి మన గ్రామీణ మహిళలకు కూడా నేను ఉపాధి అవకాశాలు సేవ చేస్తూ జీవితాంతం మీకోసమే నేను పని చేస్తూ ఉంటానని కూడా ప్రమాణం చేస్తున్నాను.



## రంగారెడ్డి జిల్లాలో మొదటి రోజు

# మూడు నామినేషన్లు

**రాజేంద్రనగర్ (వెలుతురు):** లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైనది. చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం సంబంధించి మొదటి రోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని జిల్లా రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు. సోషలిస్టు పార్టీ ఇండియా పార్టీ అభ్యర్థిగా బి వెంకట్ రమేష్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ ముస్తాఫా రిజ్వాన్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా పాలమాకుల మధులు ఒక్కొ సెట్ చొప్పున రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్లు వేశారని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.

## విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..

**శేర్లింగంపల్లి వెలుతురు:** అన్ని దానాల్లోకి విద్యాదానం గొప్పదంటారు పెద్దవాళ్లు. అలాంటి విద్యకు ఇప్పటికీ ఎంతోమంది పేదవాళ్లు దూరమవుతున్న పరిస్థితి. అలాంటి వారి విద్యకు పేదరికం అడ్డుకాదని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహకారం అందజేశారు. డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కు చెందిన సీనియర్ నాయకుడు కొత్తపల్లి యాదగిరి ఇద్దరి చిన్నారులు ఎల్లమ్మబండ మోంటెసరీ స్కూల్ లో



రెండోవ తరగతి, ఆరోవ తరగతి చదువుతున్నారు. చిన్నారుల స్కూల్ ఫీజు నిమిత్తం కార్పొరేటర్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ చేతుల మీదుగా డివిజి ట్రస్ట్ ద్వారా 40,000/- రూపాయల చెక్కును కాంగ్రెస్ నాయకులతో స్కూల్ యాజమాన్యానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, నగేష్, సుధాకర్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ అసెంబ్లీ ఓబిసి మోర్చా కన్వీనర్‌గా

# నియమితులైన బండి వెంకటేష్

**జహీరాబాద్, 18 ఏప్రిల్, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అసెంబ్లీ ఓ బి సి మోర్చా కన్వీనర్ గా బండి వెంకటేష్ ను నియమిస్తూ సంగారెడ్డి జిల్లా ఓ బి సి మోర్చా ప్రెసిడెంట్ శివాజీ రావు పాటిల్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై జహీరాబాద్ అసెంబ్లీ ఓ బి సి మోర్చా కన్వీనర్ బండి వెంకటేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అసెంబ్లీ ఓ బి సి మోర్చా కన్వీనర్ నియమించినందుకు సంగారెడ్డి జిల్లా ఓ బి సి మోర్చా ప్రెసిడెంట్ శివాజీ రావు పాటిల్ కు, బీజేపీ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతానికి, బిజెపి ఓబీసీ మోర్చా పటిష్టతకు తనవంతు కృషి చేస్తామని తెలియజేశారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీ బీ పాటిల్ గెలుపే దిశగా పనిచేస్తామని అన్నారు.



## గ్రామాలలో ఇంటింటికి బిజెపి ప్రచారం నిర్వహించిన నాయకులు

**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 18 :**

మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ మూసాపేట్ బూరుగుపల్లి కోలపల్లి ఇసుక పాయల తండ.. కట్టెల వెంకటాపురం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో గురువారం పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి నాయకులు కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు.. గత పది సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి మోడీ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ మరోసారి బిజెపిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.. జహీరాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రవణ్ కుమార్ గంగారెడ్డి రాజు బాబు నాయక్.. సుభాష్ .. భాను.. శ్రీహరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# రాముడికి మేం భక్తులం కాదా...?

### మానకొండూరులో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కృషి చేసిన కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు..

### మీ అందరి సహకారంతో కవ్వంపల్లి 30 వేల మెజారిటీ తో గెలిపించారు

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

**కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 18:** మానకొండూరు నియోజకవర్గం అలుగునూరు లోని ఉన్నతి కన్వెన్షన్ లో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ , వెలిచాల రాజేందర్ ,ఇతర ముఖ్య కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు..

### సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ

మానకొండూరులో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కృషి చేసిన కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు..మీ అందరి సహకారంతో కవ్వంపల్లి 30 వేల మెజారిటీతో గెలిపించారు.. మీ నియోజకవర్గంలో 316 బూత్‌లు ఉన్నాయి..ఆ బూత్‌లలో మెజారిటీ రావాలి..నా దగ్గర ఉన్న 300 బూత్‌లలో 240 బూత్ లలో మెజారిటీ వచ్చింది..40 బూత్ లలో రాలేదు..

మన నియోజకవర్గానికి మన ఎంపి ఏం చేశారు..బీజేపీ ఏం చేశారు..

మన ఎంపి కనీసం గ్రామాల్లోకి కూడా రాలేదు..నేను ఎంపిగా ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో తిరిగాను..మరి ఈ ఎంపి పొలమపల్లి లాంటి పెద్ద గ్రామానికి మండల కేంద్రాలకు కూడా రాలేదు ...బీజేపీ ఈ రాష్ట్రానికి ,ఈ జిల్లాకి ,ఈ నియోజకవర్గానికి ఏం చేసిందని చర్చ చేయండి..మీ బూత్ లలో ఓడించడం ప్రారంభించండి .

ఈ జిల్లా కానీ వ్యక్తి వినోద్ కుమార్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావన్నారు. పార్లమెంట్‌లో నువ్వేం మాట్లాడవు.. నేనేం మాట్లాడనో చర్చ చేద్దాం రా..

పార్లమెంట్‌లో వినోద్ కుమార్ ఉండాలట..మేము 5 సంవత్సరాల్లో ఏం చేశామో ధైర్యంగా చెప్పుకునే హక్కు ఉంది. మొన్న కూడా అధికారంలోకి రాగానే ఆర్టీసిలో మహిళకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. 500కి గ్యాస్ అందిస్తున్నాం..,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తాం.. వరి కి మద్దతు ఇస్తాం..నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని మాట్లాడుతున్నారు..60 వేల కొట్ల అప్పు ఉన్న తెలంగాణ నీ 7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా చేర్చారు. బీజేపీ, బిఅరెస్ పై చర్చ జరిగితే వాళ్ళు ఎం చేశారు చెప్పండి.. రాముడి కి మేం భక్తులం కాదా...? అందరం రామ నవమి కళ్యాణం లో పాల్గొన్నాం..మేం హిందువులం కాదా..?అందరి జన్మ గురించి తల్లుల గురించి మాట్లాడిన నీచ స్థాయి బండి సంజయ్‌ది. నువ్వు పుట్టినవని నర్స్ చెప్తే కానీ తల్లికి తెలియదు అని చెబుతున్నాడు.. కేంద్ర ప్రభుత్వం నుండి దేవాలయాలకు నిధులు తెచ్చే ప్రసాద్ స్కీమ్ ఉంది.. మరి నీ నియోజకవర్గంలో ఉన్న వేములవాడ, కొండగట్టు, ధర్మపురి ఆలయాలకు నిధులు ఎందుకు తేలేదు ...వినోద్ కుమార్ ,బండి సంజయ్, పొన్నం ప్రభాకర్ 5 సంవత్సరాలు ఎంపి గా ఉన్నాం.. నేను తిరుపతి కి రైలు తెచ్చా..పాస్ పోర్ట్ తెచ్చా.. కేంద్రీయ విద్యాలయాల తెచ్చా..మోడల్ స్కూల్ లు తెచ్చా..హాస్పిటల్ లు తెచ్చా..మరి మీరు ఈ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలి..మీ ఊర్లలో మీరు మీ బూత్‌లో మెజారిటీ తెచ్చుకోవాలి.. మొన్నటి ఎన్నికల్లో 30 వేల మెజారిటీ వస్తే... ఇప్పుడు 50 వేల మెజారిటీ రావాలి.. ప్రతి బూత్ నీ ఏబీసీడీ కేటగిరి చేస్తాం..70 శాతం ఓట్లు తెచ్చుకున్న ఏ బూత్ అయినా మీరు అభివృద్ధికి పనులు అడగండి..బిఆరెస్ నాకౌట్ లోనే ఔట్ అయిపోయింది..కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న నలుగురం ఎమ్మెల్యేలము కలిసి ఉన్నాం.. మీకు ఏ ఆపద వచ్చిన మీకు అండగా ఉంటాం. 10 సంవత్సరాలు ప్రధాని గా చేసిన నరేంద్ర మోడీ ఫోటో పెట్టుకొని ఓట్లు అడగని వాళ్ళు, ఎంపిగా 5 సంవత్సరాలు చేసిన వారు కూడా ఫోటో పెట్టుకొని ఓట్లు అడిగే పరిస్థితి లేదు..316 బూత్ లలో మెజారిటీ రావాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సన్నాహక సమావేశాలు నడుస్తున్నాయి.. ప్రతి మండలంలో మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తూ మీ వద్దకు వస్తాం. నేను జిల్లా లీడర్ నీ..రాష్ట్ర స్థాయి లీడర్ అని..ఎన్నికల్లో ఏ పోస్ట్ ఉండదు.. మీ బూత్ లలో ఎన్ని ఓట్లు తెచ్చుకుంటారు మీరే మొగొల్లు ..కరీంనగర్ లోక్ సభ గొంతు రాహుల్ గాంధీ కి వినిపించాలి. దేశంలో విద్వేషాలు పోవాలి. ప్రేమ పెరగాలి పారదర్శకమైన డెమోక్రాటిక్ పాలన రావాలని రాహుల్ గాంధీ గారు కోరుకుంటున్నారు.. అటువంటి వారిని ప్రధానిగా చూడాలి.. ఇందిరమ్మ దేశం కోసం ప్రాణాలు ఒదిలింది..దేశ నిర్మాణం కోసం మనం ప్రారంభించిన అనేక పరిశ్రమలు.. ఇప్పుడు ఆదాని, అంబానీ లకు అమ్ముకుంటున్నాడు.. బాండ్ల రూపంలో అవినీతి చేస్తున్నారు..శరత్ చంద్ర రెడ్డి బాండ్ల రూపంలో 500 కోట్లు ఇస్తే ఆయనకు బెయిల్ వచ్చింది .బాండ్ల రూపంలో వేల కోట్ల అవినీతి జరిగింది ...మీ గ్రామాల్లో ఎక్కడ కూడా బయటపడకుండా ఎదుటివారిని అధిగమించాలి..వడ్ల కొనుగోలు కు సంబంధించి ఏ సమస్య అన్న మీ ఎమ్మెల్యేల దృష్టికి తీసుకురండి..ముఖ్యమంత్రి చెప్పినట్టు ఎక్కడా అవినీతి కి ఆస్కారం లేదు..బీజేపీ వాళ్లు పంచుతున్న పాంపులేట్‌లో ఇప్పటికీ హామీలు నెరవేర్చము.. వాళ్ళు కనిపిస్తే దంచండి..ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన కార్యకర్త లకు దిశా నిర్దేశం చేసారు.

### వెలిచాల రాజేందర్ రావు నంబర్ వన్ టీ 20 ప్లేయర్ - పొన్నం ప్రభాకర్..

కరీంనగర్ అభ్యర్థి ఇంకా ప్రకటించలేదు నా పేరును పరిశీలిస్తున్నారు..ప్రవీణ్ రెడ్డి నాకు మిత్రుడు అనుచరుడు మాజీ ఎమ్మెల్యే అర్హుడే,తీన్మార్ మల్లన్న బలహీన వర్గాల బిడ్డ అర్హుడే. టికెట్ ఎవరికి వచ్చిన అందరం కలిసి పని చేయాలి..బిఆర్ఎస్ నీ బొంద పెట్టాం..ఇప్పుడు బీజేపీ ప్రజాస్వామ్యాన్ని కుని చేస్తుంది..

110 డాలర్లు ఉన్నప్పుడు పెట్రోల్ 68ఉండే..ఇప్పుడు 80 డాలర్లు ఉన్న పెట్రోల్ 110 ఉంది..

నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి..రాంనాథ్ కొవింద్ ప్రెసిడెంట్ గా ఉన్న.. ఆయన దళిత వర్గానికి చెందిన వారి..వారిని పూరీ జగన్నాథ్ టెంపుల్ కి లోపలికి రానివ్వలేదు..ఇప్పటి రాష్ట్రపతి మూర్ము నిల్చుంటే మోడీ కూర్చొని ఉన్నారు..అది మోడీ బడుగు బలహీనవర్గాలకు ఇచ్చే అమర్యాద . రేవంత్ రెడ్డి నేతృత్వంలో పొన్నం ప్రభాకర్ గారూ కుల గణన తీర్మానాన్ని చేశారు..కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లలో ఇప్పటికే 5 గ్యారంటీ లను 3 నెలలోపు అమలు చేశాం..

ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు..దేశం మొత్తం రుణమాఫీ చేయడానికి పాంచ్ న్యాయ్ కాంగ్రెస్ హామీ ఇచ్చింది..

కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ హామీలను జనాల్లోకి తీసుకోవాలి..

ప్రతి ఒక్కరి ఖాతా లో 15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చారు ..

బీజేపీ హటావో భారత్ కి బచావో అనే నినాదాన్ని తీసుకెళ్దాం..

కాంగ్రెస్ సర్కార్ వస్తె డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది..

దాని వల్ల మరింత అభివృద్ధి సాధించవచ్చు..బండి సంజయ్ ఈ 5 సంవత్సరాల్లో కరీంనగర్ కి ఎం చేశారు.. సైనిక్ స్కూల్ వచ్చేది ,ఇంకో టెక్స్ టైల్ వచ్చేది..

బండి సంజయ్ కి చదువు లేదు,ఎవరి తో మాట్లాడడు,ఎవరి పోన్లు ఎత్తడు..కరీంనగర్ పరిధిలో ఉన్న ఆరు మున్సిపాలిటీ పరిధిలో 600 జనరల్ బాడి సమావేశాలు జరిగితే ఒక్క సమావేశానికి కూడా హాజరు కాలేదు..హైదరాబాద్ నుండి ట్రైన్ సిద్దిపేట వరకు వచ్చింది.. కరీంనగర్ వరకు తెచ్చే బాధ్యత బండి సంజయ్ ది..నాకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే సైనికుడి లాగ పనిచేస్తా..అభ్యర్థి ఎవరైనా గేలిపించుకుంటాం..నేను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అయితే 3 సంవత్సరాల్లో కరీంనగర్ వరకు ట్రైన్ కంప్లీట్ చేస్తా..లేదంటే రిజైన్ చేస్తానన్నారు.

ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఉమ్మడి సమావేశం మానకొండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగింది..వచ్చే నెల 13 న జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం..ఇండియా కూటమి గెలుపు కోసం ,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి..4 నెలల క్రితం చైతన్యం తో టీఆర్ఎస్ నీ ఓడించాం..బీజేపీ కి హటావో..భారత్ కి బచావో అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం..ఎస్సీ ,ఎస్టీ,బీసీ ల కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొద్దం..గరీభి హటావో ద్వారా పేదరికం నీ తరిమిన పార్టీ .. ఉపాధి హామీ తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ .మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయిన తరువాత కరీంనగర్ 3 వ స్థానానికి పరిమితం అయింది..వరంగల్ బిఆరెస్ అభ్యర్థి ప్రకటన తరువాత నేను పోటీ చేయనని ప్రకటించారు.. అవినీతి అక్రమాల బయటకు వస్తుండడం తో పోటీకి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు..అవినీతి మయం చేశారు..బిఆర్ఎస్ పని అయిపోయింది..

బిఅరెస్ మద్దతు దారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలి..బీజేపీ నీ ఓడించాలి..బీజేపీ నల్లధనం తెచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు.. ఏ ఒక్క పేదవాడి ఖాతాలో 15 లక్షలు కాదు కదా 15పైసలు కూడా వేయలేదు..ఎన్నికలు వచ్చినప్పుడే మతాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు..

ఏటా 2 కోట్ల ఉద్యోగాలు అన్నారు..నిత్యావసర వస్తువుల ధరలు ,పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత గ్యారంటీ స్కీమ్స్ అమలు చేస్తున్నాం..500 కి గ్యాస్ ఇస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నాం..పేదల కోసం పాలించే ప్రభుత్వం వస్తుందని మేము ఊహించలేదని ప్రజలు అంటున్నారు..ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారు .రాజన్న ఆలయం ,కొండగట్టు అంజన్న ఆలయం కి ఏం చేశావ్...?నిధులు ఎందుకు తేలేకపోయావ్..పొన్నం ప్రభాకర్ ఎంపి గా ఉన్నప్పుడు పాస్ పార్ట్ కార్యాలయం , తిరుపతి కి రైలు వచ్చింది..ఈ ప్రాంతానికి ఈ 5 సంవత్సరాలు ఏమైనా చేశావా... ఈ ప్రాంతానికి ఏం చేశావో చెప్పాలి..

మాన కొండూరు నియోజకవర్గంలో 30 వేల మెజారిటీ తో కవ్వంపల్లి నీ గెలిపించారు..పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మంచి మెజారిటీ ఇవ్వాలి..పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి అయిన తరువాత కార్యక్రమాలు బాగున్నాయి .రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు..మణిపూర్ నుండి ముంబై వరకు పాదయాత్ర చేశారు.. 10 వేల కిలోమీటర్లు చేయడం ఎవరికి సాధ్యం కాదు..భారత్ జోడో ద్వారా అందరినీ ఏకం చేశారు..మహిళలకు ఉచిత ప్రయాణం,ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు చికిత్స అందిస్తున్నాం..ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించాం..నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు పక్కన పెడుతున్నారు..నరేంద్ర మోడీ బొమ్మ పక్కన బెట్టి రాముడి ఫోటో పెట్టి ఓట్లు అడుగుతున్నారు..

రాముడు ధర్మం వైపు..మన వైపు ఉంటారు..దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి ఉంటుంది..నరేంద్ర మోడీ మాకు మెడిసిన్ అంటున్నారు..ఏ మెడిసిన్ కి అయిన కాలపరిమితి ఉంటుంది.. నరేంద్ర మోడీ మెడిసిన్ పని అయిపోయింది .కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి..ఇంకా అభ్యర్థి ప్రకటన జరగలేదు..రేపటి లోపు వచ్చే అవకాశం ఉందన్నారు.

### కవ్వంపల్లి సత్యనారాయణ , మానకొండూరు ఎమ్మెల్యే , కరీంనగర్ డిసిసి అధ్యక్షులు

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇచ్చిన ప్రోత్సాహం నన్ను గెలిపించారు.. నేను ఇక్కడ ఉన్నానంటే మీరే కారణం..దారిలో ఓయసిస్ లాగ తిరుగుతుంటే దశ దిశ చూపెట్టినందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్న..మోడీ ఆకాశాన్నంటిన ధరలు భూమి మీదకి తెస్తానన్న ధరలు తెచ్చారా..నిత్యవసర వస్తువులు ,పప్పులు , ఉప్పులు పెరిగిపోతున్నాయి. బ్యారాల్ 50 డాలర్లు ఉంటే పెట్రోల్ డీజిల్ ఏమైనా తగ్గించరా...?గోద్రా అల్లర్ల లో ఉచకతో కోసారు..మణిపూర్ లో అల్లర్లు ,చర్చిల దహనం, అమ్మాయిల పై అత్యాచారం ,ఉచకతలు జరుగుతున్నాయి..అవినీతి పరులను ఉపేక్షించను అన్నాడు. కొత్తగా ఎలక్టొరల్ బాండ్లు తీసుకొచ్చాడు..కాంట్రాక్టు లు రావాలన్న బాండ్లు కొనాల్సిందే..

సుప్రీం కోర్టు ఎన్నికల బాండ్లను బయటపెట్టింది. .అందులో ఎవరు ఉన్నారు..సంస్థ పెట్టీ 3 సంవత్సరాలు కాకపోయిన బాండ్లు కొన్నారు..ఎన్నికల బాండ్ల రూపంలో వేల కోట్ల అవినీతి జరిగింది..ఎన్నికల్లోకి రాముడి నీ తీసుకొచ్చారు.

రామ రాజ్యం అంటే రాష్ట్రాలను కూల్చడమా..?బీజేపీ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుంది..ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. ఎన్నికల కోసం పట్టుదలతో పోరాడాలి..పోయిన ఎన్నికల్లో ఒక నియంత నీ బొంద పెట్టినం..ఈ ఎన్నికల్లో మరో నియంత డిక్టేటర్ నీ బొంద పెట్టాలి..



### మేడిపల్లి సత్యం,చొప్పదండి ఎమ్మెల్యే.

కరీంనగర్ పార్లమెంటు పరిధిలో నాలుగు అసెంబ్లీ స్థానాలు ఎలా గెలుచుకున్నమో ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో 7 స్థానాల్లో మెజారిటీ సాధించాలి..ఇక్కడ ఎమ్మెల్యే కాంగ్రెస్ ఉంది..ఎంపి కూడా కాంగ్రెస్ ఉంటే మరింత అభివృద్ధి సాధించావు .మొన్న బీజేపీ ఎంపి ఉంటే ఇక్కడ ఏం సాధించావు..

భవిష్యత్‌లో ఏం సంక్షేమం జరగాలన్న ,అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం..కవ్వంపల్లి సత్యనారాయణ సాధించినదానికంటే ఎక్కువ మెజారిటీ సాధించాలని కోరుతున్ననన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నేతలు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం
# సామాజిక శక్తులు ఐక్యం కావాలి

### సామాజిక న్యాయాన్ని సమాధి చేసిన బిజెపి : డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

**పెద్దపల్లి జిల్లా వెలుతురు ఏప్రిల్ 18:** సామాజిక న్యాయాన్ని సమాధి చేసే దిశగా బీజేపీ పాలన సాగుతున్నది. దేశంలోని నవరత్నాల వంటి ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నది అని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్ )పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో 2024 పార్లమెంట్ ఎన్నికలు-సామాజిక శక్తుల కర్తవ్యం అనే అంశం పైన జిల్లా సదస్సు స్వాగత్ ఫంక్షన్ హాల్ లో కోడం స్వామి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన ఏడున్నర దశాబ్దాల తర్వాత కూడా దళితుల సాధారణ పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. 58శాతం దళితులకు భూమిలేదు.మోడీపరిపాలనలో దళితులను పెద్దసంఖ్యలో అభివృద్ధి పేరుతో వారి భూముల నుండి బలవంతంగా వెళ్ళగొడుతున్నారు. స్వంత భూములున్న 50శాతం దళితులకు సాగునీటి సౌకర్యాలు లేవు. సాధారణ జనాభాలో 33.3శాతం జనాభాతో పోల్చినప్పుడు 65.8శాతం దళితులు పేదరికంలో జీవిస్తున్నారు, ఇది చాలా తీవ్రమైన పరిస్థితి.

ఎస్సీలలో అక్షరాస్యతా రేటు కేవలం 66శాతంగానే ఉంది. అంటే జాతీయ సగటు రేటు 73శాతం కంటే కూడా తక్కువగా ఉంది.అంతే కాకుండా 2022 నాటికి ఎస్సీలలో నిరుద్యోగ రేటు 8.4 శాతంగా చాలా ఎక్కువగా ఉంది.ఎస్సీలలో అసంఘటిత రంగ కార్మికులు చాలా ఎక్కువగా 84శాతంగా ఉన్నారు.ఈ గణాంకాలు మోడీ నాయకత్వంలోని మతతత్వ, కార్పోరేట్ ప్రభుత్వం దళిత వ్యతిరేక,పేద ప్రజల వ్యతిరేక స్వభావాన్ని తెలియజేస్తుంది. ప్రయివేటురంగంలో రిజర్వేషన్లు ఉండవు. రిజర్వేషన్లు కోల్పోతే సామాజిక న్యాయముండదు. కేంద్ర బీజేపీ సర్కార్ నూతన విద్యా విధానం పేరుతో ఉన్నత విద్యకు అట్టడుగు పేదలను దళితులను దూరం చేసే కుట్రకు ఒడిగట్టింది. నూతన విద్యా విధానంలో రిజర్వేషన్లు ఉండవు. మేనేజ్‌మెంట్ కోటాలోనే ప్రతిఒక్కరూ చేరాల్సిందే. కోట్ల రూపాయలు ఉన్నవారే ఉన్నత చదువు కొనుక్కుంటారు. దళితులకు ఉన్నత విద్య దక్కకుండా చేస్తున్నది. బీజేపీ ఈ పదేండ్ల కాలంలో దళితులపైన 300 రెట్లు దాడులు,దౌర్జన్యాలు పెరిగాయి. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా అభద్రతలో జీవిస్తున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో ఇచ్చిన లెక్కల ప్రకారం 2018 నుంచి దళితులపై అత్యాచారాలలో బీజేపీ పాలిత రాష్ట్రాలు ముందు పీఠినే ఉన్నాయి.

2014 -15 నుండి 2019-20 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దళితులకు 7.51 లక్షల కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా, కేవలం 20.8శాతం మాత్రమే కేటాయించింది 2017-18 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని రద్దు చేసింది. 2019-20 నుంచి 2023-24 సంక్షేమ పథకాలలో కేవలం 10.6శాతం మాత్రమే దళితులకు కేటాయించింది. ఇందులో 3.3శాతం మాత్రమే ఖర్చు చేసింది. దళితులు అక్షరాస్యతలో సైతం నేటికీ వెనుకబడి ఉన్నారు.

దేశం సగటు 73శాతం ఉండగా దళితుల్లో 66శాతం ఉన్నట్లుగా పేర్కొన్నారు. నూటికి 60 శాతం మంది దళితులకు గుంట భూమి లేదు. దళితుల్లో 2022 నాటికి నిరుద్యోగ రేటు 8.4 నమోదయింది. బీజేపీ మతం ప్రాతిపాదికగా దేశాన్ని ఏలాలనుకుంటోంది. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని అమలు చేయజూస్తోంది. మరోసారి ఎన్నికైతే మతం తప్ప ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం ఇవేమీ ఉండవు. ఫలితంగా దేశం అధోగతి పాలవడం ఖాయం. ఈ పాలన ఇలాగే కొనసాగితే విద్వేషాలు, ఉద్రిక్తతలు, అల్లర్లు, మానవ మారణహోమం తప్ప ఏమి మిగలదు. అందుకే మతోన్మాద శక్తుల్ని అధికారానికి దూరం చేయడం, రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే ప్రజాస్వామిక వాదుల కర్తవ్యమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ నాయకులు కోడేం స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి కందుకూరి రాజారత్నం, రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేష్, టీ. రమేష్ కుమార్, ఏం. ఏ గౌస్, నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య, మహిళ నాయకురాలు అసాల రామ, శనివారపు చంద్రశేఖర్, రేడపాక మొగిల్ లక్ష్మన్, మారుపల్లి రవి కుమార్, శణిగరపు చేంద్ర శేఖర్, జాడి ఆంజనేయులు, గొలి చంద్ర శేఖర్ దాసారపు రాజేంద్ర ప్రసాద్, జనగాం జగదీశ్, రాజయ్యతో పాటు ప్రజానాట్య మండలి కళాకారులు సంబోధు కొమరయ్య మల్లేష్ టీం పాటలు ఆలపించారు.

# ప్రతీ ఒక్క ఓటర్‌ను కలవాలి...

### రెట్టింపు మెజారిటీతో బండిని గెలిపిద్దాం.
### బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ.

**తిమ్మాపూర్ మండలం వెలుతురు ఏప్రిల్ 18:** గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ ప్రతీ ఒక్క ఓటర్ ను కలవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన జయశ్రీ మాట్లాడుతూ భారత దేశ సంక్షేమం కోసం నరేంద్ర మోదీ అమలుచేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు వివరించాలని కోరారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులను కూడా వివరించాలని పేర్కొన్నారు. దేశ భవిష్యత్ కోసం మోదీ చేస్తున్న కార్యక్రమాలను గ్రామాల్లోని వివిధ పార్టీలకు సంబంధించిన వారికి వివరించి వారిని కూడా బీజేపీ కి ఓటు వేసేలా సంసిద్ధులను చేయాలని కోరారు.గతంలో సాధించిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లను సాధించి బండి సంజయ్‌ను ఎక్కువ మెజారిటీ తో గెలిపిద్దామని అన్నారు.బీజేపీలో చేరడానికి సుముఖంగా ఉండేవారితో మాట్లాడి పార్టీలోకి చేర్పించుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కార్యకర్తలకు పని విభజన చేసి బూత్ ను పటిష్టపరచాలని కోరారు.

నేదునూర్ గ్రామానికి సంబందిం చిన బిసి యువజన మండల అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు కాల్వ మల్లేశంకు కండువా కప్పి పార్టీ లోకి చేర్చు కున్నట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.




ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కోమల ఆంజనేయులు, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మాజీ ఎంపీపీ దొంగల రాములు,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి,సాయిని మల్లేశం,అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, వివిధ మండలాల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, నగునూరి శంకర్,రాపాక ప్రవీణ్,ఎనుగుల అనిల్,కొలిపాక రాజు,జిల్లా నాయకులు మియ్యాపురం లక్ష్మణాచారి,మావురపు సంపత్,ఎర్రోజు లక్ష్మణ్,కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బామాండ్ల రాజు, పున్నం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల సిబ్బంది
# నిర్లక్ష్యం ప్రశాంత్ మరణానికి కారణం

### - మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ నేషనల్ కో ఆర్డినేటర్ ఆర్ వెంకట రెడ్డి

**యదాద్రి భువనగిరి జిల్లా వెలుతురు ఏప్రిల్ 18:** మంగళవారం నాడు కొడుకు చనిపోయిన దుఃఖం లో ఉన్న కుటుంబ సభ్యులను పోలీసులు అతి ఉత్సాహంతో సమస్యను బయటకు తెలియకుండా చేయాలని రాత్రి 11 గంటలకు రోడ్డు మీద పడేసి వారి బ్యాగులను విసిరేసి దౌర్జన్యంగా ప్రశాంత్ డెడ్ బాడీ నీ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆ రాత్రి ప్రశాంత్ తల్లి,తాత, అత్తమ్మలను చాలా ఇబ్బందులకు గురి చేశారు. బ్యాగులో ఆసుపత్రి ఖర్చులకు తెచ్చిన 76 వేలు రూపాయలు కూడా లేవనీ ప్రశాంత్ తండ్రి మహేష్, మామ సురేష్ చెప్పారని మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ నేషనల్ కో ఆర్డినేటర్ ఆర్ వెంకట రెడ్డి తెలిపారు.

గురువారం రోజున ప్రశాంత్ స్వగ్రామం గ్రామం యదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల ములోని జుబ్లక్ పల్లి గ్రామం సందర్శించి ప్రశాంత్ కుటుంబ సభ్యులను కలిసి వివరాలు తెలుసుకోవడం జరిగిందని వెంకట్ రెడ్డి తెలిపారు. వెంకట్ రెడ్డి తో పాటు సునీత, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు వెంకటేష్, మల్లన్న తదితరులతో ప్రశాంత్ కుటుంబ సభ్యులను కలిసి మరణానికి దారితీసిన పరిస్థితులని తెలుసుకున్నారు.

స్కూల్ సిబ్బంది కుటుంబ సభ్యులను అవమానించిన తీరు ఆ తల్లి ఏడుస్తూ చెపుతుంటే మాకు కూడా దుఃఖం ఆగలేదనీ వారన్నారు. మీ పిల్లల నైతే ఇలాగే చేస్తారా? మంది పిల్లలు అనేగా ఈ నిర్లక్ష్యం అని దుఃఖంతో ప్రశాంత్ తల్లి అన్నారనీ వెంకట్ రెడ్డి తెలిపారు. భువనగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి విద్యార్థి ప్రశాంత్ ఫుడ్ పాయిజాన్ తో చనిపోవడం ఏమాత్రం క్షమించ లేని నేరం ఎం వీ ఎఫ్ నేషనల్ కో ఆర్డినేటర్ వెంకట్ రెడ్డి అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం ప్రశాంత్ మరణానికి కారణం అని, అస్వస్థత కు గురి కాగానే ఎమర్జెన్సి అని గుర్తించక పోగా దాచిపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం అని అన్నారు.

దుఃఖంలో ఉన్న కుటుంబం పై పోలీసులు దౌర్జన్యం చేయడం కూడా దారుణమైన విషయం అని వారు అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరుగకుండా పటిష్ఠమైన విధానాలు ప్రభుత్వం రూపొందించాలని, ప్రశాంత్ కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవాలని వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎన్ ఆర్ ఐ గుర్రపు మచ్చేందర్

**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 18:** మెదక్ జిల్లా శంకరంపేట మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది వారితోపాటు అంజిరెడ్డి, శ్రీను, అభి పవర్, రవి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ మండల బిజెపి కమిటీని ప్రకటించిన అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

**వెలుతురు న్యూస్, నారాయణపూర్:** సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి పూర్తి కమిటీని అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ప్రకటించారు.బిజెపి మండల ఉపాధ్యక్షురాలుగా కట్కూరి లక్ష్మి వెంకటేష్ గౌడ్ (సర్వేలు), బిజెపి మండల కోశాధికారిగా ఊడుగు నాగరాజు గౌడ్ (గుడిమల్కాపురం)ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా సుర్వి వెంకటేష్ గౌడ్,బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా కోడూరి బీరయ్య కురుమ (కొత్తగూడెం),దళిత మోర్చా మండల కన్వీనర్ గుండెపంగ బిక్షపతి (వావిళ్లపల్లి),గీతా సెల్ మండల కన్వీనర్ గా వీరమల్ల వెంకటేష్ గౌడ్ (సర్వేల్),చేనేత సెల్ మండల కన్వీనర్ గా ఏలే నరసింహ (నారాయణపురం), కో-కన్వీనర్ ఆనందపు నాగరాజు (పుట్టపాక),బిజెపి మండల కార్యవర్గ సభ్యులుగా ముక్కెర్ల లింగస్వామి యాదవ్, కుక్కల వెంకన్న ముదిరాజ్, చిరగోని వెంకన్న ముదిరాజ్, వల్లపు నగేష్ యాదవ్,గూడెల్లి బాలరాజు,చెరుకు నరసింహ గౌడ్,గంగాదేవి సైదులు ముదిరాజ్,జాజుల రాజు గౌడ్, కట్కూరి లక్ష్మణ్ గౌడ్,ఓర్సు విజయ్ కుమార్.

## భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో
# ఇంటింటి ప్రచారం

### బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్


**వెలుతురు న్యూస్ రామన్నపేట:** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ మధుకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కొమ్మాయగూడెం గ్రామంలో 40 వ బూతులో భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారి గెలుపు కొరకై ప్రచారం నిర్వహించడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడు




గోపగోని అశోక్ గౌడ్ శక్తి కేంద్రా ఇంచార్జ్ వీరమల్ల వీరేష్ గౌడ్, శంకర్ రెడ్డి, నరసింహ గౌడ్, వెంకటేష్ గౌడ్, శివ గౌడ్, నవీన్ గౌడ్, మచ్చ మహేష్ యాదవ్, మోరే రాజయ్య, ఆకిటి వేణు, ఐలాపురం అశోక్, బెల్లి లింగస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం అంగన్వాడి కేంద్రంలో
# సంవత్సర వార్షికోత్సవం

**నారాయణపూర్, వెలుతురు న్యూస్:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 1వ,ఒకటవ అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవ కార్యక్రమాలు సూపర్వైజర్ కే. శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా చిన్నపిల్లలు వారి



తల్లులు పాల్గొన్నారు. 4నాలుగు,నుండి 5ఐదు,సంవత్సరాల పిల్లల చదువుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జయమ్మ, జమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## బస్తీకి దూరంగా విద్యుత్ పోల్స్ పాతాలి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:** వెంకట్ స్వామి నగర్ స్లమ్ పకానా ఉనా ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ దగ్గర కొత్త ఎలక్ట్రికల్ పోల్స్ స్లమ్ కి అనుకోని ఫిట్టింగ్ చియ్యడం జరుగు తుంటే బస్తీ వాసులు ఆందోళన పడి మన నాయకుడు రామన్ గౌడ్ గారికి కాల్ చేసి చెప్పాం జరిగింది , రామన్ గౌడ్ గారు ఆకడికి చెరు కొని ఎలక్ట్రికల్ అధికారులు తో మాట్లాడడం జరిగింది, ఆకాడ నీవా సేస్తునా పెడా ప్రజలకు మరియు పిలాలకు ఇబ్బంది కా కుండా పోల్స్ ఫిట్టింగ్ కోడి దురంగా చీయాలి అనే చేపడం జరిగింది, ధనితో ఎలక్ట్రికల్ సిబండి సరే చేపడం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాజ్ ఖాన్, శేఖర్, నదీమ్, అఖిల్ అహ్మద్, బస్తీ వాసులు పలుగొనడం జరిగింది.

## కవిత అరెస్ట్ ముమ్మాటికీ అక్రమమే

### కక్షతో ఇరికించారన్న కెసిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు):**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ముమ్మాటికీ అక్రమం అని పార్టీ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే కవితను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి కూల్చేందుకు బీఎల్ సంతోష్ ప్రయత్నించాడని కేసీఆర్ తెలిపారు. బీఎల్ సంతోష్‌పై కేసు నమోదు చేసి ఆయనకు నోటీసులు పంపామని కేసీఆర్ గుర్తు చేశారు. బీజేపీ కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర పోలీసులు వెళ్లారని తెలిపారు. ఈ క్రమంలోనే దుర్మార్గుడైన మోదీ.. బీఆర్ఎస్‌పై కక్ష కట్టారు. కవితపై ఎలాంటి కేసు లేదు.. కక్ష కట్టి అరెస్టు చేశారు. అందుకే కవితను కుట్రపూరితంగా మనీలాండరింగ్ కేసులో ఇరికించారని కేసీఆర్ స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్‌కు మరో షాక్

### బేతి సుభాష్‌రెడ్డి పార్టీకి రాజీనామా

### బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం

**హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు):** గులాబీ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీని ముఖ్యనేతలు వీడుతున్నారు. ఇప్పటికే చాలామంది నేతలు కారు దిగేశారు. కొందరు కాంగ్రెస్‌లోకి, మరికొందరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఉన్న కొద్దిమంది నేతలు కూడా లోక్‌సభ ఎన్నికలకు ముందు వెళ్లిపోవాలని డిసైడ్ అయిపోయారు. తాజాగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపారాయన. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి రాజీనామా వెనుక కారణాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ విషయంలో పార్టీ హైకమాండ్ ఎవరినీ సంప్రదించకుండానే లక్ష్మారెడ్డికి కేటాయించడమే దీనికి కారణంగా తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత కనీసం నియోజకవర్గాల నేతలను సంప్రదించకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడంపై ఆయన కాసింత ఆగ్రహంగా ఉన్నారు. దీనికితోడు ముఖ్యనేతలంతా కారు దిగిపోవడంతో ఇక ఆ పార్టీ పనైపోయిందని భావించారు. చివరకు రాజీన్నామా ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించారు.బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి. ఉద్యమ కారుడు ఈటెల రాజేందర్‌కు కమలం పార్టీ టికెట్ ఇచ్చిందని, ఆయనను గెలిపించేందుకు నిర్ణయించు న్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. బేతి బాటలోనే మరికొందరు నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వారంలో మరికొందరు నేతలు కారు దిగే ఛాన్స్ ఉందని అంటున్నారు.


## ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

### రైతులకు ఇబ్బంది రాకుండా చర్యలు

**సిద్దిపేట,ఏప్రిల్18(వెలుతురు):** జిల్లాలో అవసరమైన ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లను కొనుగోలు చేయనున్నారు. అయితే ధాన్యం సేకరణకు గన్నీ బ్యాగులు అవసరం ఏటా కనిపిస్తూనే ఉంది. ఇప్పటికే కోతలు మొదలు కాగా ఈ నెలాఖరు, మే నెలలో కేంద్రాల్లోకి ధాన్యం అధికంగా వస్తుంది. అప్పటివరకు గన్నీ బ్యాగులు సరిపడా లేకుంటే ధాన్యం లిఫ్టింగ్‌కు కష్టాలు తప్పేలా లేవు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్ల నుంచి పాత గన్నీ బ్యాగులను సేకరించనున్నారు. ఇవి ఇప్పటికే ఒకసారి ఉపయోగించినవి కావడంతో అందులో దెబ్బతిన్నవి ఉంటాయి. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యాన్ని కొంటామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. దీంతో యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో కొన్నాళ్లుగా నెలకొన్న అయోమయం నుంచి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. వారం రోజుల్లో కొనుగోలు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా వడ్ల కొనుగోలుపై దృష్టి సారించడంతో గన్నీ బ్యాగులకొరత నెలకొన్నది. జిల్లాలో నాట్లు ఆలస్యంగా వేయడంతో కొనుగోలు కేంద్రాలకు పది రోజుల తర్వాత నుంచే ధాన్యం పెద్దఎత్తున రావడం ప్రారంభమవుతుంది.
ప్రభుత్వం ఆగమేఘాల మీద ధాన్యం కొనుగోలు చేయాలని చూస్తున్నా ధాన్యం అధికంగా వస్తే లారీలోకి ఏవిధంగా లోడింగ్ చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేస్తే ఏ కేంద్రాలకు సరిపోయేలా లేవు. ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం అని అధికారులు అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపడతామన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కొనుగోలు సెంటర్లు

**జగిత్యాల,ఏప్రిల్18(వెలుతురు):** జిల్లాలో మరో పక్షం రోజుల తర్వాత కోతలు ప్రారంభం అయి, కొనుగోళ్లు ఊపందుకోనున్నాయి. ఈ క్రమంలో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం సేకరణలో గతంలో ఎదురైన సమస్యలు దృష్టిలో ఉంచుకొని సవాళ్లను అధిగమించేందుకు వీలుగా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పౌరసరఫరా శాఖాధికారి పేర్కొన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులను సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. అదేవిధంగా రా రైస్ మిల్లులు, రైస్ మిల్లుల నుంచి సైతం గన్నీ బ్యాగులను సేకరించాలని భావిస్తున్నారు. దీంతో సమస్యలను చాలా వరకు అధిగ మిస్తామని అధికారులు ధీమాతో ఉన్నారు.



ఎటువంటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కేంద్రాలు ఏర్పాటు చేసుకు నేందుకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పాటు ధాన్యం నాణ్యతను పరిశీలించేందుకు ఏఈ వోల ను వ్యవసాయ అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

## జిల్లాలో ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

**మంచిర్యాల,ఏప్రిల్18(వెలుతురు):** పంట చేతికి వచ్చేందుకు ఇంకా సమయం ఉన్నందున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.. ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాలకు అవసరమయ్యే గోనె సంచులు సమకూర్చే పనిలో నిమగ్నమయ్యారు. దొడ్డు రకం కొనేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున సకాలంలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు కృషి చేస్తామన్నారు.గత యాసింగితో పోలిస్తే గణనీయంగా వరిసాగు పడిపోయింది. యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లాలో ముందుగా సాగు చేసిన చోట అక్కడక్కడా వరి కోతలు ప్రారంభంకాగా, పూర్తిస్థాయిలో కోతలు చేపట్టేందుకు మరో 20 రోజులు పట్టే అవకాశాలు ఉన్నాయి.ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. కోతలు ఊపందుకునే సమయానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ఎన్నికల కోసమే కోటను వదిలి వస్తున్న జగన్

### బాబు, జగన్‌లతో రాష్టానికి ఒరిగిందేమీ లేదు

### కాంగ్రెస్ మాత్రమే ప్రత్యేకహోదా ఇచ్చి తీరుతుంది

### మడకశిర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు

### హంద్రీనీవాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు

### ఎన్నికల ప్రచారంలో షర్మిల విమర్శలు

**అనంతపురం,ఏప్రిల్18(వెలుతురు):**
వైఎస్ఆర్ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టు 90 శాతం పూర్తి అయిందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అధికారంలోకి వస్తే ప్రాజెక్టు పూర్తి చేసి 127 చెరువులకు నీళు ఇస్తామని చెప్పిన వైకాపా.. ఆ హామీని మరిచిందని విమర్శించారు. ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొస్తామన్నారని.. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. లెదర్ పార్కు హామీని సైతం మరిచారని ఆరోపించారు. మడకశిర నియోజకవర్గం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అనంతపురం జిల్లా మడకశిరలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు.
'ఏపీకి ప్రత్యేక హోదా సంజీవని లాంటిది. దానితో వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. కానీ ఈ విషయంలో భాజపా మోసం చేసింది. కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని భాజపా.. రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. ఏపీ గురించి పట్టించుకోని జగన్ అవసరమా? హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే. ఈ హామీని ఏఐసీసీ మేనిఫెస్టోలో కూడా పెట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 2.25 లక్షల ఉద్యోగాల భర్తీపై తొలి సంతకం చేస్తాం. ప్రతి మహిళ పేరు మీద రూ.5 లక్షలతో పక్కా ఇళ్లు నిర్మిస్తాం. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందిస్తాం. పెద్ద కోటలు కట్టుకొని అందులో ఉండే జగన్.. ఎన్నికలు ఉన్నాయని 'సిద్ధం' పేరుతో బయటకు వస్తున్నారు. ఏనాడైనా ప్రజల సమస్యలను ఆయన విన్నారా ? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడి పాలనలో ఎక్కడికి పోయిందని షర్మిల నిలదీశారు. ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారని... పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? అని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ కారిడార్ అన్నాడు. ఒక్క పరిశ్రమ రాలేదు. రఘువీరా హయాంలో భూ సేకరణ జరిగింది. భూములు ఉన్నా పరిశ్రమలు రాలేదు. లేదర్ పార్క్ అన్నాడు. మరిచారు. మడక శిర నియోజక వర్గం చుట్టూ రింగ్ రోడ్ అన్నారు...మరిచారు. గత 10 ఏళ్లుగా ఈ నియోజక వర్గాన్ని టిడిపి, వైకాపా మోసం చేసింది.హోదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. హోదా



విషయంలో బీజేపీ మోసం చేసింది. అయినా బీజేపీ తో బాబు, జగన్ పోటీలు పడి పొత్తులు పెట్టుకుంటున్నారు.
పొత్తులు, తొత్తులకు ఓటు వేయడం అవసరమా? బీజేపీకి గులాం గిరీ చేస్తున్నారు. బీజేపీకి బానిసలుగా మారారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని బీజేపీ రాష్ట్రంలో రాజ్యం ఏలుతుంది. బాబుకి ఓటు వేసినా బీజేపీకి వేసినట్లే. జగన్ కి ఓటు వేసినా బీజేపీ ఓటు వేసినట్లే. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బీజేపీ, బాబు, జగన్ లు ఈ రాష్ట్రానికి అవసరమా? హోదా ఇవ్వని, మోసం చేసిన ఈ పార్టీలు మనకు అవసరమా? ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో వస్తే మొదటి సంతకం భారీగా ఉద్యోగాల కల్పన మీదే ఉంటుంది. 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ మీదనే తొలి సంతకం. ప్రతి మహిళ పేరు మీద 5 లక్షలతో పక్కా ఇండ్లు కట్టిస్తం. ఏడాదికి పెద్ద మహిళకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తాం. వృద్ధులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఇస్తాం. గత 10 ఏళు బాబు, జగన్ పాలన చూశారు. కాంగ్రెస్ కి అవకాశం ఇవ్వండి. జాఖీ పాలన మళ్ళీ తీసుకువద్దాం.
ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారు. పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడు పాలనలో ఎక్కడ పోయింది దర్బార్? మడకశిర ఎమ్మెల్యేగా సుధాకర్ ను గెలిపించాలని, ఎంపీ గా సమద్ షాహిన్ ను గెలిపించాలని కోరుతున్నా' అని వైఎస్ షర్మిల అన్నారు.

## యూ ట్యూబర్‌కు పోలీసుల షాక్

### తప్పుడు వార్తలు ప్రసారం చేసినందుకు అరెస్ట్

**బెంగళూరు,ఏప్రిల్18(వెలుతురు):**
ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ లపై ఫిర్యాదులు పెరుగుతున్నాయి. పబ్లిసిటీ కోసం రీల్స్ చేసే యూట్యూబర్లు ఎక్కువగా ఇలాంటి న్యూస్ ను షేర్ చేస్తున్నారు. యూట్యూబర్లు తమ ఛానెల్ సబ్ స్క్రైబర్లను పెంచుకునేందుకు ఇలాంటి జిమ్మిక్కులు చేస్తున్నారు. అటువంటి వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తున్నారు పోలీసులు. తాజాగా తప్పుడు వార్తలు షేర్ చేసిన ఓ యూట్యూబర్ ను ఎయిర్ పోర్ట్ పోలీసులు అరెస్ట్ చేశారు.
పలుసెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. బెంగళూరులోని కెంపెగౌడ ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టులో 24 గంటలపాటు గడిపానని వీడియో రికార్డు చేసి సోషల్ మీడియాలో షేర్ చేసిన యూట్యూబర్ వికాస్ గౌడను పోలీసులు అరెస్ట్ చేశారు. యెలహంక కు చెందిన వికాస్ గౌడ ఏప్రిల్ 7న మధ్యాహ్నం 12.06 గంటల ప్రాంతంలో ఎయిర్ ఇండియా బెంగళూరు –చెన్నై టికెట్ కొనుగోలు చేసి ఎయిర్ పోర్టులోకి వెళ్లాడు. ఎక్కకుండా ఎయిర్ పోర్టు పరిసరాలు మొత్తం తిరిగాడు. అంతేకాదు మొబైల్ ఫోన్ లో వీడియో రికార్డు చేశాడు. ఏప్రిల్ 12 న వికాస్ గౌడ తన యూట్యూబర్



ఛానెల్ లో ఈ వీడియోను పోస్ట్ చేశాడు. తాను 24 గంటలు ఎయిర్ పోర్టులోనే గడిపానని.. ఎయిర్ పోర్టు మొత్తం తిరిగాను..నన్ను ఎవరూ పట్టుకోలేదు.. కనీసం చెకింగ్ కూడా చేయలేదు.. ఇది ఎయిర్ పోర్టు భద్రత సిబ్బంది లోపం అని షేర్ చేశాడు. 1.13 లక్షల మంది సబ్ స్క్రైబర్లను కలిగి ఉన్న వికాస్ గౌడ ఛానెల్ లో ఈ వీడియోను షేర్ చేసి ఎయిర్ పోర్టులో భద్రత లోపించింది రాశాడు. ఈ వీడియో అయిన తర్వాత ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ వింగ్ సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్ ఈ విషయాన్ని తెలుసుకొని ఏప్రిల్ 15న అతనిపై ఫిర్యాదు చేసింది. వికాస్ గౌడ తప్పుడు సమాచారం షేర్ చేశాడని ఫిర్యాదులో తెలిపింది. వికాస్ గౌడ్ కేవలం నాలుగైదు గంటలు మాత్రమే ఎయిర్ పోర్టులో ఉన్నాడు.. కానీ విమానంలో చెన్నైకి వెళ్లలేదు.. ఇది దేశీయ విమాన సంస్థ అయినందున ఇమ్మిగ్రేష న్ ద్వారా వెళ్లనవసరం లేదని ఎయిర్ పోర్టు సెక్యూరిటీ సిబ్బంది చెప్తున్నారు. పబ్లిసిటీ కోసమే వికాస్ గౌడ్ అలా చేశాడని తమ ఇన్వెస్టిగేషన్ లో తేలిందని పోలీసులు చెప్పారు.
వికాస్ గౌడపై ఐపీసీ సెక్షన్ 505, సెక్షన్ 448 కింద కేసు నమోదు చేశామన్నారు పోలీసులు.. సో.. యూట్యూబర్లు జర జాగ్రత్త ..లేకుంటే జైల్లో ఊసలు లెక్కపెట్టాల్సి వస్తుంది.

## ఎపిలో విస్తృతంగా సోదాలు : భారీగా లిక్కర్ డంప్ స్వాధీనం

**ఒంగోలు,ఏప్రిల్18(వెలుతురు):**
దేశవ్యాప్తంగా ఎన్నికల వేళ సోదాలు విస్తృతంగా చేపట్టారు. ఎన్నికల్లో డబ్బుతో పాటు మాదక ద్రవ్యాలు, ఇతర తాయిలాల ప్రభావాన్ని నిరోధించేందుకు శక్తికి మించి పని చేస్తున్నారు.
ఈ క్రమంలోనే ఏపీలో చేపట్టిన తనిఖీల్లో.. ప్రకాశం జిల్లాలో అక్రమంగా పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన లిక్కర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్శి నియోజక వర్గం ముండ్లమూరులోని గవర్నమెంట్ మద్యం షాపు నుంచి కారులోకి మద్యం కేసులు డంప్ చేస్తుండగా.. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడి చేసి 20 కేసులను పట్టుకున్నారు. కారు డ్రైవర్ శ్రీరామ్ కొండయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా.. మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్‌కు తీసుకెళ్తున్నట్లు చెప్పాడు. ఆ ప్రాంతంలో నివాసం ఉండే ఈరంరెడ్డి మాలకొండారెడ్డి ఇంట్లో తనిఖీ చేయగా 223 లిక్కర్ కేసులు బయటపడ్డాయి. ముండ్లమూరు, పెదఉల్లగల్లు, మారెళ్ల గ్రామాల్లోని గవర్నమెంట్ లిక్కర్ షాపుల నుంచి ఈ మద్యాన్ని నిందితులు సేకరించారు.
ఈ స్కెచ్‌కు సూత్రధారిగా భావిస్తున్న మేదం రమణారెడ్డి, లిక్కర్ నిల్వ చేసిన మాలకొండారెడ్డి, మద్యం రవాణా చేసేందుకు యత్నించిన డ్రైవర్ కొండయ్య, వీరికి సహకరించిన చిన్నబాల అనే వ్యక్తి, మూడు షాపుల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు గండి జక్రయ్య, షేక్ అంజిబాబు, గోపిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు ఆరుగురు సేల్స్‌మన్‌పై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ వెల్లడించారు. రమణారెడ్డి, అంజిబాబులు తప్ప మిగిలిన వారిని అరెస్టు చేశామన్నారు. 11,825 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.20.63 లక్షలు ఉంటుందని అధికారులు వివరించారు. ప్రభుత్వం అక్రమ నిల్వ, సరఫరాపై సీరియస్‌గా ఉందని.. పైగా ఎన్నికల సీజన్ నడుస్తుందని? ఎవరు తప్పుడు పనులు చేసినా కఠిన సెక్షన్లు పెట్టి లోపల వేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులకు ఈ పరిస్థితి

### భూసార పరీక్ష కేంద్రాలను అందుబాటులోకి తెస్తాం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు):**
వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో 2020- 21 సంవత్సరము వరకు వినియోగంలో ఉన్న 25 భూసార పరీక్ష కేంద్రాలను తిరిగి రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మనిషి ఆరోగ్యాన్ని తెలుసుకోవడంలో రక్త పరీక్ష ఎలా ఉపయోగపడుతుందో.. నేల పోషక విలువలు గురించి తెలుసుకోవడానికి 'మట్టి నమూనా పరీక్ష ' అలా ఉపయోగపడ్తుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఈ భూసార పరీక్ష కేంద్రాలన్నీ మూత పడే స్థితికి వచ్చాయి.. వాటిని వెంటనే పునరుద్దరింప చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాల్సివుందని ఆయన సూచించారు.



నేల స్వభావం రైతుకు తెలిసినప్పుడు దానికి తగ్గ పోషకాలను, సేంద్రీయ ఎరువుల ద్వారా రసాయన ఎరువుల ద్వారా అవసరం మేరకు వాడుకొనే సౌలభ్యం రైతులకు అందుబాటులోకి తేవడం ద్వారా సాగు ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం, రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలలో 9 ప్రాంతీయ భూసార పరీక్ష కేంద్రం ఒకటి.. మొబైల్ భూసార పరీక్షా కేంద్రం ఒకటి అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వ్యవసాయ మార్కెట్ లలో 14 భూసార పరీక్షా కేంద్రాలున్నాయి.. యాసంగి సీజన్ అయిపో వస్తున్నందున్నా.. వచ్చే వానాకాలంలోపు మట్టి నమూనాలు సేకరించి ఆయా పరీక్షా కేంద్రాల సామర్థ్యం అనుసరించి, రైతులకు మట్టి పరీక్ష చేసి ఫలితాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసే విధంగా ప్రణాళిక చేసుకోవాల్సిందిగా ఆయన ఆదేశించారు. అదే విధంగా కొత్త సాంకేతికతతో ఈ మధ్యకాలంలో ప్రవేశ పెట్టిన మిని సాయిల్ టెస్టింగ్ కిట్ లను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో కోపరేటివ్ సొసైటీల, ప్రవేట్ సంస్థల భాగస్వామ్యంతో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసి అవకాశాలను పరిశీలించవల్సిందిగా తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని మహిళా నాయకుల సన్నాహక సమావేశం ఇల్లందులో జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలన్నారు. బీజేపీ పార్టీ 400 సీట్లు అంటూ మ్యాజిక్ చేస్తుందన్నారు. నరేంద్ర మోడీ రెండుసార్లు మోసం చేసి మూడోసారి మోసం చేసేందుకు ముందుకు వస్తున్నాడని తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మోడీ తెలంగాణకు ఒక ప్రభుత్వ రంగ సంస్థను తీసుకురాలేదన్నారు. ఆంధ్రాలో విశాఖ తెలంగాణలో బొగ్గు గనులను ప్రైవేటుపరం చేసేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుంది అంటూ మాజీ సీఎం కేసీఆర్ అనడం ఆయన మూర?త్వానికి నిదర్శనం అని తెలిపారు. కేసీఆర్ మానసిక రోగిగా ఆ మాటలు అంటున్నాడు ఆ మాటలు అనడం సిగ్గుచేటన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో లోపాయకారి ఒప్పందంతో పనిచేస్తున్నాయన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మించినరెండు సంవత్సరాల్లోనే కుంగిపోయిన కేసీఆర్ సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో మంచి మోయలేని భారాన్ని మోపారన్నారు.
వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో 2020-21 సంవత్సరము వరకు వినియోగంలో ఉన్న 25 భూసార పరీక్ష కేంద్రాలను తిరిగి రైతులకు అందుబాటులోకి తెచ్చేటందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశించారు. మనిషి ఆరోగ్యాన్ని తెలుసుకోవడంలో రక్త పరీక్ష ఎలా ఉపయోగపడుతుందో నేల పోషకవిలువలు ఆరోగ్యము గురించి తెలుసుకోవడానికి "మట్టి నమూనా పరీక్ష " అలా ఉపయోగపడ్తుందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఈ భూసార పరీక్ష కేంద్రాలన్నీ మూత పడే స్థితికి వచ్చాయని, వాటిని వెంటనే పునరుద్దరింప చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాల్సివుందని మంత్రి సూచించారు. నేల స్వభావం రైతుకు తెలిసినప్పుడు దానికి తగ్గ పోషకాలను, సేంద్రీయ ఎరువుల ద్వారా, రసాయన ఎరువుల ద్వారా అవసరం మేరకు వాడుకొనే సౌలభ్యం వారికి అందుబాటులోకి తేవడం ద్వారా సాగు ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చు అని అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలలో 9, ప్రాంతీయ భూసార పరీక్షకేంద్రం ఒకటి, మొబైల్ భూసార పరీక్షా కేంద్రం ఒకటి, వ్యవసాయ మార్కెట్ లలో 14 భూసార పరీక్షా కేంద్రాలున్నాయని, యాసంగి సీజన్ అయిపోవస్తున్నందున్న, వచ్చే వానాకాలంలోపు మట్టి నమూనాలు సేకరించి ఆయా పరీక్షా కేంద్రాల సామర్థ్యం అనుసరించి, రైతులకు మట్టి పరీక్ష చేసి ఫలితాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసే విధంగా ప్రణాళిక చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా క్రొత్త సాంకేతికతతో ఈ మధ్యకాలంలో ప్రవేశ పెట్టిన మిని సాయిల్ టెస్టింగ్ కిట్ లను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో కోపరేటివ్ సొసైటీల, ప్రవేట్ సంస్థల భాగస్వామ్యంతో, ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసి అవకాశాలను పరిశీలించవల్సిందిగా సూచించారు.

# ఎల్ఆర్ఎస్ కోసం లంచం డిమాండ్

### ఎసిబి వలలో టౌన్‌ప్లానింగ్ ఉద్యోగి

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్18(వెలుతురు):** ఓ భూమిని ఎల్ఆర్ఎస్ చేయడం కోసం టీపీఎస్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో గురువారం చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్(టీపీఎస్)గాపని చేస్తున్న వెంకటరమణి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రసన్నకుమార్ ఓ భూమి విషయంలో ఎల్ఆర్ఎస్ చేయడం కోసం ఎ÷–లాట్‌కు రూ.10 వేల చొప్పున మూడు ఎలాట్లకు రూ.30 వేలు డిమాండ్ చేశారు. తాను రూ.30 వేలు ఇవ్వలేనని, ఎ÷–లాట్‌కు రూ.5 వేల చొప్పున.. రూ.15 వేలు ఇస్తామని పాల్వంచకు చెందిన భూ యజమాని కాంపెల్లి కనకేష్ సదరు ఉద్యోగులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. తర్వాత ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు వివరించిన కనకేష్.. వారి సూచన మేరకు గురువారం టీపీఎస్‌కు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి రూ.15 వేలు లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఏసీబీ డీఎస్పీ రమేశ్ వెల్లడించారు. ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఈ విషయంలో ఎవరూ భయపడవద్దని, ఫిర్యాదుదారులకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

# కడియం కావ్య స్థానికురాలే..

### కొంత మంది నాయకులు అవాస్తవాలు పలుకుతున్నారు

### రాజకీయాల్లోకి సేవాభావంతో రావాలి

### వ్యాపారం చేసేందుకు కాదు : కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు):** హనుమకొండ జిల్లాలోని డి కన్వెన్షన్ హాల్ లో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్లమెంట్ సన్నాహాకా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్వీ రెడ్డిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.. కడియం కావ్య స్థానికురాలే.. కొత్త మంది నాయకులు అవాస్తవాలు పలుకుతున్నారు.. అధికారాన్ని అడ్డు పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడ్డాడు అని ఆయన చెప్పుకొచ్చారు. రాజకీయాల్లోకి సేవాభావంతో రావాలి తప్ప.. వ్యాపారం చేసేందుకు కాదన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తాం అని చెబుతున్నారు అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఇక, దేశంలో దళితులపై దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. భారతీయ జనతా పార్టీ కుట్రలను తిప్పికొట్టాలి.. బీజేపీ నేతలు రామున్ని అడ్డు పెట్టుకుని రాజకీయం చేస్తున్నారు.. కడియం కావ్యను గెలిపించాలి.. కడియం కావ్య గెలిస్తే వర్ధన్నపేటకు సాగు, తాగు నీటిని అందిస్తామన్నారు. రాష్ట్రానికి బీజేపీ– బీఆర్ఎస్ పార్టీలు ఏం చేయలేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే ఇప్పటికి కనిపిస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 15 ఎంపీ స్థానాల్లో విజయం సాధించబోతుందని కడియం శ్రీహరి పేర్కొన్నారు.

# 'ద్రౌపది లాంటి పరిస్థితి వస్తుంది'..

### వివాదాస్పదమైన అజిత్ పవార్ వ్యాఖ్యలు

**బారామతి,ఏప్రిల్18(వెలుతురు):** మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. జనాభా నిష్పత్తిలో వ్యత్యాసాని ఉద్దేశిస్తూ " ద్రౌపది" వ్యాఖ్యలు చేశారు. బారామతి నుంచి పోటీ చేస్తున్న తన భార్య సునేత్ర తరుపున ఆయన ప్రచారం నిర్వహించారు. ఇదే స్థానం నుంచి శరద్ పవార్ కుమార్తె సిట్టింగ్ ఎంపీ సుప్రియా సూలే పోటీ చేస్తున్నారు. దీంతో ఈ నియోజకవర్గం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది.బుధవారం ప్రచారంలో భాగంగా అజిత్ పవార్ మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో లింగ



నిష్పత్తిలో తేడా ఉందని, వెయ్యి మంది అబ్బాయిలకు దాదాపుగా 850 మంది ఆడపిల్లలు మాత్రమే ఉన్నారని, ఇలాగే కొన్ని చోట్ల 790 మంది ఆడపిల్లలు ఉన్నారని, ఇది చాలా సమస్యలకు దారి తీస్తోందని అన్నారు. రాబోయే రోజుల్లో 'ద్రౌపది'(ద్రౌపది ఐదుగురితో వివాహం) ఆలోచించే పరిస్థితి వస్తుందని అన్నారు. మహాభారతం ప్రకారం.. ద్రౌపది పంచ పాండవులను పెళ్లి చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. అజిత్ పవార్ వ్యాఖ్యలపై శరద్ పవార్ వర్గానికి చెందిన ఎన్సీపీ నాయకుడు జితేంద్ర అవద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగ నిష్పత్తి గురించి మాట్లాడేటప్పుడు వేరే ఉదాహరణలు కూడా చెప్పొచ్చని ఆయన అన్నారు. ఇలాంటి ప్రకటనల వల్లే శరద్ పవార్ గతంలో మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని అన్నారు. పెళ్లిళ్లు జరగడం లేదని, దానికి కారణాలు ఏంటనే ఉదాహరణలో చెప్పొచ్చు, కానీ ద్రౌపది వ్యాఖ్యలు ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు.

# చెర్నివ్ సిటీపై మిస్సైల్స్‌తో విరుచుకుపడుతున్న రష్యా

### 17 మంది మృతి, 60 మందికి గాయాలు

**చెర్నివ్,ఏప్రిల్18(వెలుతురు):** ఉక్రెయిన్ – రష్యా యుద్ధ దాడులు కొనసాగుతున్న వేళ.. తాజాగా ఉక్రెయిన్ లోని చెర్నివ్ సిటీపై రష్యా 3 మిస్సైల్స్ తో విరుచుకు పడింది. రష్యా క్షిపణి దాడిలో కనీసం 17 మంది మరణించారు. ఎనిమిది అంతస్తుల బిల్డింగ్ పై మాస్కో క్షిపణులు ప్రయోగించడంతో.. ఈ దాడిలో ముగ్గురు చిన్నారులు సహా 60 మంది పైగా గాయపడ్డారని ఉక్రెయిన్ ఎమర్జెన్సీ సర్వీస్ పేర్కొంది. చెర్నిహివ్ రష్యా , బెలారస్ సరిహద్దుకు సమీపంలో రాజధాని కైవ్‌కు ఉత్తరాన 150కిమీ (90 మైళ్ళు) దూరంలో ఉంది. అందులో దాదాపు 250,000 మంది జనాభా ఉన్నారు. ఉక్రెయిన్ జరుగుతున్న యుద్ధం మూడవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఇప్పటికీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ యుద్ధంలో రష్యా మాత్రం తన సత్తాచాటుతుంది.కాని ఉక్రెయిన్ మాత్రం ఆయుధాల కొరతతో ఇబ్బంది పడి దాడులకు వెనకడుగు వేస్తుంది. అయితే ఈ నేపథ్యంలో చెక్ రిపబ్లిక్ ప్రధాని పీటర్ ఫియాలా తాము ఉక్రెయిన్ కు ఐదు లక్షల ఫిరంగి షెల్స్ ను పంపించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో భవనాలు, కార్లు, మునిసిపల్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని ఇహోర్ క్లైమెన్కో పేర్కొన్నారు. ఈ దాడిలో ఎక్కువమంది ప్రజలు గాయపడ్డారని ఆయన తెలిపారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# బికినీ ధరించి బస్సులోకి ప్రవేశించిన మహిళ

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(వెలుతురు):** ఢిల్లీలో రద్దీగా ఉండే బస్సులో బికినీ ధరించిన ఓ మహిళ ప్రయాణిస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ వీడియోకు సోషల్ మీడియా వినియోగదారుల నుండి మిశ్రమ స్పందనలు వచ్చాయి. 12 సెకండ్లు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో వీడియో చూసిన నటిజెన్స్ కాస్త కోపంగా స్పందిస్తున్నారు. సభ్య సమాజం ఎలా పైన పర్లేదు నాకేంటి అని, నేను ఇంతే అంటూ కొందరు అసభ్యకర పనులు చేస్తూ వార్తల్లోకి ఎక్కుతున్నారు.ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో బాగా పేరుగాంచిన కొంతమంది అమ్మాయిలు ఈ మధ్యకాలంలో వారు చేసే రచ్చ మరింతగా జరిగింది. ఇలాంటి చర్యలలో భాగంగానే తాజాగా ఢిల్లీలో ఓ పబ్లిక్ బస్ లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న వీడియోలో ఒక యువతి తన లోదుస్తులు మాత్రమే వేసుకొని రద్దీగా ఉండే ఓ పబ్లిక్ బస్సులో ప్రయాణం చేసింది. అయితే ఆ సమయంలో బస్సులో ఉన్న పురుషులు, పిల్లలు, మహిళలు అని తేడా లేకుండా అందరూ సమానంగా ఇబ్బంది పడ్డారని చెప్పవచ్చు. మరికొందరైతే ఆమెను చూసి బస్సు నుంచి దిగిపోవడం కూడా జరిగింది. ఈ పరిస్థితుల్లో బస్సు కండక్టర్ కూడా ఆమెని చూసి ఏమీ చేయలేని పరిస్థితి చేరుకున్నట్లుగా అర్థమవుతుంది. ఇలాంటి సమయంలో మహిళ ప్రవర్తన పూర్తిగా అసభ్యకరంగా ఉండడంతో వీడియో చూసిన నెటిజెన్స్ మండిపడుతున్నారు. మొదట అటువంటివారిని బస్సులోంచి బయటికి తోసేయాలంటే ఘాటుగా విమర్శలు చేస్తున్నారు.

# ఫ్లిప్‌కార్ట్, టాటా, బిగ్ బాస్కెట్‌పై ఈసీకి ఫిర్యాదు

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(వెలుతురు):** ప్రముఖ ఈ–కామర్స్ కంపెనీల పై ఈసీకి ఫిర్యాదు నమోదైంది. ఏప్రిల్ 19న ఓటింగ్ రోజున డెలివరీ బాయ్‌లను నియమించుకున్నందుకు ఎన్నికల కమిషనర్ సమాధానాలు కోరారు. ఎన్నికల సంఘం సూచనలను ఉల్లంఘించిన కేసుల్లో ఈ ఫిర్యాదు చేరనుంది.

వాస్తవానికి, ఓటింగ్ రోజున ఓటు వేయడానికి ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలనే సూచనలను ఖచ్చితంగా పాటించాలని ఎన్నికల సంఘం కోరింది. అయితే బుధవారం తమిళనాడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ బి కోఠి నిర్మలస్వామికి పలువురు ఫిర్యాదు చేశారు. ఎన్నికల రోజున ఏప్రిల్ 19న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్‌లు ఆర్డర్‌ల డెలివరీ చేయాలంటున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమిళనాడులోని కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి శాఖ ఓటింగ్ శాతాన్ని పెంచడానికి, ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడానికి దుకాణాలు, వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, IT కంపెనీల ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన సెలవు ప్రకటించింది. సూచనలు ఉన్నప్పటికీ, ఫ్లిప్‌కార్ట్, బిగ్ బాస్కెట్ వంటి ఆన్‌లైన్ డెలివరీ ప్లాట్‌ఫారమ్‌లు ఏప్రిల్ 19న డెలివరీకి




ఎలా హామీ ఇస్తున్నాయని ఆయన వాదించారు. ఇది ఉద్యోగుల హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. పోలింగ్ రోజున గ్యారెంటీ డెలివరీకి సంబంధించిన ఇ–కామర్స్ క్లెయిమ్‌లను విచారించాలని.. కార్మికులందరి ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు. ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు చట్టం 1881లోని సెక్షన్ 25 ప్రకారం వేతనంతో కూడిన అధికారిక సెలవు దినంగా ప్రకటించబడింది. ఈ ఆర్డర్ అన్ని దుకాణాలు, వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఐటీ కంపెనీల ఉద్యోగులందరికీ వర్తిస్తుంది. ఫిర్యాదు తర్వాత ఫ్లిప్‌కార్ట్ నుండి అందిన సమాచారం ప్రకారం, ఓటింగ్ కోసం అర్హులైన ఉద్యోగులకు మాత్రమే వేతనంతో కూడిన సెలవు ఇస్తున్నారు. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌లోని అధికారులు ఓటింగ్ దినోత్సవానికి సంబంధించిన మార్గదర్శకాలను అందించారని కూడా ఆయన చెప్పారు. అలాగే ఓటింగ్‌పై అవగాహన పెంచేందుకు పలు చర్యలు చేపట్టారు.

# దేశంలో టెస్లా కార్ల ప్లాంట్

## 2-3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు..! మోదీతో ఎలాన్ మస్క్ భేటి

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(వెలుతురు):** ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే భేటి కానున్నారు. భారత పర్యటనలో భాగంగా ఎలాన్ మస్క్ మోదీతో సమావేశమై పలు విషయాలపై చర్చించనున్నారు. దేశంలో టెస్లా కార్ల ప్లాంట్ ఏర్పాటుతో పాటుగా మరిన్ని రంగాల్లో మస్క్ పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్క్ భారత్ పర్యటనలో భాగంగా టెస్లా కార్ల ప్లాంట్ కోసం దాదాపు 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడిపై ఓ కీలక ప్రకటన చేయనున్నారు. ఇప్పటికే ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు టెస్లా బృందాలు భారత్ లోని పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేస్తున్నాయి. తాజాగా ఈ బృందాలు మూడు రాష్ట్రాల్లో ప్లాంట్ ల ఏర్పాటుకు అనువుగా ఉన్నట్లు సంస్థకు నివేదించినట్లు తెలుస్తోంది. ప్లాంట్ల ఏర్పాటు కోసం మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలను సూచించినట్లు సమాచారం. వీటిని ఏర్పాటు చేసే ప్రాంతాలపై కూడా వీరు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్ లో ఈవీ తయారీలో టాటా గ్రూప్ టాప్ లో ఉంది. అయితే గతేడాది దేశంలో ఈవీల అమ్మకాలు కేవలం 3 శాతం మాత్రమే. కాగా, భారత్ మాత్రం 2030 నాటికి దేశంలో వీటి అమ్మకాలను 30 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అమెరికా, చైనాలో టెస్లా కార్ల అమ్మకాలు నెమ్మదించడంతో మస్క్ చూపులు.. అభివృద్ధి భాటలో దూసుకుపోతున్న భారత్ పై పడ్డాయి. దీంతో గత కొన్నేళ్లుగా టెస్లా అమ్మకాలను భారతీయ మార్కెట్లోకి ప్రవేశ పెట్టాలని మస్క్ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం భారత్ స్వదేశీ ఉత్పత్తులను పెంచడానికి ప్రయత్నాలు చేస్తోంది. దీంతో ఇతర దేశాల్లో తయారై భారత్ లోకి దిగుమతి చేస్తే భారీగా వాటిపై సుంకాలను విధిస్తోంది. దీంతో భారత్ లోకి టెస్లా కార్లను దిగుమతి చేయకుండా.. సొంతంగా ఇక్కడే ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి టెస్లా ప్లాన్స్ చేస్తోంది.దీనిలో భాగంగానే మస్క్.. ప్రధాని మోదీతో భేటి కానున్నారు. వచ్చే సోమవారం వీరిద్దరూ సమావేశమై.. 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు గురించి చర్చించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్విట్టర్ ద్వారా తెలిపారు. కాగా ఎలోన్ మస్క్ తొలిసారిగా భారత్‌లో పర్యటించనున్నారు. అతను శాట్‌కామ్, టెస్లాకు సంబంధించిన పెద్ద ప్రకటనలను ఎక్కడ చేయబోతున్నాడు? దీనికి ముందు ప్రపంచంలోని మూడవ ఉద్యోగాల కోత ప్రకటన. అంతేకాకుండా ఉత్పత్తి, విక్రయాల్లో కూడా క్షీణత కనిపిస్తోంది. కంపెనీ షేర్ల పతనం కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ 500 బిలియన్ డాలర్ల దిగువకు చేరుకుంది. మంగళవారం కంపెనీ షేర్లు 153.75 డాలర్ల దిగువ స్థాయికి చేరుకున్నాయి. మార్కెట్ ముగిసిన తర్వాత






అత్యంత సంపన్న వ్యాపారవేత్త ఎలోన్ మస్క్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ దెబ్బ విలువ రూ.24 లక్షల కోట్లకు పైమాటే. వాస్తవానికి ప్రస్తుత సంవత్సరంలో టెస్లా షేర్లు 37 శాతం క్షీణించాయి. దీని కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ 500 బిలియన్ డాలర్ల దిగువకు చేరుకుంది. మంగళవారం టెస్లా షేర్లలో రెండున్నర శాతం కంటే ఎక్కువ క్షీణత ఉంది. టెస్లా షేర్లు ప్రస్తుతం ఏ ధరకు వచ్చాయి. 2024 సంవత్సరంలో కూడా టెస్లా షేర్ ధరలో నిరంతర క్షీణత ఉంది. దీనికి ప్రధాన కారణం కంపెనీ షేర్లు 2.7 శాతం క్షీణించి 157.11 డాలర్ల వద్ద ముగిశాయి. ఈ ఏడాది ఇప్పటివరకు టెస్లా షేర్లు 37 శాతం క్షీణించాయి. ఇది 2024లో S&P 500 ఇండెక్స్‌లో రెండవ అతిపెద్ద పతనంగా మారింది. దీని కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ లేదా పెట్టుబడిదారులు 290 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నష్టపోయారు. అంటే 24 లక్షల కోట్ల రూపాయలు. గతేడాది ఏప్రిల్ చివరి నుంచి కంపెనీ మార్కెట్ క్యాప్ 500 బిలియన్ డాలర్ల దిగువకు పడిపోవడం ఇదే తొలిసారి.

# న్యూయార్క్ స్టేట్ డ్రాఫ్టింగ్ బిల్లు కార్యాలయంపై సైబర్ దాడి

### బిల్లు ముసాయిదా వ్యవస్థ నిలిపివేత

**న్యూయార్క్,ఏప్రిల్18(వెలుతురు):** న్యూయార్క్‌లోని స్టేట్ డ్రాఫ్టింగ్ బిల్లు కార్యాలయంపై బుధవారం తెల్లవారుజామున సైబర్ దాడి జరిగింది. ఈ సమయంలో దాడి పరిధి స్పష్టంగా లేదు. అయితే బుధవారం ఉదయం నుండి బిల్లు ముసాయిదా వ్యవస్థను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యాలయం అల్బానీలోని స్టేట్ క్యాపిటల్‌లో చట్టసభ సభ్యుల కోసం చట్టాన్ని ముద్రిస్తుంది. రాష్ట్ర కార్యాలయం తన రాష్ట్ర బడ్జెట్ బిల్లులను ఖరారు చేస్తున్నప్పుడు సైబర్ దాడి జరిగింది. ఈ దాడి వల్ల పని దెబ్బతిందని గవర్నర్ కాథీ హోచుల్ అంగీకరించారు."మేము 1994 నుండి అమలులో ఉన్న మరింత పాత వ్యవస్థకు తిరిగి వెళ్ళాలి" అని డెమొక్రాట్ హోచుల్ తెలిపారు. ప్రస్తుతానికి దాని చట్టంగా మార్చేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు. ఈ సంఘటన రాజకీయ ప్రేరేపిత దాడి కాదా అని అడిగిన ప్రశ్నకు తనకు తెలియదని హోచుల్ అన్నారు. రాష్ట్ర సెనేట్ నాయకుడు మైక్ మర్ఫీ ప్రతినిధి మాట్లాడుతూ, బిల్లు ముసాయిదా కార్యాలయం ఇప్పటికీ




ఛాంబర్‌ల కోసం పనిని ప్రాసెస్ చేయగలదని.. ఇది మొత్తం ప్రక్రియను ఆలస్యం చేస్తుందని అనుకోవడం లేదన్నారు. న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ బిల్ డ్రాఫ్టింగ్‌పై బుధవారం తెల్లవారుజామున సైబర్ దాడి జరిగినట్లు అధికారులు ధృవీకరించారు.ఆర్థిక సంవత్సరం 2025 వ్యయ ప్రణాళికలను రూపొందించే బిల్లులను రూపొందించే, ప్రచురించే సమయంలో ఈ దాడి జరిగింది. శాసన బిల్లు ముసాయిదా కమిషన్ ఆన్‌లైన్‌లోకి వచ్చే ముందు హ్యాక్ కారణంగా గంటల తరబడి అంతరాయం కలిగిందని అధికారులు ధృవీకరించారు. ఈ దాడికి పాల్పడింది ఎవరు, ఎంత నష్టం జరిగిందనే విషయంపై వెంటనే స్పష్టత రాలేదు. బిల్లు ముసాయిదా వ్యవస్థ డౌన్ చేయబడిందని రాష్ట్ర సెనేట్ డెమొక్రాట్ సభ్యుడు తెలిపారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. సైబర్ దాడి జరిగిన మంగళవారం రాత్రి బడ్జెట్‌ను రూపొందించే 10 వ్యక్తిగత బిల్లులలో వివాదాస్పదమైన కొన్నింటిని కార్యాలయం ప్రచురించడం ప్రారంభించింది. చట్టసభ సభ్యులు, బడ్జెట్ అధికారులు బిల్లులను ముద్రించే పాత పద్ధతిని పునఃప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

# దేశం కోసం ప్రాణాలు అర్పించింది కాంగ్రెస్ పార్టీ

### నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల నియోజవర్గంలోని యువకులతో నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి సమావేశం అయ్యారు. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. యుద్ధం గెలిచెందుకు యువతకు ఆయుధమవుతా.. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి.. ప్రత్యర్థి పార్టీ వైఫల్యాలు ఎండగట్టాలని యువతకు ఆయన దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియా ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలి.. యువకులు కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే అరవింద్ కు డిపాజిట్ కూడా రాదనీ జోస్యం చెప్పారు. నిజామాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి..

నిజామాబాద్ పార్లమెంట్ స్థానం గెలిస్తే దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుంది అని జీవన్ రెడ్డి తెలిపారు.ఇక, ధర్మపురి అరవింద్ పై గెలిచి, కాంగ్రెస్ పరువు నిలబెట్టబోయేది జీవన్ రెడ్డి అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో సైతం కేసీఆర్ కు వ్యతిరేకంగా కరీంనగర్ పార్లమెంట్ కు పోటీ చేశానని గుర్తు చేశారు. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగుర వేసి శాశ్వత గుర్తింపు కావాలి.. దేశం కోసం ప్రాణాలు అర్పించింది కాంగ్రెస్ పార్టీ.. పాలనలో ప్రజాభిప్రాయానికి గౌరవం ఇచ్చిన శ్రీరామ చంద్రమూర్తి ఆదర్శమూర్తి.. స్వార్థం కోసం, రాజకీయాల కోసం దేవుడి పేరు ఉపయోగించుకుంటున్నారు.. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.. యువత ఆ దిశగా కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి అని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు.

# ఇండోనేషియాలో భారీ అగ్నిపర్వత విస్ఫోటనం

### సునామీ హెచ్చరికలు జారీ

**ఇండోనేషియా,ఏప్రిల్18(వెలుతురు):** ఇండోనేషియాయలో ఓ అగ్నిపర్వతం బద్దలైంది. దేశానికీ సంబంధించిన సులవేసి ద్వీపానికి ఉత్తరం వైపున ఉన్న స్టాటోవోల్కానో మౌంట్ రువాంగ్ అగ్నిపర్వతం భారీగా విస్ఫోటనం చెందింది.

ఇక ఈ అగ్నిపర్వతం గడిచిన 24 గంటల వ్యవధిలోనే ఏకంగా 5 సార్లు విస్ఫోటనం చెందింది. ఈ విషయాన్ని ఆ దేశ జియోలాజికల్ ఏజెన్సీ ధ్రువీకరించింది. ఈ విస్ఫోటనంతో కిలోమీటర్ల మేర లావా ఏరులై పారుతున్నట్లు జియోలాజికల్ ఏజెన్సీ తెలిపింది. ఇక అక్కడి పరిస్థితులను అంచనా వేసిన అధికారులు అక్కడ సునామీ హెచ్చరికలను జారీ చేసారు. ఇందులో భాగంగా ప్రజలను అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ చేసారు అధికారులు. అగ్నిపర్వతం నుండి వెలబడుతున్న పొగ, బూడిద సమీప ప్రాంతాలను కమ్మేసినట్లు అక్కడి స్థానిక మీడియా వెల్లడించింది. అగ్నిపర్వత విస్ఫోటనం తర్వాత లావా పెద్ద ఎత్తున సమీప ప్రాంతాలకు చేరడంతో దేశ అధికారులు అలర్ట్ జారీ చేశారు. ఇక 725 మీటర్ల పొడవు ఉన్న రుయాంగ్ అగ్నిపర్వతం నుండి ప్రజలు సుమారు 6 కి.మీ. మేర దూరంగా ఉండాల్సిందిగా ఉండాల్సిందిగా అధికారులు కోరారు. ఈ మేరకు స్థానికులకు పలు సూచనలు చేస్తూ.. వెంటనే ఆ ప్రాంతాన్ని విడిచి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు హెచ్చరించారు. ఈ విస్ఫోటనం కారణంగా అగ్నిపర్వతంలోని కొంత భాగం సముద్రంలోకి కూలిపోవడంతో సునామీ వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ఆ ప్రాంతంలోని దాదాపు 11 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి ఇండోనేషియాలో అగ్నిపర్వతాల విస్ఫోటనాలు సర్వసాధారణమే.



# స్పెషల్ ఖీమా సమోసా



రంజాన్ నెల ప్రారంభమైందంటే చాలు,సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకూ ఉపవాస దీక్షలు చేస్తారు ముస్లీములు. సూర్యస్తమయంలో ఉపవాసం బ్రేక్ చేసే సమయంలో అద్భుతమైన రుచులు కోరుకుంటారు. రోజంతా ఉపవాసం ఉండే వారు, మీ మనస్సులో మొదట వచ్చేదేమి. మీరు ఖచ్చితంగా బిర్యానీ మీద కాదు. మీరు నిజంగా ఒక క్రంచీ కబాబ్ లేదా యమ్మీ స్నాక్స్ నుతినడానికి ఇష్టపడుతారు. రంజాన్ రిసిపిలలో ఒక ఉత్తమ వంటలు ఎప్పుడూ ఫ్రైడ్ లేదా స్పైసీ వంటలే. మీరు రోజంతా ఫాస్టింగ్ లో ఉన్నప్పుడు, ఎక్కువగా తినకూడదని గుర్తుంచుకోవాలి. రంజాన్ కు వివిధ రకాల వంటలు వండుతారు, వాటిలో ఒకటి ఖీమా వంటలు, ఖీమాతో సమోసా చాలా టేస్టీగా క్రిస్పీగా ఉంటుంది. దీన్ని స్నాక్‌గా కూడా తీసుకుంటారు. ఇంట్లో సహజంగా ఉపయోగించే పదార్థాలతోటే ఈ సమోసాను తయారుచేసుకోవచ్చు. మీరు మటన్‌కు బదులు, చికెన్ కూడా ఉపయోగించవచ్చు.

ట్రెడిషినల్ మరియు ఆథెంటిక్ ఖీమా సమోరిసిపిని టేస్ట్ చేసి ఎంజాయ్ చేయడానికి రంజాన్ మాసం ఒక బెస్ట్ సమయం. మరి ఈ క్విక్ రంజాన్ రిసిపిని ఎలా తయారుచేయాలో చూద్దాం...

### కావల్సిన పదార్థాలు:

కవరింగ్ కోసం: మైదా 2 cups బట్టర్ 2 స్పూన్స్ ఉప్పు , రుచికి సరిపడా పెరుగు 1 స్పూన్ నీళ్ళు : కలుపుకోవడానికి సరిపడా స్టఫింగ్ కొరకు మటన్ లేదా చికెన్ ఖీమా 500 గ్రా... నూనె 2 స్పూన్స్ సన్నగా కట్ చేసిన ఉల్లిపాయలు 2 సన్నగా తరిగిన అల్లం 2 స్పూన్స్ సన్నగా తరిగిన 2 స్పూన్స్ కొత్తిమీర తరుగు – కొద్దిగా పుదీనా (అసరమనుకుంటే) 2 స్పూన్స్ సన్నగా తరిగిన పచ్చిమిర్చి 2 స్ప్రింగ్ ఆనియన్స్ 2 స్పూన్స్ పసుపు th స్పూన్ కారం 1 స్పూన్ జీకలర్ర పొడి 1 స్పూన్ గరం మసాలా పౌడర్ స్పూన్ మటన్ స్టాక్ 1 కప్పు నూనె డీప్ ఫ్రై చేయడానికి ఉప్పు రుచికి తగినంత పంచదరా చిటెకెడు.

### తయారీ:

పిండి తయారీ: 1. ముందుగా మైదా , సాల్ట్ తీసుకుని మిక్స్ చేయాలి 2.అందులో బటర్ చుంక్సు వేయాలి 3. పెరుగు వేయాలి 4. మొత్తం మిశ్రమాన్ని మిక్స్ చేయాలి. తర్వాత నీళ్ళు పోసి మెత్తగా పిండిని కలపాలి . 5. నీళ్ళు ఎక్కువగా పోయకుండా, సరిపడా పోసి, పిండిని సాఫ్ట్ గా స్మూత్ గా కలిపి పెట్టుకోవాలి. 6.తర్వాత ఒక క్లీన్ గా ఉండే తడిబట్టను పిండిమీద కప్పి ఉంచాలి. దాదాపు అరగంట అలాగే ఉండనివ్వాలి.

### స్టఫింగ్ కోసం

1. ఖీమాను శుభ్రంగా కడిగి నీరు మొత్తం పూర్తిగా పిండేసి పక్కన పెట్టుకోవాలి. 2. పాన్ లో నూనె వేసి వేడి చేయాలి. వేడి అయ్యాక అందులో సన్నగా తరిగి పెట్టుకొన్న ఉల్లిపాయలు వేసి వేగించాలి. 3. ఉల్లిపాయలు బ్రౌన్ కలర్లో మెత్తబడేవరకూ వేగించుకోవాలి. 4. ఇప్పుడు, అందులో సన్నగా తరిగిన అల్లం, పచ్చిమిర్చి, వెల్లుల్లి వేసి 15నిముషాలు ఫ్రై చేసుకోవాలి. 5. తర్వాత అందులోనే శుభ్రం చేసి పెట్టుకున్న ఖీమా, ఉప్పు కూడా వేసి మిక్స్ చేస్తూ ఫ్రై చేసుకోవాలి. ఉప్పు సరిచూసుకుని వేయాలి. ముందు పిండిలో కూడా జోడించడం వల్ల స్టఫింగ్ లో తక్కువ వేసుకుంటే సరిపోతుంది. 6. ఖీమా మెత్తగా వేగిన తర్వాత అందులోనే కారం, పసుపు, మరియు జీలకర్ర వేయాలి. 7. ఇప్పుడు మొత్తం మిశ్రమం మిక్స్ చేయాలి. తర్వాత షుగర్ జోడించాలి. 8. తర్వాత మటన్ లేదా చికెన్ స్టాక్ ను పోయాలి. తక్కువ మంటలో ఉండికించాలి. మూత పెట్టి ఉడికించడం వల్ల బాగామెత్తగా , త్వరగా ఉడుకుతుంది. 9. మద్యలో మూత తీసి చూడటం వల్ల మటన్ నుండి ఆయిల్ విడిపోయనట్లు, డ్రైగా ఉడుకుతున్నట్లు గమనించాలి. ఇలా ఉడికేటప్పుడు, గరం మసాలా జోడించి ఒక నిముషం ఫ్రై చేసుకుని స్టౌ మీద నుండి క్రిందికి దింపుకోవాలి. 10. కొత్తిమీర, పుదీనా ఆకులను మరియు స్ప్రింగ్ ఆనియన్స్ ను కూడా చల్లులకోవాలి. 11. మొత్తం మిశ్రం మరో సారి మిక్స్ చేసి స్టఫింగ్‌కు సిద్దం చేసుకోవాలి.

### సమోసా కొరకు

1. ఇప్పుడు ముందుగా కలిపి పెట్టుకొన్న పిండి నుండి కొద్దిగా తీసుకుని, చిన్న చిన్న ఉండలు చేసి, చాపాతీల్లా రోల్ చేసుకోవాలి . 2. చపాతీలా రుద్దుకున్న తర్వాత మద్యలోకి కట్ చేసి , ఒకదాన్ని కోన్ షేప్ లో మడత పెట్టాలి. 3. ఈ కోన్ షేస్ లో ముందుగా స్టఫింగ్ కోసం సిద్దం చేసుకున్న మిశ్రమాన్ని పెట్టాలి . 4. తర్వాత అన్ని వైపులా క్లోజ్ చేయాలి. 5. ఇలా ఫోల్డ్ చేసి పెట్టుకున్న సమోసాలను 30 నిముషాలు రిఫ్రిజరేటర్ లో స్టోర్ చేయాలి. 6. అరగంట తర్వాత డీప్ బాటమ్ పాన్ లో కొద్దిగా నూనె వేసి , కాగిన తర్వాత సమోసాలను ఒక్కటి రెండు కాగే నూనెలో వేసుకుని డీప్ ఫ్రై చేసుకోవాలి. క్రిస్పీగా గోల్డ్ బ్రౌన్ కలర్ వచ్చే వరకూ ఫ్రై చేసుకోవాలి. 7. డీఫ్ ఫ్రై చేసుకున్న తర్వాత ఎక్సెస్ ఆయిల్ ను తొలగించడానికి పేపర్ టవల్ మీద వేయాలి. తర్వాత సర్వింగ్ ప్లేట్ లోకి మార్చుకుని, మీకు నచ్చిన ఫేవరెట్ సాస్‌తో వండించాలి. అంతే రంజాన్ స్పెషల్ ఖామా సమోసా రెడీ. టమోటోసాస్, మింట్ చట్నీ మరియు పెరుగు బెస్ట్ కాంబినేషన్.

# ఈ ప్రాంతాలు భలే ఫేమస్!

రంజాన్ మాసం వచ్చిందంటే.. హైదరాబాదులో పండగే పండగ. ముస్లిం సోదరులే కాకుండా.. అన్ని మతాలవారు రంజాన్ సాంప్రదాయ వంటకాలను రుచి చూసేందుకు ఆసక్తి చూపుతారు. ఆ రుచులు ఎక్కడెక్కడ అందుబాటులో ఉంటాయో చూద్దామా!

### ఇండియాలోనే అత్యుత్తమ హలీం:

హైదరాబాద్ హలీం దేశంలోనే అత్యుత్తమైనదిగా గుర్తింపు పొందింది. గోదుమలు, మాంసం, బార్లీ, కాయధాన్యాల మిశ్రమంతో తయారు చేసే హలీం రుచి మాత్రమే కాదు, శరీరానికి కావల్సిన పోషకాలు కూడా అందిస్తుంది. హైదరాబాదులోని పిస్తా హౌస్, షా గౌజ్‌లోని హలీంకు మంచి డిమాండు ఉంది.

### పిస్తా హౌస్:

ఇక్కడ హలీమ్‌తో పాటు మటన్ బిర్యానీ, హైదరాబాదీ బిర్యానీ, సాండ్ విచ్, ఖీర్, చికెన్ బిర్యానీలు కూడా రుచి చూడండి. చార్మినార్‌లో సమీపంలో షాలిబండ రోడ్డులోని ఎస్రా హాస్పిటల్ ఎదురుగా ఉంది.

### అబ్స్ అబ్సెల్యూట్ బార్బెక్యూస్:

రంజాన్ మాసంలో అర్ధరాత్రి వేళ్లలో 15 శాతం రాయితీ ఇస్తున్నారు. జూన్ 15తో ఈ ఆఫర్ ముగుస్తుంది. మటన్ సీక్, పీతల కూరలను మిస్ కావద్దు. ఇది బంజారా హిల్స్ రోడ్ నెం.1లోని క్రిస్టే అమెథిస్ట్‌లో ఉంది.

### మీటస్కేప్:

టోలీ చౌకీలోని ఫాల్కన్ వ్యాలీలో ఉన్న మీట్ స్కేప్‌లో తాజా హలీమ్‌కు



మంచి డిమాండు ఉంది. సాయంత్రం 4 గంటల నుంచి 11 గంటల వరకు ఇక్కడ రంజాన్ ప్రత్యేక విందును ఆరగించవచ్చు.

### షాగౌజ్ కేఫ్:

టోలీచౌకీలోని సాలర్జంగ్ కాలనీలోని ఆర్టీఏ ఆఫీసు సమీపంలో ఉన్న షాగౌజ్‌కేఫ్‌లో హలీమ్‌కు మంచి డిమాండు ఉంది. అలాగే ఇక్కడి కిచడా (కిచిడీ)ను కూడా రుచిచూడండి. హైదరాబాది చికెన్ బిర్యానీ కూడా భలే రుచిగా ఉంటుంది.

### షవార్మా కార్నర్:

బంజారాహిల్స్‌లోని రోడ్ నెం.14లో ఉన్న షవార్మ కార్నర్‌లో స్పెషల్ హలీమ్ దొరుకుతుంది. ఇంకా ఫ్రెంచ్ ఫ్రైస్, షవార్మ, బక్లావా, అరేబియన్ షవార్మలు తప్పకుండా రుచి చూడండి.

### ముజ్తాబా గ్రిల్స్:

సికింద్రాబాద్‌లోని జనక్‌పూరి కాలనీలోని గర్ రాక్ ఎన్‌క్లేవ్‌లో ఉన్న ముజ్తాబా గ్రిల్స్‌లో చికెన్ హలీం రూ.80కు, మటన్ హలీమ్‌లు రూ.150కే లభిస్తాయి.

### కేఫ్ బహార్:

బషీర్ బాగ్‌లోని ఓల్ ఎమ్మెల్యే క్వార్టర్స్ సమీపంలో ఉన్న కేఫ్ బహార్‌లో రుచికరమైన హలీమ్, మటన్ బిర్యానీ లభిస్తుంది. ఇవిగాక ఇక్కడి చికెన్ బిర్యానీ, హైదరాబాద్ దమ్ బిర్యానీ, తందూరీ చికెన్ కూడా ట్రై చేయండి.

# రంజాన్ ప్రత్యేకం షీర్ ఖుర్మా



రంజాన్ నెల అంటే ఉపవాస దీక్షలే కాదు.. ప్రత్యేక వంటకాలకు పేరు. రంజాన్ నెల మొత్తం హలీమ్ కు క్రేజ్ ఉంటే.. పండుగ రోజు ప్రత్యేకంగా చేసుకొనే షీర్ ఖుర్మాకు అంతే క్రేజ్ ఉంటుంది. సేమియాలు, పాలు, డ్రై ఫ్రూట్స్‌తో చేసుకొనే షీర్ ఖుర్మా అంటే ఇష్టపడని వారు ఉండరు. అయితే షీర్ ఖుర్మాలో ప్రధానమైన సేమియా తయారీకి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇప్పుడంటే మిషన్లు వచ్చి సేమియా మేకింగ్ ఈజీ అయినా.. ఒకప్పుడు చేతులతోనే సేమియాను తయారు చేసేవారు. అయితే హైదరాబాద్ లో ఇప్పటికీ చేతులతోనే సేమియాను తయారు చేస్తూ నగరవాసులు తమ ప్రత్యేకతను నిలుపకుంటున్నారు.

హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో చేతులతోనే సేమియాను తయారు చేస్తూ.. ఉపాధి పొందుతున్నారు. యేడాది మొత్తం సేమియాను తయారు చేసి హోల్ సేల్, రిటైల్ గా అమ్ముతున్నా.. రంజాన్ మాసంలో చేసే గిరాకీనే ప్రధానమని సేమియా తయారీదారులు చెపుతున్నారు. కొన్ని దశాబ్దాలుగా తమ కుటుంబాలు.. సేమియాను చేతులతోనే తయారు చేస్తున్నామన్నారు. మార్కెట్ లో మిషన్లతో తయారైన సేమియా తో పాటు పలు కంపెనీలకు చెందిన సేమియా వస్తున్నా.. ఇప్పటికీ చేతులతో తయారైన సేమియాకు డిమాండ్ పెరుగుతుందే తప్పా.. తగ్గడం లేదని చెప్పారు. అయితే సేమియా మేకింగ్ అంత ఈజీ కాదని.. ఎంతో కష్టపడి తాము సేమియాను తయారు చేస్తామని చెప్పారు.

ప్రతి రోజూ పది మంది కష్టపడితే.. దాదాపు 30 నుంచి 40 కిలోల సేమియాలు రెడీ అవుతాయి. డిమాండ్ లేనప్పుడు కిలో సేమియా 150 రుపాయలు ఉంటే.. రంజాన్ మాసంలో అయితే కిలో సేమియా 350 రుపాయలు పలుకుతుంది. ప్రతి యేడు సేమియా ధరలు కూడా పెరుగుతున్నాయని.. సేమియా తయారీదారులు చెపుతున్నారు. అటు చాలా మంది ఇప్పటికీ మిషన్లతో తయారైన సేమియా కంటే.. చేతితో తయారైన సేమియాను కొనడానికే ఇష్టపడుతున్నారని చెప్పారు.

బయట దొరికే సేమియాలు ఎలా తయారుచేస్తారో తెలియదనే కారణంతో చాలా మంది చేతులతో రెడీ చేసిన సేమియాలనే కొంటారు. ఈ సేమియాలను చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ దాకా ప్రతి ఒకరు తినొచ్చని అంటున్నారు. ఇక్కడ నుండి పక్క రాష్ట్రాలకు స్పెషల్ ఆర్డర్స్ పైన ఎగుమతి చేస్తారు. స్వీట్స్ తినడం ఇష్ట లేనివాళ్లు హాట్ గా కూడా రెడీ చేసుకుని తింటారు.

# పనీర్ పుదీనాకి చీక్

### కావలిసిన పదార్థాలు

ఒక కప్పు పనీర్ ముక్కలు, ఒక కట్ట పుదీన

పావు చిన్న చెంచా షాజీర, ఉడికించిన క్యారట్ ముక్కలు

పెద్ద చెంచా బీన్స్ ముక్కలు, ఒక కప్పు ఉడికించిన బంగాళా దుంప ముక్కలు, ఒక పెద్ద చెంచా సన్నగా తరిగిన పచ్చి మిరపకాయ ముక్కలు

రుచికి తగినంత ఉప్పు, ఒక కప్పు పెరుగు, సరిపడా నూనె

ముందుగా పన్నీర్‌ని సన్నగా కోసుకొని పక్కన పెట్టుకోవాలి. ఆ తరువాత పొయ్యి మీద కళాయిని పెట్టి అందులో సరిపడా వంట నూనె పోసి బాగా కాగాక అందులో ముందుగా సిద్ధం చేసుకున్న కాయగూర ముక్కలు, పుదీనా, పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించుకోవాలి. ఇవి కొద్దిగా వేగిన తరువాత అందులోనే పన్నీర్ తురుము, సరిపడా ఉప్పు, షాజీరాని వేసి బాగా కలుపుకొని దించుకోవాలి. ఇది చల్లారాక దీన్ని గరిటెతో మెత్తగా చేసుకొని తందూరి ఊచ (చీక్)కి చుట్టి పెట్టాలి. చికెన్ తందూరిని వేయించినట్టు దీన్ని కూడా వేయించాలి. బాగా వేగిన తరువాత పైన పెరుగు రాయాలి. వీటిని చిన్న చిన్న ముక్కలుగా కోసుకొని సాస్‌తో కానీ పుదీనా పచ్చడితోగాని తింటే చాలా రుచిగా ఉంటుంది.



# నల్ల మిరియాల కోడి కూర

ఎముకలు లేని చికెన్ ముక్కలు 250 గ్రాములు

కరివేపాకు ఒక గుప్పెడు

నూనె రెండు టేబుల్ స్పూన్

బ్లాక్ ఆవాలు చిన్నచెంచా

పావు టీస్పూన్ సోంపు

రెండు వెల్లుల్లి ముక్కలు

ఒక స్పూన్ తురిమిన అల్లం

లేదా చిన్న ముక్కలుగా కత్తిరించి

కప్పు ఉల్లిపాయ ముక్కలు

ఒక స్పూన్ టమోటా పేస్ట్

మసాలా దినుసులు

చిన్న చెంచా జీలకర్ర

చిన్న చెంచా ధనియాలు

ఒకటి లేదా రెండు ఎండు మిర్చి, నల్ల మిరియాలు ఒక టీ స్పూన్

దాల్చిన చెక్కముక్కలు, ఆకుపచ్చ ఏలకులు



ముందుగా మసాలా దినుసులను ఒక పాన్‌లో వేసి వేయించుకొని దించి చల్లార్చుకోవాలి. అవి చల్లారిన తరువాత మిక్సీలో వేసుకొని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. పొయ్యి మీద పెద్ద పాన్ పెట్టి అందులో నూనె వేసి సన్నని మంట మీద వేడి చేసి అందులో ఆవాలు సొంపు వేసి కలిపిన తరువాత అందులో ముందుగా సిద్ధం చేసుకున్న గరం మసాలాను వేసి పది నిమిషాల పాటు వేయించుకోవాలి. అందులో ఉల్లిపాయలు, కరివేపాకు, అల్లం వెల్లుల్లి ముద్దను వేసి బాగా వేయించుకోవాలి. ఉల్లిపాయలు గోధుమ రంగు వచ్చాక అందులో టమాట పేస్టు వేసి బాగా కలుపుకోవాలి. చివరిగా అందులో చికెన్ ముక్కలు వేసి కాసేపు వేయించిన తరవాత అందులో ఒక కప్పు నీళ్ల వేసి సన్నని మంట మీద పెట్టి 20 నిమిషాల సేపు అంటే కోడికూర ఉడికే వరకు ఉడికించుకోవాలి. ఈ సందర్భంగా ప్రతి 3 నుంచి 4 నిమిషాల లోపు ఒకసారి మూత తీసి కలుపుతూ ఉండాలి.

# ఖుబానీకా మీఠా



### కావలసినవి

ఎండుఖుబాని పండ్లు30 పండ్లను నానబెట్టిన నీళ్లుఒకటిన్నర కప్పులు పంచదారరుచికి సరిపడా బాదంపప్పురెండు టేబుల్‌స్పూన్లు

### తయారుచేసే విధానం

ఎండుఖుబాని పండ్ల(ఆప్రికాట్ల)ను రాత్రంతా నానబెట్టాలి. లేదంటే గోరువెచ్చని నీళ్లలో ఐదు గంటలు నానబెట్టినా సరిపోతుంది. ఉదయానికి ఉబ్బి మృదువ్వగా అవ్వతాయి. వీటిని నీళ్ల లోంచి తీసి లోపలి గింజలు తీసేయాలి. (ఈ గింజల్ని పగులగొడితే బాదంపప్పులాంటిదే ఉంటుంది. దీన్ని తీసి పక్కన ఉంచాలా). నానబెట్టిన నీళ్లను పారబోయకుండా పక్కన ఉంచాలి. బాణలిలో పండ్లు నానబెట్టిన నీళ్లుపోసి, గింజలు తీసేసిన పండ్లను వేసి సిమ్‌లో ఉడికించాలి. అవి మృదువ్వగా అయి రంగు మారుతుంటాయి. అవసరమైతే మరి కాసిని పండ్లను నానబెట్టిన నీళ్లు పోసి కలుపుతూ అవి మృదువ్వగా అయ్యే వరకూ ఉడికించాలి. పండ్లను గరిటెతో మెత్తగా మెదపాలి. తరువాత పంచదార వేసి సుమారు ఐదారు నిమిషాలు ఉడికించాలి. చివరగా ఖుబానీ గింజల నుంచి తీసిన బాదంపప్పుల్ని సన్నని ముక్కలుగా కోసి వేసి కలిపితే తియ్యతియ్యని ఖుబానీ కా మీఠా రెడీ. దీన్ని విడిగా తిన్నా ఐస్‌క్రీమ్‌తో కలిపి తిన్నా బాగుంటుంది.

# విడుదలకు ముందే పుష్పది రూల్-2 రికార్డులు



'పుష్ప-2 ది రూల్' సినిమా కోసం ప్రేక్షకలోకం ఏ విధంగా ఎదురుచూస్తుందో తెలియంది కాదు. 'పుష్ప ది రైజ్' తో ప్రపంచ సినీ ప్రేమికులను అలరించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . 'పుష్ప 2 ది రూల్'తో నిజంగా రూల్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి వినబడుతోన్న బిజినెస్ వార్తలు చూస్తుంటే.. ఇది కదా రూల్ అంటే.. అని అల్లు అర్జున్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తున్నారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ బర్త్‌డేని పురస్కరించుకుని విడుదల చేసిన టీజర్ రికార్డులు క్రియేట్ చేసి యూట్యూబ్‌లో ట్రెండ్‌సెట్టర్‌గా నిలిస్తే.. తాజాగా ఈ చిత్ర డిజిటల్ రైట్స్ ఆల్ టైమ్ రికార్డ్ ధరకు అమ్ముడైనట్లుగా పరిశ్రమవర్గాల్లో టాక్ నడుస్తోంది.

ఇప్పటికే 'పుష్ప2 ది రూల్' సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను రికార్డు స్థాయిలో రూ. 200 కోట్లకు అనిల్ తడాని సొంతం చేసుకున్నట్లుగా తెలుస్తుండగా.. ఇప్పుడు డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సంస్థ రూ. 250 కోట్ల వరకు కోట్ చేసినట్లుగా సినీ సర్కిల్స్‌లో ఓ వార్త వైరల్ అవుతోంది. ఇది నిజమే అయితే మాత్రం అల్లు అర్జున్ ఆల్ టైమ్ రికార్డ్ సాధించినట్టే. ఇంతకు ముందు రూ. 170 కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా పేరు మీద ఈ రికార్డ్ ఉంది. ఆ రికార్డును చెరిపేస్తూ.. 'పుష్ప 2 ది రూల్' అన్ని భాషలకు కలిపి డిజిటల్ రైట్స్ రూ. 300 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉన్నట్లుగా టాక్ వినబడుతోంది. దీంతో.. ఇదొక్కటి చాలు.. పుష్పరాజ్ రూల్, రూలింగ్‌పై ఎలాంటి క్రేజ్ ఉందో చెప్పడానికి.. అనేలా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తుండటం విశేషం. ఐకాన్‌స్టార్ నటన, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, మైత్రీ నిర్మాణ విలువలు, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఇలా ప్రతీది 'పుష్ప' సినిమాను ప్రపంచానికి చేరవేశాయి. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పుష్పరాజ్ ఆడే గంగమ్మ జాతర కోసం.. సినీ ప్రపంచమే వెయిట్ చేస్తుందంటే.. అస్సలు ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పనులన్నీ శరవేగంగా జరుగుతున్నట్లుగా రీసెంట్‌గానే మేకర్స్ ప్రకటించారు.

## రాజాసాబ్ చిత్రీకరణలో ఆలస్యం

అగ్ర నటుడు ప్రభాస్ చాలా సినిమాలతో చాలా బిజీగా వున్నారు. ఒకపక్క 'కల్కి 2898ఏడి' ముగింపు దశలో వుంది ఆ సినిమాకోసమని విదేశాలకు కూడా వెళ్లి వచ్చారు, ఇంకోపక్క 'సలార్ 2' షూటింగ్ కూడా చెయ్యాలి. ఈ రెండు సినిమాలు ఇలా ఉంటే ఇంకో సినిమా 'ది రాజా సాబ్' సినిమా కూడా చిత్రీకరణ ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి మారుతి దర్శకుడు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు. జనవరిలో ఈ సినిమా నుండి ప్రభాస్ మొదటి చిత్రాన్ని కూడా విడుదల చేసిన



సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే.

అయితే ఇప్పుడు ఈ సినిమా చిత్రీకరణ చాలా నత్త నడకగా సాగుతోందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఎందుకంటే సంజయ్ దత్ ఒకరోజు చిత్రీకరణలో పాల్గొంటే ఇంకో రోజు తనకి వొంట్లో బాగోలేదని చిత్రీకరణకు రావటం లేదని తెలుస్తోంది. అదీ కాకుండా సంజయ్ దత్ కి సహాయకులుగా చాలామంది వున్నారని, వాళ్లందరికీ కూడా నిర్మాణ సంస్థ నుండే జీతాలు వెళతాయని అంటున్నారు. అందువలన అతను సరిగ్గా రాకపోవటంతో చిత్రీకరణకు అయ్యే ఖర్చు చాలా వృధా అవుతోందని, దీనివలన ఈ సినిమా బ్జడెట్ విపరీతంగా పెరిగిపోతోందని కూడా పరిశ్రమలో అనుకుంటున్నారు. సంజయ్ దత్ కి అత్యధిక పారితోషికంతో పాటు, అతను హైదాబారాబాదు నుండి ముంబై, మళ్ళీ తిరుగు ప్రయాణానికి ప్రత్యేక విమానం అతని కోసమని తీసుకున్నారని, దీనివల్ల కూడా ఈ సినిమా బ్జడెట్ ఎక్కువయిందని పరిశ్రమలో ఊహాగానాలు నడుస్తున్నాయి. దర్శకుడు మారుతి కూడా సంజయ్ దత్ ఎప్పుడు చిత్రీకరణకు వస్తారా అని ఎదురుచూడటంతోటే సరిపోతోందని అనుకుంటున్నారు. ఇలా అయితే ఈ సినిమా చిత్రీకరణ ఎప్పుడు పూర్తవుతుందో కూడా నిర్వాహకులు అర్థం కాకుండా పోతోందని అంటున్నారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ లు కథానాయకులుగా నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రభాస్ మొదటిసారిగా ఒక హర్రర్ సినిమాలో నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా నేపథ్యం హర్రర్ కామెడీ అని అంటున్నారు.


## అభినవ్ గోమఠం..
## మై డియర్ దొంగ

ఈ నగరానికి ఏమైంది ఫేమ్ అభినవ్ గోమటం హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ మై డియర్ దొంగ సర్వజ్ఞ కుమార్ డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఆహా ఓటీటీలో రిలీజ్ కాబోతోంది.రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ గా రాబోతున్న మై డియర్ దొంగలో అభినవ్ గోమటంకి జోడీగా శాలిని కొండెపూడి హీరోయిన్‌గా నటించింది.ఈ మూవీ రేపటి నుంచి స్ట్రీమింగ్



కానుంది. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్.ఇంట్లోకి వచ్చిన దొంగ దొంగతనం చేస్తూ ఓ అమ్మాయికి దొరికితే వాడి కష్టాలు చెప్పి ఆ అమ్మాయికి ఫ్రెండ్?గా ఎలా మారాడు? ఆ తర్వాత ఏం జరిగింది అనేది సరికొత్త కాన్సెప్ట్?తో..ఫన్నీగా ఉండబోతున్నట్టు చూపించారు.మై డియర్ దొంగ సినిమా మొత్తం అభినవ్ కామెడితో కడుపుబ్బా నవ్వించబోతున్నాడని ట్రైలర్ ను చూస్తే అర్థమవుతోంది.అమ్మ బాబోయ్..దొంగోడు!మీ నవ్వులు దోచేందుకు 'ట్రైలర్' తో వచ్చాడు అనే ట్యాగ్‌తో రిలీజ్ చేసిన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది.

ఇప్పటివరకు ప్రేక్షకులు అడవి దొంగ విన్నారు.టక్కరి దొంగ విన్నారు.జేబు దొంగ విన్నారు.కానీ మై డియర్ దొంగ ఎవరో తెలియాలంటే..రేపు ఆహా ఓటీటీలో రిలీజ్ అవుతోన్న..మై డియర్ దొంగ సినిమా చూడాల్సిందే అంటూ ట్యాగ్ ఇచ్చారు. దీంతో ప్రేక్షకులు అభినవ్ గోమటం చేసే సరదా సన్నివేశాలు ఎలా ఉండబోతు న్నాయో అని ఆసక్తిగా ఉన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ ప్రజెంటర్‌గా వ్యవహరిస్తోన్న ఈ సినిమాను మహేశ్వర్ రెడ్డి నిర్మించాడు.అజయ్ అరసాడా మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రాన్ని..డైరెక్ట్‌గా ఆహా ఒరిజినల్ మై డియర్ దొంగను రూపొందించినట్లు సమాచారం.



## కొడుకు పుట్టాక మార్పు వచ్చిందన్న నిఖిల్

తండ్రి అయిన తర్వాత తనలో ఎంతో మార్పు వచ్చిందని హీరో నిఖిల్ అన్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా.. ఇంట్లో వాళ్లతో సమయం గడపడానికే ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన కుమారుడి కోసం కొన్ని అలవాట్లను మార్చుకున్నట్లు తెలిపారు. 'మా అబ్బాయి పేరు ధీర సిద్దార్థ్. వాడు పుట్టిన దగ్గర నుంచి తన కోసమే సమయాన్ని కేటాయిస్తున్నాను. ఎంతో త్వరగా పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. పిల్లాడి బాధ్యతను పంచుకోవడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను. వారానికి ఒక్కసారైనా పార్టీకి వెళ్లడం నాకు అలవాటు. ఇప్పుడు పూర్తిగా వెళ్లడం మానేశాను. తల్లిదండ్రులుగా మారిన తర్వాత కొన్ని అలవాట్లను వదులుకోవాల్సి వస్తుంది. పిల్లల్ని మంచి వాతావరణంలో పెంచాలంటే కొన్నిటికి దూరం కావాలి. ఇప్పుడు నేను అన్నిరకాలుగా ఆనందంగా ఉన్నాను.

నా జీవితం ఇలా ఉంటుందని 15 ఏళ్ల క్రితమే ఎవరైనా చెబితే ఇన్ని సంవత్సరాలు ఇంత ఒత్తిడికి గురయ్యేవాడిని కాదు' అని చెప్పారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. నభానటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. దీని తర్వాత 'కార్తికేయ3'లో నటించేందుకు సిద్ధమవుతున్నారు.



## కబీర్ సింగ్‌లో నటించి తప్పుచేశా: ఆదిల్

### ఆ రోల్ ఇచ్చి తప్పు చేశానన్న దర్శకుడు

'కబీర్‌సింగ్'లో కాలేజీ డీన్ పాత్ర పోషించిన బాలీవుడ్ సీనియర్ నటుడు అదిల్ హుస్సేన్‌పై దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయన్ని తన చిత్రంలోకి తీసుకున్నందుకు బాధగా ఉందన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దాదాపు ఐదేళ్ల క్రితం విడుదలైన సినిమాలో నటించిన నటుడిపై సందీప్ ఎందుకు ఇప్పుడు ఆగ్రహం వ్యక్తంచేశారంటే.. అదిల్ హుస్సేన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు. 'కబీర్ సింగ్'ను ఉద్దేశించి షాకింగ్ కామెంట్స్ చేశారు. 'ఇప్పటివరకూ నా సినీ కెరీర్‌లో 'ఎందుకు నటించానా?' అని ఫీలైన చిత్రం ఒక్కటే. అదే 'కబీర్ సింగ్'. అందులో కాలేజీ డీన్‌గా వర్క్ చేశా. ఎన్నిసార్లు నో చెప్పినా.. ఒకేఒక్క రోజు షూట్‌కు రమ్మని అడిగారు. పెద్ద మొత్తంలో పారితోషికం ఇవ్వడానికి కూడా సిద్ధమయ్యారు. దాంతో వెళ్లి చెప్పిన సీన్ యాక్ట్ చేసి వచ్చేశా. ఆ సీన్ మంచిగా అనిపించింది. సినిమా కూడా అలాగే ఉంటుందని భావించా. విడుదలయ్యాక ఆ సినిమా చూసి.. 'ఇలాంటి చిత్రంలో ఎందుకు నటించానా? అని ఇబ్బందికరంగా ఫీలయ్యా. స్నేహితుడితో కలిసి సినిమా చూడ్డానికి వెళ్లిన నేను మధ్యలోనే బయటకు వచ్చేశా. ఆ సినిమా చూడమని నా భార్యకు కూడా చెప్పలేదు. ఒకవేళ ఆమె కనుక చూసి ఉంటే నన్ను తిట్టేది అని చెప్పారు. తాజాగా ఈ వ్యాఖ్యలు సందీప్ దృష్టికి వచ్చాయి. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మీరు గొప్పగా భావించి నటించిన 30 చిత్రాలతో రాని గుర్తింపు.. ఎందుకు నటించానా? అని ఫీలవుతున్న ఈ ఒక్క బ్లాక్‌బస్టర్‌తో మీ



సొంతమైంది. నటనపై అభిరుచి కంటే దురాశ ఎక్కువగా ఉన్న మిమ్మల్ని నా సినిమాలోకి తీసుకున్నందుకు ఇప్పుడు బాధ పడుతున్నా.

ఇకపై మీరంత సిగ్గుపడకుండా ఉండేలా నేను చేస్తా. ఆ సినిమాలో మీ స్థానాన్ని ఏఐ సాయంతో ఫిల్ చేస్తా' అని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

## ఆది చిత్రం..
## కృష్ణ ఫ్రమ్ బృందావనం

టాలీవుడ్ యువకథానాయకుడు ఆది సాయికుమార్ కొత్త చిత్రం మొదలుపెట్టాడు. తనకు చుట్టాలబ్బాయి వంటి మంచి హిట్ సినిమాను అందించిన దర్శకుడు వీరభద్రమ్ చౌదరితో మరో సినిమా చేయబోతున్నాడు.



విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. దిగంగనా సూర్యవంశీ కథనాయికగా నటిస్తుంది. లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్ మీదా తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. గురువారం పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది ఈ ప్రాజెక్ట్. ఇక ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి, విలక్షణ నటుడు, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సినిమా మంచి విజయం సాధించాలని కోరుకున్నారు. మురళీధర్ గౌడ్, 30 ఇయర్స్ పృథ్వీ, రఘు బాబు, అవినాష్, రచ్చ రవి, అశ్విని, శ్రీ దేవి, అలేఖ్య, స్నేహ, పద్మ, గిరిధర్, గోవర్ధన్, మాస్టర్ రిత్విక్, వెంకట్ నారాయణ, గురు రాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తుండగా.. రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.



## సారంగదరియా నుంచి సాంగ్ విడుదల

టాలీవుడ్ సీనియర్ నటుడు రాజా రవీంద్ర ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాతో పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సైజా క్రియేషన్స్‌పై ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ప్రమేషన్స్‌లో భాగంగా ఇప్పటికే సినిమా నుంచి 'అందుకోవా..' అంటూ సాగే పాటను విడుదల చేయగా యూత్‌ను ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా హీరో శ్రీవిష్ణు చేతుల మీదుగా మేకర్స్ టీజర్ విడుదల చేయించారు. మధ్యతరగతి కుటుంబంలో జరిగే చిన్ని చిన్ని ఎమోషన్స్, గొడవలు, ప్రేమ, కుటుంబ భావోద్వేగాలు ఇలా అన్ని ఎలిమెంట్స్ కలిపితే ఎలా ఉంటుందో ఈ టీజర్ అలా సాగింది. రాజా రవీంద్ర చాలా రోజుల తర్వాత ఈ సినిమాలో తండ్రి పాత్రలో కొత్తగా కనిపిస్తున్నాడు. శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్, మోహిత్, నీల ప్రియా, కాదంబరి కిరణ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎబెనెజర్ పాల్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మాటలు: వినయ్ కొట్టి, కెమెరా: సిద్దార్థ స్వయంభు.

# నామినేషన్ల రోజు ఘర్షణలు..

**టీడీపీ-వైసీపీ కార్యకర్తల కొట్లాట**

**అమరావతి,ఏప్రిల్18(వెలుతురు):**
నామినేషన్ల సందడి ఇంకా మొదలుకాకముందే ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధాన పార్టీలైన అధికార వైసీపీ– టీడీపీ అభ్యర్థుల ప్రచారంలో కేడర్ మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనకు అనంతపురం జిల్లా కల్యాణదుర్గం వేదికైంది. డీటేల్స్ లోకి వెళ్తే.. కల్యాణదుర్గం పట్టణంలో టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ప్రచారంలో నిమగ్నమయ్యారు. అయితే వైసీపీ అభ్యర్థి తలారి రంగయ్య ఇంటి నుంచి వెళ్తుండగా ఈ గొడవ జరిగింది. టీడీపీ కార్యకర్తలు వెళ్తుండగా దారికి అడ్డంగా వాహనాలను పెట్టారు వైసీపీ కార్యకర్తలు. వాటిని తీయాలని కోరడంతో ఇరు వర్గాల మధ్య మాటలు కాస్త వాగ్వాదానికి దారితీసింది. ఈ క్రమంలో టీడీపీ నేత, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రమేష్‌బాబుపై దాడికి తెగబడ్డారు వైసీపీకి చెందిన కార్యకర్తలు. దీంతో ఆయన అక్కడిక్కడే పడిపోయారు. రమేష్ తలకు గాయం కావడంతో వెంటనే ఆయన్ని ఆసుపత్రికి తరలించారు. ఈ దాడికి ఖండిస్తూ టీడీపీ శ్రేణులు పోలీసుస్టేషన్ వద్ద నిరసన తెలిపాయి. వైసీపీ నేతలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చివరకు పోలీసుల జోక్యంతో వ్యవహారం సద్దుమణిగినట్టు తెలుస్తోంది.

## సిద్ధం పోస్టర్ ఆవిష్కరించిన

# ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అమరావతి,ఏప్రిల్18(వెలుతురు):** పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు నియోజవర్గంలో నంబూరు శంకరరావు గెలుపు కోసం వైఎస్సార్సీపీ సోషల్ మీడియా సైన్యం ప్రచారానికి సిద్ధమైంది. శంకరన్న కోసం మేమంతా సిద్ధం అంటూ నినాదించింది. క్రోసూరులోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో దీనికి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపు కోసం ప్రచారానికి సిద్ధమైన యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. పెత్తందార్లతో పేదల తరఫున యుద్ధం చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా యువత ఇంత పెద్ద ఎత్తున తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో సోషల్ మీడియాది చాలా ముఖ్యమైన పాత్రగా మారింది.. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు, అబద్ధాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ఎమ్మెల్యేగా ఐదేళ్లలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన నంబూరు శంకరరావుని మరోసారి గెలిపించాలని ఆయన సతీమణి శ్రీమతి నంబూరు వసంతకుమారి కోరారు. అందుకూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె ఆప్యాయంగా అందరినీ పలకరించారు. ప్రతి ఇంటికి వెళ్లి గత ఐదేళ్లలో జరిగిన మంచిని తెలియజేశారు. ప్రతి గడపలో మహిళలకు వసంతకుమారికి సాదర స్వాగతం పలికారు.

# వైఎస్ వివేకా హత్యపై ఎవరూ మాట్లాడొద్దు

**వైఎస్ వివేకా కేసులో మధ్యంతర ఉత్తర్వులు**

**విపక్ష నేతలకు కోర్టు కీలక ఆదేశాలు**

**అమరావతి,ఏప్రిల్18(వెలుతురు):** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు.. సార్వత్రిక ఎన్నికల వేళ చర్చగా మారింది.. అధికార, విపక్షాలకు చెందిన నేతలు అందరూ వైఎస్ వివేకానందరెడ్డి హత్యపైనే ఆరోపణలు, విమర్శలు చేసుకుంటున్నారు.. ముఖ్యంగా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని.. విపక్షాలు అన్నీ ఈ విషయంలో టార్గెట్ చేసిన ఆరోపణలు గుప్పిస్తున్నాయి.. ఈ తరుణంలో.. వైఎస్ వివేకానందరెడ్డి హత్యపై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.. వైఎస్ వివేకా హత్యపై ఎవరూ మాట్లాడొద్దన్న కడప కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.. వైఎస్ షర్మిల, వైఎస్ సునీత, నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్, దగ్గుబాటి పురంధేశ్వరి.. వైఎస్ వివేకా హత్యపై ప్రస్తావించవద్దన పేర్కొంది కోర్టు.. కాగా, సార్వత్రిక ఎన్నికల వేళ.. వైఎస్ వివేకా హత్యపై ఆరోపణలు, విమర్శలు గుప్పింజుకుంటుండగా.. వైఎస్ వివేకా హత్య ప్రస్తావనపై కడప కోర్టును ఆశ్రయించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సురేష్‌బాబు.. ప్రతివాదులుగా వైఎస్ షర్మిల, వైఎస్ సునీత, చంద్రబాబు, లోకేష్, పురందేశ్వరి, పవన్ కల్యాణ్, రవీంద్రనాథ్‌రెడ్డిని చేర్చారు.. పిటిషనర్ తరుపున న్యాయవాది నాగిరెడ్డి వాదనలు వినిపించగా.. వైఎస్ వివేకా హత్యపై ఎవరూ మాట్లాడొద్దన్న ఆదేశించింది కోర్టు.. వైఎస్ షర్మిల, వైఎస్ సునీత, నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్, దగ్గుబాటి పురంధేశ్వరి ఇలా ఎవరూ వైఎస్ వివేకా హత్యపై ప్రస్తావించవద్దన ఆదేశాలు జారీ చేసింది.

# భువనగిరిలో గెలిస్తేనే కిక్కు

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**నల్గొండ,ఏప్రిల్18(వెలుతురు):**
ఎక్కడో గెలిస్తే కిక్కు ఏముందని.. భువనగిరిలో గెలిస్తేనే కిక్కు అని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మునుగొడులో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆలేరు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఇబ్రహీంపట్నం, నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను బీఆర్ఎస్ పదేళ్ళు పాలించి అప్పుల రాష్ట్రంగా చేశారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయమన్నారు. కేసీఆర్ కాళ్ళ దగ్గర తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వాళ్ళా తమ గురించి మాట్లాడేది అంటూ విరుచుకుపడ్డారు. పదవుల కోసం కొట్లాడే వాళ్లం కాదన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు కండువాలు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని కాదు తనను చూసి ఓటేశారని చెప్పారు. భువనగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు లేవన్నారు. రేవంత్ రెడ్డి చాలా తెలివిగా వ్యహరించారని.. వాళ్ళ శిష్యుడికి టిక్కెట్ ఇచ్చి నాకు ఇన్‌చార్జ్ ఇచ్చిండు.. కేసీఆర్‌కు మొగుడు అంటే రేవంత్ రెడ్డి అని నేను ఒప్పుకుంటున్నా అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. . ఏడు నియోజకవర్గాల్లో ఎక్కువ మెజార్టీ కోసం ఇదే నా ఛాలెంజ్.. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీ వచ్చిన ఆ నియోజకవర్గానికి వంద కోట్ల నిధులు పక్కా అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మునుగోడు గడ్డ మీద ఏడుగురు ఎమ్మెల్యేలు ఒక వేదిక పైన చూస్తుంటే పండుగ వాతావరణం కనపడుతుందన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అడుగుజాడల్లో తాను నడుస్తానని వెల్లడించారు.

## మరోసారి గూగుల్‌లో

# ఉద్యోగుల తొలగింపు!

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(వెలుతురు):** టెక్ దిగ్గజం 'గూగుల్' మరోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. ఈ విషయాన్ని కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రూత్ పోరాట్ రాసిన అంతర్గత లేఖలో పేర్కొన్నారు. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. 2024లో మరింత మంది ఉద్యోగులను తొలగిస్తామని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఇదివరకే వెల్లడించిన విషయం తెలిసిందే. 'ఏఐ వల్ల టెక్ రంగంలో పెను మార్పులు వస్తున్నాయి. కోట్లాది మంది కస్టమర్లకు మెరుగైన ఉత్పత్తులను అందించడానికి ఇది ఒక మంచి అవకాశం. అయితే కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తోంది. మన ప్రాధాన్యాలు ఏంటో గుర్తించి.. వాటిపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఫలితంగా నైపుణ్యం కలిగిన కొంతమంది సభ్యులను తొలగించాల్సి వస్తోంది. ఇది చాలా కష్టమైన విషయం అని మాకు తెలుసు. కానీ తప్పడం లేదు' అని రూత్ పోరాట్ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొంత మంది ఉద్యోగులను ఇతర విభాగాల్లోకి గూగుల్ బదిలీ చేస్తోంది. భారత్‌కు కొంతమందిని తీసుకొస్తున్నట్లు సమాచారం. మొత్తంగా ఎంత మంది ఉద్యోగులను తొలగిస్తున్నారు?, ఎంత మందిని బదిలీ చేస్తున్నారు? అనే విషయాన్ని గూగుల్ ఇంకా వెల్లడించలేదు. ప్రపంచవ్యాప్తంగా పలు టెక్ కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. టెస్లా, యాపిల్, అమెజాన్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు కూడా ఉద్యోగులను తొలగించాయి.

# కాంగ్రెస్ 400 స్థానాల్లో గెలిచే అవకాశం లేదు

**మమతా బెనర్జీ కూడా చెబుతుంది**

**బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఎంపీ లక్ష్మణ్**


**హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు):**
నామినేషన్ల తొలి రోజు తొలిగట్టం పూర్తైంది అని బీజేపీ రాజ్యసభ సభ్యులు ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తొలి గట్టంలోనే మహబూబ్ నాగర్, మల్కాజ్ గిరి, మెదక్ నామినేషన్లు పూర్తి చేసుకుంది.. ఈ నామినేషన్ సందర్భంగా జరిగిన ఊరేగింపు చూస్తే ఎన్నికల తరువాత విజయం సాధించిన ఊరేగింపులా ఉంది.. ఇప్పుడు జరిగే ఎన్నిక దేశం కోసం.. ఆ దేశానికి మోడీ ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.. ముస్లిం మహిళలు సైతం మోడీనే ప్రధానిగా కొనసాగాలని కోరుకుంటున్నారు.. అందరూ విభజన రాజకీయాలు చేస్తుంటే.. మోడీ వికసిత భారత్ కార్యక్రమాలు చేపడుతున్నాడు.. ప్రజలు మోడీ ప్రభుత్వ విధానాలపై.. మోడీ అభివృద్ధిపై విమర్శించే రాహుల్ గాంధీకి అవకాశం లేకుండా పోయింది అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే మోడీ కులాన్ని విమర్శిస్తున్నారు.. ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేకుండా 23 సంవత్సరాల రాజకీయ చరిత్ర మోడీది.. ఎన్నికల్లో నల్ల ధనానికి స్వస్తి చెప్పడానికి బాండ్లు తీసుకొచ్చి పారదర్శకత చూపించాడు అని లక్ష్మణ్ పేర్కొన్నారు.ఎవరు ఏ ఏ పార్టీ కి ఎంత విరాళాలు ఇస్తున్నారు అని ఈ బండ్లతో తెలిసిపోతుంది అని ఎంపీ లక్ష్మణ్ చెప్పారు. దీని వల్ల ఎన్నికల్లో నల్ల ధనానికి స్వస్తి పాలకొచ్చు.. ఇప్పుడు కాంగ్రెస్ ఎలక్ట్రోల్ బండ్ల విధానాన్ని వ్యతిరేకిస్తే నల్ల ధనాన్ని ప్రోత్సహిస్తున్నారనీ అర్థం అవుతుంది.. బీజేపీ పార్టీ కంటే కూడా ఇతర పార్టీలకే ఎక్కువ శాతం ఎలక్ట్రోల్ బండ్లు ఉన్నాయి.. కానీ ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్ తో బీజేపీ బెదిరించి ఎలక్ట్రోల్ బండ్లు సంపాదించింది అని చెప్తున్నారని ఆయన తెలిపారు. ఈవీఎం విషయంలో కూడా ఇష్టం వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా మూడు రాష్ట్రాల్లో గెలుపు సాధించారు.. అంటే కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రంలో ఈవీఎం బాగా పని చేస్తున్నాయి.. అదే బీజేపీ గెలిస్తే మాత్రం ఈవీఎం ట్యాంపరింగ్ అని సమాధానం చెప్పాలి.. ఈడీ, మోడీ అని కూడా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు.. 2014కు ముందు కంటే ఎక్కువ మొత్తంలో ఇప్పుడు ఈడీ పట్టుకుంటున్న అక్రమ డబ్బే గుర్తించాలి.. ఇండియా కూటమిలో ఉన్న మమతా బెనర్జీ కూడా కాంగ్రెస్ 400 స్థానాల్లో పోటీ చేసినా కూడా గెలిచే అవకాశం లేదని చెబుతుంది.. మరి ఏ రకంగా రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.. రాహుల్ గాంధీ



ఎక్కువ అని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్నారు. ఇక, కాంగ్రెస్ వాళ్ల అవినీతి డబ్బు దొరుకుతుంటే తట్టుకోలేక ఈడీ, మోడీ అని మాట్లాడుతున్నారంటూ ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే అన్ని హామీలను రాష్ట్రంలో అమలు చేసే అవకాశం ఉంది అని రేవంత్ రెడ్డి చెబుతున్నాడు.. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే అవకాశం లేదని రాష్ట్ర ప్రజలు ప్రధాని అయ్యేదు లేదు.. రాష్ట్రంలో కూడా హామీలు అమలు చేసే అవకాశం కూడా కనిపించడం లేదు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు గమనించి బీజేపీకి ఓటు వేయాలి.. కవితకు బెయిల్ రాలేదు అంటే తన ప్రమేయం లేదనే ఆధారాలు లేవు.. కవిత సారా వ్యాపారం చేసి తెలంగాణ మహిళల ఆత్మ గౌరవాన్ని నాశనం చేసింది అని ఎంపీ లక్ష్మణ్ వెల్లడించారు.

# నిర్భయ్ క్షిపణి విజయవంతం

**చండీపూర్,ఏప్రిల్18(వెలుతురు):**
డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ గురువారం పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో నిర్మితమైన నిర్భయ్ ఇండీజీనియస్ టెక్నాలజీ (క్రూయిజ్ మిస్సైల్) క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఒడిశాలోని చండీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ రేంజ్ నుంచి ఈ మిస్సైల్ ప్రయోగం జరిగింది. ఈ లాంగ్ రేంజ్ సబ్ సోనిక్ క్రూయిజ్ పరీక్ష సమయంలో మిస్సైల్‌లోని అన్ని వ్యవస్థల్ని ట్రాక్ చేసి, సక్రమంగా పనిచేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. మిస్సైల్ గమనాన్ని నిర్ధారించడానికి రాడార్, ఎలక్ట్రో–ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్ మరియు టెలిమెట్రీ వంటి అనేక సెన్సార్ల ద్వారా క్షిపణి పనితీరును వివిధ ప్రాంతాల నుంచి పరిశీలించారు. క్షిపణి మార్గాన్ని వైమానిక దళానికి చెందిన Su-30-Mk-I ఫైటర్ జెట్ నుంచి కూడా పర్యవేక్షించారు. క్షిపణి అనుకున్న విధంగానే సరైన మార్గంలో ప్రయాణించింది, సముద్రం మీదుగా తక్కువ ఎత్తులో ఎగిరింది. పరీక్ష సమయంలో నిర్భయ్ క్షిపణి గంటకు 864 కి.మీ నుండి 1111 కి.మీ వేగాన్ని సాధించింది. ఈ క్షిపణికి టెర్రైన్ హగ్గింగ్ సామర్థ్యం కూడా ఉంది. దీని వల్ల ఈ క్షిపణిని శత్రుదేశాలు కనుగొనడం కష్టం అవుతుంది. ఇది రెండు దశల్లో ఇంధనాన్ని వాడుతుంది. మొదటి దశలో సాలిడ్ ఫ్యూయల్, రెండో దశలో లిక్విడ్ ఫ్యూయల్‌ని వినియోగిస్తుంది. నిర్భయ్ క్షిపణి 300 కిలోల బరువున్న సంప్రదాయ ఆయుధాను మోసుకెళ్లగలదు. దీని గరిష్ట పరిధి 1500 కి.మీ. ఇది భూమి నుంచి 50 మీటర్ల నుంచి గరిష్టంగా 4 కి.మీ ఎత్తున ప్రయణిస్తూ టార్గెట్లను ధ్వంసం చేయగలదు. ఇది తన మార్గం, దిశను మార్చుకునే వ్యవస్థను కలిగి ఉంది. ఇది కదిలే లక్ష్యాలను కూడా నాశనం చేయగలదు. సముద్రం, భూమి పై నుంచి ఈ మిస్సైల్‌ని ప్రయోగించవచ్చు. ఈ మిస్సైల్‌తో భారత సైన్యం శక్తి మరింతగా పెరుగుతుంది. ముఖ్యంగా పాకిస్తాన్, చైనా వంటి దేశాలతో సరిహద్దు ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ క్షిపణిని భారత్–




చైనా సరిహద్దు ఎల్ఏసీ వద్ద మోహరించాలని భావిస్తున్నారు. నిర్భయ్ పొడవు 6 మీటర్లు కాగా.. 0.52 మీటర్ల వెడల్పు, రెక్కల మొత్తం పొడవు 2.7 మీటర్లు కలిగి ఉంది. ఇది శత్రుదేశాల రాడార్లను కూడా ఏమార్చగలదు. అతి తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ రాడార్లకు చిక్కకుండా దాడి చేయగలదు. ఇది లక్ష్యాలను గుర్తించిన తర్వాత వాటి చిత్రాలను క్యాప్చర్ చేసి కంట్రోల్ రూంకి పంపే సాంకేతికత కూడా ఉంది. ఇది స్వదేశీ ప్రొపల్షన్ సిస్టమ్ అయిన మానిక్ టర్బో ఫ్యాన్ ఇంజన్‌ని వాడారు. ITCM విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్డీవోను అభినందించారు.

# మీపేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్నారు..

**మంత్రి సీతక్కకు సిర్పూర్ ఎమ్మెల్యే లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు):**
మంత్రి సీతక్కకు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు బహిరంగ లేఖ రాశారు. మంత్రి సీతక్క పేరు చెప్పి అక్రమ వసూళ్ళకు కాంగ్రెస్ నాయకులు పాలడుతున్నారని ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ లో చేరిన కోనప్ప, ఆయన అల్లుడు కలిసి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. సిర్పూరు నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు అధికార పార్టీ పేరుతో పాటు తమరి పేరును వాడుకుంటూ నియోజకవర్గంలో ఆక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇక్రమ చంచాలకు మారుపేరుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే కీ.. కోనేరు కోనప్ప ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం మీకు తెల్సిందే. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేనల్లుడు రావి శ్రీనివాస్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో వీరద్దరు చేసిన అక్రమాల గురించి మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నానని తెలిపారు. ఎందుకంటే కంఫోమ్ పార్టీ అధికారంలో లేని సమయంలో మీరు ఈ నియోజకవర్గానికి వచ్చినపుడు ప్రతిపక్ష హోదాలో మీరు వీరి ఆక్రమాల గురించి స్వయంగా తెలుసన్నారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న కోనేరు కోనప్ప అధికారపార్టీ పేరుతో నియోజకవర్గంలో చేయని నెంబర్ లేదు. అంతేకాకుండా వ్యాపారులను, అధికారులను బెదిరించి ఆక్రమ వసూళ్లకు కూడా పాల్పడ్డారు. అతని అన్నదాన సత్రం నడువడానికి ఫండ్ పేరిట ఆక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. ఎన్నికలలో ఓటమి అనంతరం అతని నిత్యాన్నదాన సత్రాన్ని మూసివేశారు. ఇతనిదో నెంబర్ దందాలు మళ్లీ యధాతథంగా కొనసాగడానికి అధికారపార్టీ అండదండలు అవసరమని భావించి మళ్లీ కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీలో చేరారనేది బహిరంగ రహస్యమే. ఇది మా నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. ఎప్పుడైతే కాంగ్రెస్ పార్టీలో చేరారో అప్పటి నుండే తన దో నెంబర్ దందాలను కొనసాగించడం, నిత్యాన్నదాన సత్రానికి ఫండ్ వసూలు చేయడం ప్రారంభించాడు.

దీనికి అతని మేనల్లుడు, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి రావి శ్రీనివాస్ అన్ని విధాలా సహకరిస్తూ మీ పార్టీని అప్రతిష్టపాలు చేస్తున్నారు. ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు కూడా వారికి కలిసివచ్చాయి. ఈ ఎన్నికల సందర్భాన్ని, తమరి పేరును వాడుకొని అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్నారు. దీనికి ఉదాహరణ కూడా మీ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ఒక స్త్రీ వైద్య నిపుణురాలిని బెదిరింపులకు గురి చేసి లోక్ సభ ఎన్నికలకు ఫండ్స్ కావాలని, మంత్రి సీతక్క అడగమని చెప్పాడంటూ మీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆ వైద్యురాలు నా వద్దకు వచ్చి తన ఆవేదన చెప్పుకోవడంతో అది మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇదొక్కటే కాదు. ఇలాంటి సంఘటనలు మరెన్నో ఉన్నా నేతల తీరుతో నియోజకవర్గంలోని ఏడు మండలాలలోని చిన్నా చితకా అధికారపార్టీ లీడర్లు కూడా అదే విధంగా అక్రమ వసూళ్లకు తెగించారు. కావున ఈ విషయంలో మీరు జాగ్రత్త వహించి ఈ మామా అల్లుళ్ల ఆరాచకాలను, అక్రమ వసూళ్లను అరికట్టి ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ లేఖ మీరు రాయడం జరుగుతోందని తెలిపారు. మరి దీనిపై మంత్రి సీతక్క ఎలా స్పందిస్తారన్న దానిపై చర్చకు దారితీస్తోంది.

## తొమ్మిది ఏళ్లల్లో తెలంగాణకి

# కేంద్రం పది లక్షల కోట్లు ఇచ్చింది

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఏప్రిల్18(వెలుతురు):**
తొమ్మిది ఏళ్లల్లో తెలంగాణకి పది లక్షల కోట్లు ఇచ్చింది కేంద్రం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో 1947–2014 వరకు 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉంటే.. గత తొమ్మిది ఏళ్ల నుంచి 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించామన్నారు. 26 వేల కోట్లతో హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ నిర్మిస్తున్నాం.. పూర్తిగా కేంద్రమే నిర్మిస్తుందన్నారు. కాజీపేటలో %=వీఖ%, వరంగల్ లో టెక్స్టైల్ పార్క్ కు మోడీ భూమి పూజ చేశారని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ వయబిలిటి ఫండ్ 1204 కోట్లు ఇచ్చిందన్నారు. రైతులకు అండగా %=ఖీజూ% ను ప్రధాని ప్రారంభించారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఫెర్టిలైజర్స్ ధరలు పెరిగితే మన దగ్గర కొరత లేకుండా ఇచ్చామన్నారు. ఒక యూరియా బస్తా మీద 2236 రూపాయల సబ్సిడీని ఇస్తుంది కేంద్రం అన్నారు. పీఎం కిషన్ సమ్మాన్ నిధి కింద రైతులకు పెట్టుబడి సాయం ఇస్తున్నామని తెలిపారు. ఆసియలోనే అది పెద్ద బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్ కు హైదరాబాద్ లో భూమి పూజా చేశామన్నారు. 889 కోట్లతో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు.




ప్రజలు నన్ను గెలిపించారు.. వారికి జవాబు దారిగా ఉండాలన్నారు. నేను చేశానో దాదాపు 300 పేజీలతో పుస్తకాన్ని తయారు చేశామన్నారు. మొదటి సారి హోం శాఖ సహాయ మంత్రిగా పని చేశానని తెలిపారు. సహాయ మంత్రిగా 8 రాష్ట్రాలకు ఇంచార్జ్ గా ఉన్నానని అన్నారు. ఆర్టికల్ 370 తొలగించినప్పుడు నేను హోం శాఖలోనే ఉన్నానని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దులో నేను భాగం కావడం నా అదృష్టం అన్నారు. కరోనా వచ్చినప్పుడు హోం శాఖను నోడల్ మినిస్ట్రీ ఏర్పాటు చేసింది ప్రభుత్వం అని తెలిపారు. నోడల్ సెంటర్ కు ఇంచార్జ్ గా పని చేసి.. కరోనా టైంలో సేవ చేశానని తెలిపారు.

రెండున్నర ఏళ్ల తరువాత నాకు మూడు శాఖలు ఇచ్చి క్యాబినెట్ మినిస్టర్‌గా అవకాశం ఇచ్చారన్నారు. కల్చర్ మినిస్టర్‌గా దేశ వ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ నిర్వహించానని అన్నారు. DoNER మినిస్టర్‌గా కూడా బాగా పని చేశానను కుంటున్నానని తెలిపారు. ద్ర మంత్రిగా దేశానికి సేవ చేసే అవకాశం దక్కిందన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com